ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

23-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 174 పేజీలు: 10+4 వెల: 6.50

అమెరికా అధ్యక్ష ఎన్నిక బరిలో కమలా హ్యారిస్
బీహార్‌కు ప్రత్యేక హోదా లేదన్న కేంద్రం 5లో



## పార్లమెంటులో రాజకీయాలొద్దు

### బడ్జెట్ సమావేశాల ముందు విపక్షాలతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 22:** రాజకీయాలు చేసేందుకు పార్లమెంటు వేదిక కాదని దేశం కోసం ఉందని ప్రధానిమోడీ ప్రతిపక్షాలకు హితబోధచేసారు. పార్లమెంటు సమావేశాలకు ముందు ఆయన మాట్లాడుతూ మనం 2029 ఎన్నికల్లో మరోసారిపోటీపడదామని అప్పటివరకూ పార్లమెంటును మహిళలు, రైతులు,యువ జీవితాలను బాగుచేసేందుకు వినియోగించుకుందాం అని పేర్కొన్నారు. సభలో నిరంతరం గందరగోళం వల్లకొందరు సభ్యులు తమ పాయింట్లను చెప్పలేకపోతున్నారని అన్నారు. ప్రజలు తీర్పు ఇచ్చేసారి చెప్పినమోడీ ఇక ఆ రాజకీయాలనుంచి పార్టీలు బయటకు వచ్చి దేశం కోసం పనిచేయాలనిపిలుపునిచ్చారు. కొన్ని పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పార్లమెంటు సమ >>2

కేంద్ర బడ్జెట్ నేడే 2లో

# సమ్మిళిత అభివృద్ధికి కృషి

### అసెంబ్లీ ఉభయసభల ప్రసంగంలో గవర్నర్ నజీర్

### రాష్ట్రానికి భారీ ఆర్థిక భారం మిగిల్చిన గత ప్రభుత్వం

### శ్వేతపత్రాల ద్వారా వాస్తవాలు వివరిస్తాం

### గవర్నర్ ప్రసంగిస్తుండగా వాకౌట్ చేసిన వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు



సోమవారం గవర్నర్ ప్రసంగాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు ఆశించిన మార్పుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను సమ్మిళితంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు. ఎపి అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఉదయం10గంటలకు ప్రారంభమయ్యాయి. నేటి నుంచి ఈ నెల 26 వరకు అయిదురోజుల పాటు జరిగే ఈ సమావేశాలు తొలిరోజున ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ విభజన వల్ల ఎపి అభి వృద్ధి, రాజధాని నిర్మాణానికి ఆయన తీవ్రంగా కృషి చేసారు. 2014-19 మధ్య రాష్ట్రంలో పెట్టుబడులవరద కొనసాగిందన్నారు.2019లో వైఎస్సార్సీ అధికారం లోకి వచ్చాక అన్ని రంగాలను నష్టాలను చవిచూసాయి. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు.దాదాపు రాష్ట్రంలో ప్రజలంతా మార్పు కావాలని ఆకాంక్షించారు.వారి నమ్మకాన్ని బలపరిచే రీతిలో తమ ప్రభుత్వ పాలన ఉంటుందని స్పష్టం చేసారన్నారు.

రాష్ట్రం అత్యున్నత అభివృద్ధి పథంలో పయనించడానికి సిద్ధమైన సమయంలో గత ప్రభుత్వ విధానాలు రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగించాయన్నారు. ప్రజలను బెదిరించి, అధికారులను నిరుత్సాహరచిన అసమర్ధపాలన రూపంలో రాష్ట్రం అభివృద్ధిపరంగా మరో పెద్ద పరాజయాన్ని చవిచూడటం దురదృష్టకరమన్నారు. వాస్తవానికి జూన్ 2014లో జరిగిన రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణతో పోలిస్తే 2019-24 కాలంలో జరిగినహాని, నష్టాలు చాలా తీవ్రంగా ఉన్నాయన్నారు. 2019 జూన్‌లో బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసకర విధానంతో



సోమవారం ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రారంభించిందన్నారు. 2014-19మధ్య భారీగా పెట్టుబడులను ఆకర్షించగలిగిందన్నారు. పోలవరాన్ని 75శాతానికిపైగా పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వ హయంలో పెట్టుబడులు ఆగిపోయాయి. సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలిపోయాయన్నారు.అమరావతి కలను చెదరగొట్టడానికి డీసెంట్రలైజేషన్ పేరుతో మూడు రాజధానులన్నారు. గత అయిదేళ్ల ఎపిలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు.శ్వేత పత్రా లతో ఎపికి జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. 2018 >>2

## మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో హఠాత్తుగా మంటలు

### కాలి బూడిదైన 25 రకాల కీలక ఫైళ్లు

### ఘటనపై ముఖ్యమంత్రి సీరియస్

### హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలానికి డిజిపి

### పది బృందాలతో ప్రమాదఘటనపై దర్యాప్తు



సోమవారం మదనపల్లెలో మీడియాతో మాట్లాడుతున్న డిజిపి ద్వారకా తిరుమలరావు





అగ్నిప్రమాదంలో కాలి బూడిదైన ఫైల్స్

**మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :** మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకొంది. ఈ అగ్నిప్రమాదంలో 25రకాలకు సంబంధించి రెవెన్యూ రికార్డులు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాద ఘటనపై స్వయాన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్పందించి రెవెన్యూశాఖపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రమాద ఘటనపై వివరాలు క్షున్నంగా పరిశీలించేందుకు రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావు, సిఐడి ఛీప్ రవిశంకర్‌లు హ్యాలిక్యాప్టర్ ద్వారా సోమవారం మదనపల్లెకు చేరుకున్నారు. సబ్‌కలెక్టరేట్‌లో చోటు చేసుకొన్న అగ్నిప్రమాద సంఘటనకు సంబంధించి సుమారు 3గంటల సేపు క్షున్నంగా పరిశీలించారు. సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో చుక్కల భూములు, నిషేదిత భూములు రికార్డులు ఉండే 22-ఏ సెక్షన్ కార్యాలయంలో ప్రమాదం జరిగినట్లు పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు జరిగాయన్న ఆరోపణలు వచ్చాయి. ఈప్రమాదంలో కీలకమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్లు దగ్ధం కావడంపట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రమాద ఘటనను తెలుసుకొన్న వెంటనే జిల్లా కలెక్టర్ చామకూరి >>2

## మదనపల్లె ఘటనపై సిఎం సీరియస్

**విజయవాడ, జులై22,ప్రభాతవవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సిఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై అత్యవసర విచారణకు ఆదేశించారు. వెంటనే ఘటనాస్థలికి హెలికాప్టర్‌లో వెళ్లాలని డిజిపి ద్వారకా తిరుమలరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం అర్ధరాత్రి మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఇందులో విలువైన రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్లు, సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. కార్యాలయం సిబ్బంది విషయం తెలుసుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక కేంద్రం పక్కనే ఉండటంతో హుటాహుటిన అక్కడకి చేరుకుని మంటలను అదుపుచేశారు. అయితే ఈ మంటల్లో విలువైన రెవెన్యూ రికార్డులు దగ్ధమైనట్లు తెలుస్తోంది. ఇదే కార్యాలయంలో పనిచేసే గౌతమ్ అనే ఉద్యోగి కార్యాలయంలో రాత్రి 12 గంటల వరకు ఉన్నట్లు సమాచారం. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అన్నమయ్య జిల్లాకలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఏఎస్పీ రాజ్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు.

మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో సమీక్ష నిర్వహించారు. తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. సమీక్షకు సీఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్హా, సీఎంవో అధికారులు హాజర >>7



## 6.5-7% మధ్య భారత్ జిడిపి


### జిఎస్‌టి అమలు, ఐబిసి కోడ్‌తో అభివృద్ధికి బాటలు

### ఆర్థిక సర్వేలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 22:** భారత్ స్థూల దేశీయోత్పత్తి అంటే జిడిపి 2025 ఆర్థిక సంవత్సరంలో 6.5 నుంచి 7శాతానికి నమోదవుతుందని ఆర్థికసర్వే ప్రస్తావించింది. అంతేకాకుండా మార్కెట్‌నిపుణులు కూడా అంచనాలను మరింతగా ఎక్కువగా చూస్తున్నట్లు వెల్లడించింది. రిజర్వుబ్యాంకు 7.2శాతం ఆర్థికవృద్ధి నమోదవుతుందని అంచనావేసింది.

అందుకు అనుగుణంగానే ఏడుశాతం అంచనాలు ఉన్నాయని సర్వేలోప్రస్తావించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ఆసపియా అభివృద్ధి బ్యాంకులు కూడా ఆర్థికవృద్ధి 7శాతంగా ఉంటుందని అంచనావేసాయని సర్వేలోప్రస్తావించారు. జిఎస్టీ అమలు, ఐబిసి కోడ్ వంటివి నిర్మాణాత్మక సంస్కరణలతోనే ఆర్థికవృద్ధికి బాటలు వేసిందని సర్వేలో ప్రస్తావించారు. గడచిన మూడేళ్లలో ప్రైవేటు మూలధన రూపకల్పన మరింతగా పెరిగిందని, అయితే విదేశాలనుంచి అతిగా కారుచౌకగా వస్తున్న దిగుమతులు భవిష్యత్తులో కొంతప్రభావం చూపిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా వాస్తవ జిడిపి వృద్ధి 6.5నుంచి ఏడుశాతంగా ఉంటుందని తేలింది. అయితే మార్కెట్‌నిపుణుల అంచనాలు మాత్రం మరింత ఎక్కువ ఉంటున్నాయని సర్వే ప్రస్తావించింది. ప్రస్తుత జిడిపి అంచనాలు గత కరోనాకు ముందున్న స్థాయిలో ఉన్నాయని, కరోనా తర్వాత రికవరీ స్థాయికి కూడా చేరినట్లు తేలిందన్నారు. అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లు గత ఏడాదిగా గరిష్టస్థాయిలకు వెళ్లాయని, ఇన్వెస్టర్లు కూడా ప్రపంచ ఆర్థిక విస్తరణపై బెట్టింగ్‌లతో ఉన్నట్లు సర్వేలో ఉటంకించారు. కుటుంబ ఆర్థిక స్థితులు, కార్పొరేట్ విలువలు వంటివి కొంతమేర వృద్ధికి ప్రతిబంధకాలు కావచ్చని చెపుతున్నారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో నియా >>7

## 'ఎటిఎల్‌వి' ప్రయోగం విజయవంతం



### అంతరిక్ష శోధనలో మరో ముందడుగు

### తక్కువ బరువుతో రాకెట్ల ప్రయోగానికి ఊతం

**శ్రీహరికోట (తడ), జులై 22 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు మరో ముందడుగు వేశారు. తక్కువ బరువుతో ఖర్చు తక్కువగా రాకెట్లను ప్రయోగించడానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజి లాంచ్ వెహికల్‌ను విజయవంతంగా ప్రయోగించారు. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి సోమవారం ఉదయం 7 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించారు. ఇందులో ఎటువంటి ఉపగ్రహాలు లేవు. కేవలం భవిష్యత్ ప్రయోగాలకు ఊతమిచ్చే ఒక పరిశోధన మాత్రమేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. సాధారణంగా రాకెట్లలో హైడ్రోజన్, ఆక్సిజన్‌ను ఇంధనంగా వినియోగించి ప్రయోగాలు చేపడతారు. అయితే ఈ ఎటివి తరహా రాకెట్‌లో ఆక్సిజన్ సిలిండర్‌ను ఉపయోగించలేదు. వాతావరణం నుంచే అది ఆక్సిజన్‌ను స్వీకరించేలా పరికరాలు అమర్చారు. ఇది విజయవంతంగా అమలు జరగడంతో శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి వీక్షించిన ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తదితరులు ఒకరి నొకరు అభినందించుకున్నారు. షార్‌లోని సౌండింగ్ రాకెట్ ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ నింగికి ఎగిరింది. ఇటీవల భారీ రాకెట్ల ప్రయోగాలు మాత్రమే కాకుండా పరిశోధనల కోసం ఎస్ఎస్ఎల్‌వి రాకెట్లు, హెలికాప్టర్ పుష్పక్ ప్రయోగాలు, రీయూజబుల్ రాకెట్లు వంటివి విజయవంతంగా జరిపిన శాస్త్రవేత్తలు ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజి ప్రయోగాన్ని కూడా అదే తరహాలో విజయవంతం చేశారు. రాకెట్ బరువు తక్కువగా ఉండటం కాకుండా ప్రయోగాల ఖర్చు మరింత తగ్గుతుండటంతో ఈ టెక్నాలజిని పెద్ద తరహా రాకెట్లలోనూ అమలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇస్రో ఎందుచేతనో గాని ఇటువంటి కీలక >>2



ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

# మనకు ప్రజలున్నారు..

### కక్ష సాధింపులు ప్రజాస్వామ్యంలో మంచి సంప్రదాయం కాదు: ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ. జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రత్యర్థులపై కక్షసాధించాలంటే తాను ముందుండాలని,ప్రజాస్వామ్యంలో అదిమంచి సంప్రదాయం కాదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.మనకు తెలుసు రాష్ట్రంలో విపక్షనాయకులు ఎటువంటి సంప్రదాయాలను అనుసరించారో అనేది.మౌనంగా ఉన్నాం,మన తరపున ప్రజలు నిలబడ్డారు,వాళ్ళను గద్దెదించారు.అక్రమకేసులు ఎదుర్కొని 53 రోజులు జైల్లో ఉన్నానని చంద్రబాబునాయుడు అన్నారు.అనారోగ్యంతో ఉన్నానని కుడా చూడకుండా తప్పుడు ఆరోపణలతో గత ప్రభుత్వం చర్యలు వలన జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉండాల్సి వచ్చిందన్నారు.శాసనసభలో నా కుటుంబ సభ్యులను అవమాన పరిచారు.మానసికంగా తీరని క్షోభకు గురి చేసారు.వారిపై నేను ప్రతీకార చర్యలకు,కక్షసాధింపు పాల్పడవచ్చునన్నారు.అది ప్రజాస్వామ్యయుతమైన విధానం కాదన్నారు. ప్రజలు మనల్ని అందుకోసం గెలిపించలేదన్నారు. శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదన్నారు.తప్పు చేసిన వారిని చట్టప్రకారమే కఠినంగా శిక్షిద్దామన్నారు.వివేకా హత్య కేసులో ఆడిన నాటకాన్నే జగన్ మళ్ళీ మొదలు పెట్టారు. వినుకొండ వ్యవహారంలో అదే కుట్ర చేస్తున్నారు.ప్రభుత్వం వచ్చి నెల రోజులు కాలేదు.అప్పుడే విమర్శలా? గవర్నర్ ప్రసంగాన్ని తొలిరోజే అడ్డుకోవడం సరైన పద్దతేనా, తప్పులు చేయడం,పక్కవారిపై నెట్టేయడం జగన్‌కు మొదటి నుంచి అలవాటు అన్నారు.వివేకా హత్య విషయంలో ఇతరులపైకి నెపం నెట్టేసే ప్రయత్నం చేసారు.చివరికి నిజం తెలిసి జనం తగిన బుద్ధి చెప్పారన్నారు.ఇసుక జోలికి వెళ్లొద్దని ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తన మన అనే విషయాన్ని కూడా చూడను. మళ్లీమళ్లీ చెబుతున్నా,నన్నే జైలుకు పంపారు. కక్ష సాధింపు చేయాలనకుంటే నేనూ చేయగలను. కానీ కక్ష సాధింపు వ్యవహారాన్ని నేను పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యేలూ కక్ష పూరితంగా వ్యవహరించొద్దు. రాజకీయ ప్రతీకారాలకు పోవద్దు. శాంతి భద్రతల విషయంలో నిక్కర్షగా ఉంటా. గతంలో ప్రభుత్వ వ్యవస్థలు పని చేయడం మానేశాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనం. అర్ధరాత్రి ప్రమాదం జరిగితే మర్నాడు వరకు జిల్లా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సరిగా స్పందించలేదు. డబ్బుల్లేవని >>7

కేంద్ర జలశక్తి మంత్రి విఆర్ పాటిల్‌తో కేంద్ర మంత్రి కింజరాపు భేటీ! 2లో



వైఎస్సార్సీ ఎంఎల్ఎలను అడ్డుకున్న పోలీసులతో మాజీ సిఎం జగన్ వాగ్వాదం

## నల్లకండువాలతో అసెంబ్లీకి జగన్, ఎమ్మెల్యేలు

### అడ్డుకున్న పోలీసులపై మండిపాటు

**విజయవాడ,జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ ఇవాళ ప్రారంభమైంది. తొలి రోజే అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత కొనసాగింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించడంపై అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలిపేందుకు నల్ల కండువాలు, బ్యాడ్జీలతో అసెంబ్లీకి "సేవ్ డెమొక్రసీ" నినాదాలు చేస్తూ ముందుకు కొనసాగారు. అయితే వైఎస్సార్సీ సభ్యుల్ని అసెంబ్లీ గేటుదగ్గరే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జగన్ పోలీసుల తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం ముఖ్యం అని పేర్కొన్నారు. పోలీసులు వైఖరి అత్యంత దారుణంగా మారిపోయిందన్నారు. పోస్టర్లు గుంజుకుని చింపివేసే హక్కు ఎవరిచ్చారు? అని నిలదీశారు. ఈ క్రమంలో అసెంబ్లీ గేటు దగ్గర కాసేపు పోలీసులకు వైఎస్సార్సీ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం జరిగింది. ఈలోపు అసెంబ్లీ ప్రారంభం అవుతుండడంతో నల్ల కండువాలతోనే వైఎస్సార్సీ ఎమ్మెల్యేలను పోలీసులు లోపలికి అనుమతిని ఇచ్చారు.అసెంబ్లీలోను జగన్‌తో సహా శాంతిభద్రలు కాపాడాలని,తమ కార్యకర్తలకు రక్షణ కల్పించాలని,రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కొద్ది సేపు నినాదాలో గవర్నర్ జస్టిస్అబ్దుల్ నజీర్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు.



సోమవారం పార్లమెంటుకు సైకిల్‌పై వస్తున్న టిడిపి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

# నేడు పార్లమెంటుకు కేంద్ర బడ్జెట్

## లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ,జులై 22:** ఎన్డీయే ప్రభుత్వం మూడో సారి కొలువుతీరిన తర్వాత మొట్టమొదటిసారి 2024 ఆర్థికసంవత్సర కొత్తబడ్జెట్‌ను ప్రవేశ పెడుతోంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను మంగళవారం సభలోప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో కొత్త బడ్జెట్‌పై ఆశలు పెరిగిపోయాయి. అటు సామాన్య మధ్యతరగతితోపాటు, వేతన జీవులు, కార్పొరేట్ రంగం ఎన్నో ఆశలతో నిర్మలమ్మ పద్దుకోసం ఎదురుచూస్తోంది. ఈసారి బడ్జెట్‌లో ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తారని, ఎటూ రక్షణరంగానికి కేటాయింపులు ఎక్కువగానే ఉంటాయని తెలుస్తోంది. ఇంధనరంగానికిగాను పెట్టుబడులు 2030 వరకూ 35 బిలియన్ డాలర్లు వ్యయం చేసేందుకు కేటాయింపులుచేస్తారనిఅంచనా. బీమారంగం ప్రీమియంలపై జిఎస్టీని తగ్గించా లన్న ప్రతిపాదన కూడా ఉంది. 18శాతం ఉన్న ఈజీఎస్టీ మరింతగా తగ్గించాలని అంచనా. అలాగే భార్యా భర్తలు, పిల్లలు వంటి వారికి బీమా పై 50 వేలు, సీనియర్ సిటిజన్లకు లక్ష రూపాయలు పన్ను మినహాయింపు పరిమితిని నిర్దేశించాలనిచూస్తున్నారు. ప్రస్తుతం ఐటి చట్టం 80సి కింద 1.5 లక్షలవరకూ పన్నుమినహాయింపు వస్తోంది. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఆదాయపు పన్నుపరిమితిని వ్యక్తిగత పన్నులకు ఐదు లక్షలవరకూ పరిమితిని పెంచాలన్న డిమాండ్‌కూడా పెరుగుతోంది. కార్పొరేట్‌రంగం, ఎంఎస్‌ఎంఇలకు ప్రోత్సాహకాలు సుంకాల మినహాయింపు వంటి వాటిపై ఈరంగం ఎక్కువ ఆశతో ఉంది. మంగళవారం ఉదయం పార్లమెంటు సమావేశాలు ప్రారంభంలోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌నుప్రవేశపెడతారు. ఈసారి బడ్జెట్‌లో రక్షణరంగంతోపాటు విద్యా రంగం, మౌలికవరుల రంగానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, పెట్టుబడులు ఆకర్షించేందుకు అనువైన ప్రోత్సాహకాలు కూడా పెంచుతారన్న ఆశలతో ఈ రంగాలున్నాయి.

# సమ్మిళిత అభివృద్ధికి కృషి

>> నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఎపి మారింది. 2019-24 మధ్య ఎపి ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది. ఇసుక,ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. నాణ్యతలేని మద్యం,గుర్తింపు లేని బ్రాండ్లు తీసుకొచ్చారు. రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి భారీగా నష్టం తీసుకొచ్చారన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలును ప్రారంభించామన్నారు. సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉన్నామన్నారు. 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. ల్యాండ్‌టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసామన్నారు. సామాజిక భద్రత పెన్షన్లను రూ.4వేలు పెంచామన్నారు.రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్న కారణంగా బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నందున, చాలా మంది విక్రేతలు, కాంట్రాక్టర్లు ఉపశమనం కోసం హైకోర్టును ఆశ్రయించి, ప్రభుత్వంపై కేసులను దాఖలు చేసారన్నారు. మునుపెన్నడు జరగని విధంగా బిల్లు చెల్లింపుల కోసం దాదాపు 25000 కేసులు దాఖలయ్యాయన్నారు. మూలధన వ్యయాన్ని తగ్గించి గత ప్రభుత్వ హయంలో జలవనరులు, రవాణా, రోడ్లు,భవనాలు వంటి శాఖల నిధుల కొరత కారణంగా ఎలాంటి పనులు చేపట్టలేక పోయాయన్నారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మిళిత వృద్ధి రేటు 8.1శాతానికి పడిపోయిందన్నారు. రెవెన్యూ వ్యయం 7.8శాతం నుండి 10.5 శాతానికి పెరిగిందన్నారు.మూల ధనం వ్యయం వృద్ధి దారుణంగా 26.4శాతం నుండి 3.4శాతానికి క్షీణించింది.ప్రజాస్వామ్యాన్ని పునః స్థాపించడానికి,అపూర్వమైన తీర్పుతో ప్రజాహిత ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి రాష్ట్రంలో 5 కోట్లు మంది ప్రజలు చూపిన సంకల్పానికి అభినందించాల్సి ఉందన్నారు. ఈ సంక్షోభసమయంలో రాష్ట్రం తన పూర్వవైభవాన్ని తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుందన్నారు. సిఎం చంద్రబాబు దార్శనీకత కలిగిన నాయకుడున్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమైన మాటలతో ఆయన ప్రసంగాన్ని ముగించారు. "మనమేమిటో,మనకు ఘనంగా ఎలా ఉండాలనుకుంటున్నామో,దానికి మనమే బాధ్యత వహిస్తామన్నారు.దానిని మనమే చేయగలశక్తి మనకు ఉందన్నారు. మనమెప్పుడు ఎలా ఉన్నామో, అది మన స్వీయగత చర్యల ఫలితమై ఉన్నట్లయితే,భవిష్యత్తులో మనం ఎలా ఉండాలనుకుంటున్నామో దానిని ప్రస్తుత చర్యల ద్వారా చేయవచ్చునని తప్పక చెబుతుందన్నారు. కాబట్టి మనం ఎలా వ్యవహరించాలో తెలుసుకోవాలనే ఈ స్వామి వివేకనంద మాటలు ప్రేరణగా తీసుకోవాలన్నారు. ఎపి అసెంబ్లీలో తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడానికి వచ్చిన గవర్నర్ సిఎం చంద్రబాబు సాదరంగా స్వాగతం పలికారు. శాసనసభ స్పీకరు అయ్యన్న పాత్రుడు,శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజులు స్వాగతం పలికి,అసెంబ్లీలోకి తీసుకుని వెళ్ళారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ప్రసంగం ముగిసిన తరువాత ఆయనను పంపించేందుకు సీఎం చంద్రబాబు,శాసనసభ స్పీకరు అయ్యన్నపాత్రుడు, మండలి చైర్మన్ మోషేన్‌రాజులు వెంటవెళ్లారు. గవర్నర్ ప్రసంగం తరువాత అసెంబ్లీని రేపటికి వాయిదా వేసినట్లు స్పీకరు అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. గవర్నర్ ప్రసంగం జరుగుతుండగా అప్పటికే సభలో నల్లకండువాలు ధరించి సభలోకి వచ్చిన వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలు,మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు బిగ్గరగా చేసారు.స్పీకరు వారించినా వారు స్పందించలేదు.వారు కొద్దిసేపు నినాదాలు కొనసాగించి సభనుంచి వాకౌట్ చేసారు.



సోమవారం కేంద్ర జలశక్తి మంత్రి విఆర్ పాటిల్‌తో భేటీ అయిన కేంద్రమంత్రి కింజరాపు, ఎపి మంత్రి నిమ్మల

# కేంద్ర జలశక్తి మంత్రి విఆర్ పాటిల్‌తో కేంద్ర మంత్రి కింజరాపు భేటీ!

**శ్రీకాకుళం, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎపి నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడితో కలిసి కేంద్ర జలశక్తి మంత్రి వీఆర్ పాటిల్‌తో సోమవారం భేటీ అయ్యారు. ఇరువురు మంత్రులు పోలవరం ప్రాజెక్టు గురించి ఈ భేటీలో కేంద్ర మంత్రి విఆర్ పాటిల్‌తో చర్చించారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు నాయుడి సంయుక్త నాయకత్వంలోనే ప్రాజెక్టు విజయవంతంగా పూర్తవుతుందన్న విశ్వాసాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ సమావేశంలో విఆర్ పాటిల్ వద్ద వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు ప్రాముఖ్యతతో పాటు ఎపి అభివృద్ధి గురించి రామ్మోహన్ ఈ సందర్భంగా విఆర్ పాటిల్‌కు ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే కాకుండా పోలవరం ఎపికి గర్వకారణంగా నిలుస్తుందని విఆర్ పాటిల్‌తో చెప్పారు. ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థికపరమైన సహాయమే కాకుండా సాంకేతికపరమైన సహకారం కూడా అందించాలని రామ్మోహన్ నాయుడు, నిమ్మల ఈ సందర్భంగా విఆర్ పాటిల్‌ను కోరారు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని వివరించడంతో పాటు 2019-24 మధ్య ప్రాజెక్టు ఏ విధమైన వివక్షకు, నిర్లక్ష్యానికీ గురైందో కూడా రామ్మోహన్ ఈ సమావేశంలో కేంద్ర మంత్రి వీఆర్ పాటిల్‌కు వివరించారు.
ఈ నేపథ్యంలో ఎపి సర్కార్ ఇప్పుడు పోలవరం ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తిస్తూ పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందని రామ్మోహన్ స్పష్టం చేశారు. ఈ భేటీ అనంతరం రామ్మోహన్, నిమ్మల పాత్రికేయులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రంతో ముందడుగు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# రాజకీయాలొద్దు

>> యాన్ని ఉపయోగించుకున్నాయని, ప్రతికూల రాజకీయాలు చేస్తున్నాయని ఆగ్రహంవ్యక్తంచేసారు. గతసెషన్‌లో తనను మాట్లాడనీయకుండాచేయాలని విపక్షాలు యత్నించాయని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఎత్తుగడకు తావులేదన్నారు. ఈ సారి ప్రవేశపెట్టబోయే బడ్జెట్ అత్యంత కీలకమైనదని ప్రధాని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లకు తమకు కార్యనిర్దేశంచేసేదిగా ఈ బడ్జెట్ ఉంటుందన్నారు. అంతేకాకుండా వికసిత్‌భారత్‌కు ఇది పునాదులు వేస్తుందన్నారు. దాదాపు 60 ఏళ్ల తర్వాతమూడో సారి ఒకే ప్రభుత్వం అదికారంలోకి వచ్చిందన్నారు. మూఐడోసారి ప్రభుత్వంఏర్పాటుచేయడం గర్వంగా ఉన్నదన్నమోడీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. 2047 నాటికి వికసిత్‌భారత్ లక్ష్యాన్ని పూర్తిచేస్తామన్నారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత తొలిసారి బడ్జెట్ సమర్పించేందుకు పార్లమెంటు సోమవారంనుంచి ప్రారంభం అయింది. ఈ సమా వేశాలు ఆగస్టు12వరకూ కొనసాగుతాయి. మంగళ వారం పూర్తిస్థాయి బడ్జెట్‌నుప్రవేశపెట్టను న్నారు. ప్రభుత్వం ఆరు బిల్లులను సభామోదం కోసం తీసుకురానుంది.
కాగా నీట్‌ప్రశ్నాపత్రం లీకేజి, రైల్వేల భద్రత, కావడియాత్రమార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలనేనిబంధన వంటి అంశాల్లో కేంద్రాన్ని సమిష్టిగా నిలిదీయాలని విపక్షం భావిస్తోంది. మరోవైపు బడ్జెట్ సమావేశాలు కార్యాచరణపై చర్చించేందుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అద్యక్షతన ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 575607
2nd Prize Rs.7000/- 01735
3rd Prize Rs.3500/-
02121 04636 16552 22248 25742
30510 38371 74913 78171 91648
4th Prize Rs.200/-
0471 0498 1675 2198 3719
3915 5494 7325 7890 9004
5th Prize Rs.100/-
0543 1934 2865 3138 3912
5339 6387 6767 7508 8569
6th Prize Rs.50/-
0100 1840 3369 5144 7064 8731
0347 2017 3500 5261 7113 8797
0358 2217 3585 5274 7188 8929
0378 2245 3612 5455 7262 9033
0444 2262 3673 5519 7286 9064
0618 2274 3931 5714 7502 9459
0822 2440 3968 5729 7576 9494
0968 2475 4032 5803 7759 9561
0997 2812 4144 5840 7854 9567
1088 2824 4176 6182 7968 9568
1178 3008 4318 6288 8023 9654
1298 3066 4400 6351 8331 9716
1440 3078 4467 6418 8423 9762
1530 3086 4484 6719 8527 9881
1532 3095 4629 6773 8593 9903
1547 3096 4916 6872 8612
1791 3213 5130 6933 8620

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 062719
2nd Prize Rs.7000/- 62014
3rd Prize Rs.3500/-
16331 19069 31403 36423 47167
49676 49966 66049 79128 87927
4th Prize Rs.200/-
2614 2706 3306 4446 5607
7327 7521 9119 9425 9453
5th Prize Rs.100/-
0987 2763 5093 6412 6419
7602 7829 8595 9355 9715
6th Prize Rs.50/-
0064 1925 3009 4800 6993 8932
0373 1981 3226 4911 7042 8991
0493 1998 3260 5114 7160 9104
0995 2301 3408 5409 7220 9108
1019 2317 3527 5428 7453 9124
1053 2350 3582 5454 7547 9163
1189 2416 4031 5610 7748 9174
1340 2508 4048 5618 7932 9306
1550 2510 4068 5645 8138 9395
1581 2525 4174 5665 8145 9494
1634 2735 4188 5696 8315 9720
1676 2745 4200 6095 8336 9725
1761 2779 4216 6116 8383 9758
1786 2808 4218 6388 8436 9803
1880 2816 4300 6536 8727 9937
1894 2929 4520 6609 8782
1911 2952 4646 6916 8825

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 454391
2nd Prize Rs.7000/- 75482
3rd Prize Rs.3500/-
09323 13919 14733 26270 34757
36280 57281 58236 67739 97400
4th Prize Rs.200/-
0434 1069 1088 1476 2391
5091 6165 7724 7925 8676
5th Prize Rs.100/-
0387 1436 3055 4550 5510
5515 6987 7001 7772 8278
6th Prize Rs.50/-
0113 1428 3509 4717 6770 7797
0149 1432 3563 4750 6787 7964
0269 1930 3571 4784 6807 8348
0276 1944 3591 4798 6818 8444
0313 2050 3749 5278 6828 8504
0481 2125 3896 5324 7020 8580
0492 2373 3966 5430 7026 8589
0535 2388 4028 5554 7083 8679
0575 2554 4071 5577 7092 8769
0625 2606 4165 5698 7133 8846
0664 2612 4316 5746 7148 8872
0955 2680 4390 5863 7387 8976
1018 2688 4469 6163 7415 9340
1028 2861 4533 6218 7504 9501
1137 2907 4640 6364 7746 9733
1214 3045 4655 6694 7778
1356 3124 4667 6710 7779

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 763443
2nd Prize Rs.7000/- 15360
3rd Prize Rs.3500/-
07980 07989 21638 23479 35159
72216 75949 89687 93373 99216
4th Prize Rs.200/-
1093 2047 2179 2354 5641
6119 8097 9438 9443 9756
5th Prize Rs.100/-
0437 1787 3349 3996 4318
5435 5655 6787 7755 8205
6th Prize Rs.50/-
0192 1730 3121 5449 7537 9094
0337 1755 3215 5451 7550 9097
0585 1764 3290 5502 7590 9182
0632 2092 3394 5589 7794 9287
0646 2106 3396 5857 7893 9291
0762 2381 3655 5894 7912 9303
0852 2439 3777 6019 7991 9318
0870 2497 3847 6158 8007 9335
0909 2546 3865 6397 8034 9489
0926 2554 3872 6851 8042 9549
1107 2688 4226 6905 8158 9629
1137 2848 4441 6943 8193 9696
1252 2867 4739 6964 8323 9710
1254 2888 4873 7050 8553 9754
1295 2926 5053 7205 8636 9774
1393 3046 5102 7243 9053
1419 3089 5291 7268 9056

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 119316
2nd Prize Rs.7000/- 98536
3rd Prize Rs.3500/-
05925 13682 44669 52582 54878
57960 59465 65700 95057 99453
4th Prize Rs.200/-
1105 1901 2310 4380 5923
6513 7424 9141 9639 9644
5th Prize Rs.100/-
3632 3661 3688 5947 5980
7007 7210 8655 9470 9797
6th Prize Rs.50/-
0127 1836 2999 4560 7118 8571
0149 1898 3231 4618 7183 8606
0152 1917 3353 4902 7195 8618
0351 1960 3367 5024 7306 8828
0405 2002 3405 5203 7320 8967
0420 2055 3643 5327 7331 8969
0442 2077 3654 5396 7338 8971
0520 2160 3706 5400 7358 9222
0673 2182 3801 5419 7362 9238
0965 2189 3808 5649 7451 9527
1046 2212 4035 5813 7460 9543
1078 2222 4074 5865 7556 9552
1083 2226 4190 6055 7908 9715
1430 2359 4226 6190 8112 9811
1459 2371 4339 6241 8426 9888
1521 2588 4388 6755 8512
1809 2731 4548 7019 8537

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 452927
2nd Prize Rs.7000/- 38324
3rd Prize Rs.3500/-
14033 17761 18110 21826 31129
41344 59724 70513 85818 89234
4th Prize Rs.200/-
1688 2452 2805 4843 7004
7109 7602 8140 8257 9016
5th Prize Rs.100/-
0326 1279 2836 3669 5707
6044 6641 7003 8317 8429
6th Prize Rs.50/-
0207 1564 4232 5836 7395 8824
0310 1567 4268 5873 7507 9304
0447 1610 4329 5877 7649 9318
0716 1620 4478 5938 7679 9367
0744 1918 4511 6086 7970 9450
0801 2012 4548 6252 8008 9561
0836 2058 4698 6270 8026 9566
1178 2071 4805 6436 8036 9587
1206 2212 4837 6748 8160 9756
1259 2493 5061 6877 8256 9774
1283 2950 5322 6903 8274 9817
1313 2969 5420 7024 8340 9837
1361 3385 5459 7045 8368 9880
1428 3522 5644 7187 8391 9905
1442 3675 5693 7204 8597 9966
1501 4066 5696 7231 8664
1532 4167 5755 7265 8817

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 275828
2nd Prize Rs.7000/- 66261
3rd Prize Rs.3500/-
04437 19730 32615 55841 55861
64413 71686 72310 86393 91233
4th Prize Rs.200/-
0062 0397 1309 3454 3697
5473 5986 6783 8639 9515
5th Prize Rs.100/-
0836 1552 1836 2936 7432
7463 8025 8098 8208 9482
6th Prize Rs.50/-
0112 1449 2869 4482 6187 8456
0134 1509 2977 4663 6374 8653
0136 1532 3049 4698 6505 8684
0177 1567 3228 4751 7002 8857
0179 1586 3229 4861 7068 9004
0404 1682 3415 5016 7097 9014
0417 1707 3421 5060 7335 9020
0421 1708 3476 5062 7351 9241
0558 1861 3552 5137 7431 9288
0583 2024 3661 5193 7577 9365
0801 2087 3694 5353 7658 9420
0850 2105 3729 5713 7808 9443
0905 2106 3895 5779 7834 9703
1034 2209 4083 5859 8078 9801
1139 2405 4231 5862 8092 9871
1210 2706 4241 6065 8107
1304 2713 4443 6156 8232

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 882814
2nd Prize Rs.7000/- 72734
3rd Prize Rs.3500/-
14256 15119 16131 17515 26633
44439 48858 91742 93315 99590
4th Prize Rs.200/-
0750 2166 2721 4513 5141
6174 6776 7282 8755 9250
5th Prize Rs.100/-
1287 1464 3948 4457 4481
4612 5505 6692 6729 7850
6th Prize Rs.50/-
0136 1632 2718 4955 6481 8707
0416 1683 2757 5085 6522 8749
0571 1713 2849 5155 7000 8902
0783 1741 2974 5226 7081 8960
0786 1956 3072 5249 7413 9063
0839 2039 3142 5352 7497 9066
0869 2099 3517 5420 7628 9277
1048 2112 3550 5747 7644 9355
1066 2164 3911 5943 7730 9367
1117 2194 3913 5992 7973 9411
1195 2280 3915 6132 8058 9416
1262 2332 3924 6133 8060 9479
1313 2498 4271 6139 8178 9524
1353 2588 4509 6239 8349 9614
1503 2611 4576 6333 8464 9722
1528 2685 4778 6357 8687
1605 2692 4798 6475 8704

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 574591
2nd Prize Rs.7000/- 39896
3rd Prize Rs.3500/-
17923 28542 41582 52584 63131
63492 63942 85693 96301 96946
4th Prize Rs.200/-
0036 0044 0182 1367 2276
4219 5630 6682 8730 9198
5th Prize Rs.100/-
0519 0882 4050 6152 6622
7619 8228 8452 9182 9702
6th Prize Rs.50/-
0179 2235 3794 5113 6929 9070
0230 2318 3813 5150 7197 9112
0285 2321 3877 5152 7508 9148
0471 2365 3884 5661 7527 9150
0547 2458 3892 5721 7534 9304
0566 2649 3939 5828 7615 9332
0699 2676 3948 5925 7623 9448
0731 2747 4083 6017 7676 9482
0811 2830 4273 6252 7711 9523
0873 3371 4288 6340 7912 9550
1114 3385 4589 6361 8386 9555
1324 3419 4601 6404 8558 9637
1366 3424 4660 6494 8619 9653
1524 3655 4722 6519 8655 9838
1683 3686 4823 6673 8885 9942
1889 3732 5000 6695 8988
2138 3737 5089 6887 9048

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 527753
2nd Prize Rs.7000/- 84177
3rd Prize Rs.3500/-
16552 27483 38897 49700 51816
62742 73117 73432 84863 95284
4th Prize Rs.200/-
0323 2439 2612 3562 5784
6851 7154 8149 8213 8672
5th Prize Rs.100/-
0616 0757 0898 1061 1267
3948 4265 7286 7766 9696
6th Prize Rs.50/-
0086 1480 3046 4657 5971 7613
0089 1511 3155 4704 6071 7772
0305 1580 3231 4747 6132 8102
0307 1638 3322 4799 6388 8164
0478 1672 3342 4842 6534 8390
0520 1756 3367 4873 6763 8401
0707 1766 3559 4876 6774 8690
0709 1809 3652 5074 6807 8815
0713 2056 3951 5154 7000 9014
0725 2067 4058 5240 7003 9076
0847 2135 4183 5322 7032 9328
0873 2567 4237 5362 7110 9335
0900 2577 4303 5461 7288 9646
0917 2581 4373 5767 7348 9663
1140 2764 4435 5790 7372 9711
1265 2768 4551 5839 7426
1465 2865 4591 5892 7493

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:22/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 998560
2nd Prize Rs.1000000/- 324542
3rd Prize Rs.7000/- 96230
4th Prize Rs.3500/-
08835 18413 20189 33629 43297
46353 47368 59123 78998 81724
5th Prize Rs.200/-
0002 0320 0441 0718 2003
3761 3847 4123 7266 8479
6th Prize Rs.100/-
0134 2373 3340 4476 6238
7848 8030 9144 9167 9614
7th Prize Rs.50/-
017 153 246 367 481
583 624 708 854 967
8st Prize Rs.100000/- 998560
9st Prize Rs. 50000/- 98560
10st Prize Rs. 30000/- 8560
11st Prize Rs. 1000/- 560
12st Prize Rs. 100/- 60
13st Prize Rs. 10/- 0

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 668257
2nd Prize Rs.1000000/- 923745
3rd Prize Rs.7000/- 45520
4th Prize Rs.3500/-
16073 22338 24729 46635 58490
88126 88376 90703 92446 97981
5th Prize Rs.200/-
0181 2980 3570 7799 7987
8832 8873 9316 9431 9907
6th Prize Rs.100/-
3557 4196 4851 6577 7028
7773 7901 8395 9275 9416
7th Prize Rs.50/-
035 160 276 314 434
563 664 725 850 918
8st Prize Rs.100000/- 668257
9st Prize Rs. 50000/- 68257
10st Prize Rs. 30000/- 8257
11st Prize Rs. 1000/- 257
12st Prize Rs. 100/- 57
13st Prize Rs. 10/- 7

## అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం

# జగన్‌ను 'పలుకరించిన' రఘురామ కృష్ణరాజు



**విజయవాడ, జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సమావేశాలు ప్రారంభమైన వెంటనే ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ రేపటికి వాయిదా పడింది. ఇదిలా ఉంటే ఎపి అసెంబ్లీకి ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మాజీ సిఎం జగన్ వద్దకు వెళ్లి పలకరించారు. హాయ్ జగన్ అంటూ జగన్ కూర్చున్న సీటు వద్దకు వెళ్లి పలకరించారు. ఈ సమావేశాలు జరిగినన్ని రోజు అసెంబ్లీకి రావాలని జగన్‌ను కోరారు. ఈ క్రమంలోనే హాజరవుతానని జగన్ బదులిచ్చారు. కొన్ని నిమిషాల పాటు ఆసక్తికర చర్చ జరిగింది. అనంతరం జగన్‌తో జరిగిన సంభాషణ వివరాలను ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మీడియాతో పంచుకున్నారు.
అసెంబ్లీ హాల్‌లో జగన్ తన భుజంపై 2 సార్లు చేయి వేసి మాట్లాడారని చెప్పారు. కనిపించిన వెంటనే హాయ్ అని జగన్ పలకరించారని పేర్కొన్నారు. రోజూ అసెంబ్లీకి రావాలని తాను జగన్‌ను కోరానని రెగ్యులర్‌గా వస్తాను మీరే చూస్తారుగా అని జగన్ చెప్పారని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. తనకు జగన్ ప్రక్కనే సీట్ వేయించాలని పయ్యావుల కేశవ్‌ను కోరినట్లు రఘురామ కృష్ణ రాజు తెలిపారు. తప్పని సరిగా అంటూ లాబీల్లో నవ్వుకుంటూ శాసనసభ వ్యవహారాల మంత్రి కేశవ్ వెళ్లారు.



## జనసేన డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నాదెండ్ల మనోహర్

**అమరావతి, జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసనసభలో జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు శాసన సభాపతికి ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమాచారం అందించారు. పార్టీ చీఫ్‌విప్‌గా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, కోశాధికారిగా భీమవరం ఎమ్మెల్యే పులవర్తి రామాంజనేయులు, కార్యదర్శులుగా విశాఖ సౌత్ ఎమ్మెల్యే చెన్ను బోయిన వంశీకృష్ణయాదవ్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నియమితులయ్యారు.

# 'ఎటిఎల్‌వి' ప్రయోగం విజయవంతం

>> ప్రయోగం గురించి ఎటువంటి ప్రచారం చేయలేదు. కనీసం ఫొటోలు కూడా విడుదల చేయలేదు. రాకెట్ ప్రయోగాన్ని పర్యవేక్షించడానికి షార్‌కు వచ్చి మూడురోజులైన ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆగస్టు 23న నేషనల్ సైన్స్‌డే గురించి ఒక వీడియో విడుదల చేశారు. శాస్త్రవేత్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన గత ఏడాది ఆగస్టు 23ను ప్రధాని మోడీ జాతీయ సైన్సు దినోత్సవంగా ప్రకటించారని ఈ సందర్భంగా సోమవారం నుంచి వివిధ రాష్ట్రాలలో ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు.

# హఠాత్తుగా మంటలు

>> శ్రీధర్, ఎస్పి విద్యాసాగర్‌నాయుడులు ఉదయాన్నే సబ్‌కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని జరిగిన ప్రమాద సంఘటనను ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఆదివారం సెలవురోజు అయినప్పటికి సబ్‌కలెక్టరేట్‌లో గౌతంతేజ్ అనే ఉద్యోగి రాత్రి 11గంటల వరకు కార్యాలయంలో ఉండడం వల్ల ప్రమాదం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని అధికారులు తెలిపారు. రాత్రి 11.30గంటలకు అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో సోమవారం తెల్లవారు జామున 2.30గంటలవరకు అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది ఆర్పారు. ఈ ప్రమాదంలో తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలకు చెందిన కీలకమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్లు కాలి బూడిద అయ్యాయి. ఇక్కడ ఎన్నికల అధికారిగా పనిచేసిన ఆర్డీఓ హరిప్రసాద్ బదిలీ కావడం, మదనపల్లెకు నూతన సబ్‌కలెక్టర్‌గా మేఘ స్వరూప్ నియామకంఅయ్యారు. ఈనేపథ్యంలోనే ఈ అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. గతంలో జరిగిన రెవెన్యూ అవకతవకలకు సంబంధించి ఎక్కడ బయట పడుతాయోనని కిందిస్థాయి ఉద్యోగులే అగ్ని ప్రమాదానికి కారకులై, విద్యుత్ సర్క్యూట్ పేరుతో ప్రచారం నిర్వహించారని ఆరోపణలు వినపడుతున్నాయి. పరిశీలన కార్యక్రమంలో జిల్లాఏఎస్‌పి రాజ్‌కమల్, డిఆర్‌ఓ సత్యనారాయణ రావు, ఆర్డీఓలు హరిప్రసాద్, రంగస్వామి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**అగ్నిప్రమాదంపై అనుమనాలు ఉన్నాయి : డిజిపి**

మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు ఉన్నాయని డిజిపి ద్వారక తిరుమలరావు తెలిపారు. సోమవారం ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ ప్రమాదం విద్యుత్ సర్క్యూట్‌తో జరిగినది కాదని మరో ప్రమాదంతో ఈ ఘటన చోటు చేసుకొందన్నారు. ఈ ప్రమాదంపై ట్రాన్స్‌కో సిఎండి సంతోషరావు, సిఐడి ఛీఫ్ రవిశంకర్‌లతో కలిసి సుమారు 3గంటల సేపు దర్యాప్తు చేశామన్నారు. ప్రమాదం ఘటనా స్థలంలో అగ్నిపుల్లలు, వివిధ రకాల వస్తువులు పడిఉండడం గుర్తించామన్నారు. సబ్‌కలెక్టరేట్‌లో 22-ఏకు సంబంధించి కీలకమైన రికార్డులు, డాక్యుమెంట్లు ఉన్న ప్రాంతంలోనే ప్రమాదం చోటు చేసుకొందన్నారు. ఈ అగ్నిప్రమాదంతో 25రకాల ఫైల్స్ దగ్ధమయ్యాయన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఆర్డీఓ కలెక్టర్‌కు, ఎస్‌పిలకు సమాచారం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రమాదం పట్ల పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ ప్రమాదం సంబవించి కీలకమైన సమాచారం కోసం ఏఎస్‌పి ఆధ్వర్యంలో పది బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలోనే ఈ అగ్నిప్రమాద నింధితులను పట్టుకొని నిగ్గు తేల్చుతామన్నారు. డాగ్ స్క్వాడ్ ద్వారాకూడా పరిశీలించడం జరిగిందన్నారు. డిజిపి వెంట కలెక్టర్ శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

**అగ్నిప్రమాదం వెనుక వైఎస్సార్సీ హస్తం : టిడిపి నాయకులు**

సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హస్తం ఉందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, టిడిపి తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, తంబళ్ళపల్లె జయచంద్రారెడ్డిలు ఆరోపించారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద వారు మీడియాతో మాట్లాడుతూ కీలకమైన రెవెన్యూ రికార్డులు దగ్ధం కావడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వైఎస్సార్సీ నాయకుల భూ దందాలు బయటకు వస్తాయనే ఈ ఘటనకు పాల్పడ్డారన్నారు. ముఖ్యమంత్రి స్పందించడంతో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు డిజిపి వెల్లడిస్తారని తెలిపారు. ప్రమాదానికి కారకులైన ఉద్యోగులపైన, వైఎస్సార్సీ నాయకులపైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిజిపికి వారు వినతిపత్రం అందజేశారు.

## వారం - వర్జ్యం

తేది : 23-07-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.10.24
ధనిష్ఠ రా.8.17
వర్జ్యం రా.2.52-4.20
దు.ఉ.8.28-9.20, 2) రా.12.04-12.56
శుభసమయం : ఉ.6.30-7.15
సా.5.15-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో స్థానమార్పులు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోటులను అధిగమిస్తారు.

**వృషభం :** సంఘంలో గౌరవం పొందుతారు. సంతానంనాకు నూతన ప్రయత్నాలు అనుకులం.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**కన్య :** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఏర్పడిన అవరోధాలు తొలుగుతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. మిత్రుల నుండి కీలక సమాచారం అందు కొంటారు.

**కుంభం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు.

**మీనం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## జనసేన నేతలకు, వీరమహిళలకు,జనసైనికులకు వందనాలు: నాగబాబు

**అమరావతి, జూలై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** కార్యకర్తలకు భద్రత, భరోసా కల్పించే క్రియాశీలక సభ్యత్వం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ మనసులోంచి పుట్టిన గొప్ప ఆలోచన అని పార్టీప్రధాన కార్యదర్శి కె.నాగబాబు పేర్కొన్నారు. ఇటీవల వేర్వేరు ప్రమాదాల్లో మృతిచెందిన 81 మంది క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ.4.05 కోట్ల బీమా చెక్కులను పార్టీ కేంద్ర కార్యాలయంలో పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ఎందరో కుమారులను కోల్పోయిన తల్లిదండ్రులు, భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను తన చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇస్తూ వారిని ఓదార్చినపుడు నా కళ్ళ చమర్చాయని అన్నారు. బాధిత కుటుంబాలకు వారు కోల్పోయిన మనిషిని వెనక్కి తీసుకురాలేం కానీ, వారి బాధలను ఒక కుటుంబ సభ్యునిగా నేను ఉన్నాను అని ధైర్యాన్ని ఇచ్చేది ఈ జనసేన క్రియాశీలక సభ్యత్వం అని అన్నారు. ఒక కుటుంబాన్ని జనసేన పారీనతో మమేకం చేసే ఈ కార్యక్రమాన్ని నాయకులు, వీరమహిళలు, జనసైనికులు అందరూ పవిత్ర కార్యక్రమంగా భావించి నిర్ణయించిన గడువు వరకు నిబద్ధతతో సభ్యత్వాలన చేయించాలని కోరుతున్నానని విజ్ఞప్తి చేశారు. బాధల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకునే ప్రక్రియలో అందరూ పార్టీ అధ్యక్షుడు పవన్‌తో తోడు నడవాలని ఆశిస్తున్నానని నాగబాబు పేర్కొన్నారు.

# ఆడికృత్తిక మహోత్సవాల్ని ఘనంగా నిర్వహించాలి!

## 24 నుంచి శ్రీకారం, ఏర్పాట్లలో అధికారులు

**శ్రీకాళహస్తి,జూలై 22 ప్రభాతవార్త** ఈ నెల 18 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెప ధ్యంలో ఈ నెల 24 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తల మునకలై ఉన్నారు. ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలో అంకుర్పారణతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు కుమార స్వామితిప్పపై భక్తుల బాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి.



కుమారస్వామి కొండ ఫోటో ఇన్‌సెట్ ఇఓ మూర్తి

**సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వియస్ఎన్ మూర్తి అన్నారు. సోమవారం బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ నెల నెలా ఓ ఉత్సవంతో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళ కళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు. ఇక్కడి పాలన పారదర్శకంగా సాగాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనం తప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిపిన అధికారులు, సిబ్బంది అదే స్ఫూర్తితో బుధవారం నుంచి ప్రారంభమయ్యే ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని ఇఓ తన సిబ్బందికి ఆదేశించారు.

**ఉత్సవాలతో సందడి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి, జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞాన గిరిపై వెలసిన, చెంగల్వరాయ స్వామి, కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కాబట్టి ఇక్కడ వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాలని సోమవారం ఇఓ ఎన్‌వియస్ఎన్ మూర్తి ఇంజనీరింగ్ అధికారులు, తన సిబ్బందికి సూచించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వస్తారన్నారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సోదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్ళే వారని సిబ్బంది తెలిపారన్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నట్లు వివరించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు ఎలాంటి విమర్శలు, ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించారు. ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్, అగ్నిమాపక, విద్యుత్ అధికారులు సిబ్బందిని అభినందించారు. ఈ నెల 24 నుంచి ఆలయంలోనూ, 28 నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో పోలీసుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు.

తాను శివయ్య ఆశీర్వాదంతో ఇక్కడ బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన మొదటి ఉత్సవాలు ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్ని ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించటంతో మంచి పేరు వచ్చిందన్నారు.

అలాగే ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.

ఈ నెల 28న భరణి, 29న ఆడికృత్తిక, 30న రథోత్సవం, 31న కళ్యాణోత్సవం, ఆగష్టు 1న పార్వేట ఉత్సవం, 2న ధ్వజ అవరోహణం, 3న పల్లకీసేవ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వివరించారు.

# తిరుమల సమాచారం

## మొదలైన జీయర్ల చాతుర్మాస్య దీక్ష సంకల్పం



**తిరుమల, జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ సంప్రదాయకర్త రామానుజాచార్యుల పారం పర్యంలో చాతుర్మాసదీక్ష విశేషమైందని టిటిడి పెద్దజీయంగారు తెలిపారు. ఆషాడ శుద్ద ఏకాదశిన శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్ళి తిరిగి కార్తీక శుద్ద ఏకాదశిన మేల్కొంటారు. ఈ నాలుగునెలల కాలాన్ని చాతుర్మాస్యం అంటారన్నారు. చాతుర్మాస్య దీక్షలో భాగంగా తిరుమలలోని పెద్దజీయర్ స్వామి మఠంలో కలశస్థాపన, కలశపూజ, విశ్వక్సే నారాదన, మేధినపూజ, మృత్సం గ్రహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తరువాత పుట్టమన్ను సేకరించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. అక్కడ నుండి పెద్దజీయర్‌స్వామి మఠం వద్దనుండి చిన్న జీయంగారు, శిష్య బృందంతో కలసి మంగళ వాయిద్యాల నడుమ బయలుదేరి తొలుత వరాహస్వామిని, అక్కడ నుండి దేవదేవుని ఆల యంలోనికి చేరుకున్నారు. ఆలయ మహా ద్వారం వద్ద టిటిడి ఇఒ జె.శ్యామలరావు, .జెఇఒ వీరబ్రహ్మం అర్చకులు సంప్రదాయంగా స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనానంతరం పెద్దజీయర్‌కు మేల్‌ఛాట్‌వస్త్రాన్ని, చిన్న జీయర్‌కు నూలువస్త్రాన్ని బహుకరించారు. అలాగే టిటిడి ఇఒ,జెఇఒలను జీయంగార్లు శాలువతో సన్మానించారు. శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ ,కార్తీక పవిత్ర మాసాలలో ఆచార్య పురుషులు స్నాన, జప, హోమ, వ్రత దానాదులను నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, జీయంగార్లుపాల్గొన్నారు.

## శ్రీవారి సన్నిధిలో సుజయానిధితీర్థస్వామి



**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** చాతుర్మాసదీక్షలో భాగంగా సోమవారం ఉదయం ఆలయం వద్దకు ములబాగల్ శ్రీపాద రాజమఠం పీఠాధిపతి సుజయానిధితీర్థస్వామి శిష్యులతో కలసి చేరుకున్నారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు,జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ మంచి జరగాలని వేడుకున్నా

### - హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివ్‌ప్రతాప్‌శుక్ల

**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవవ్ం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని వేడున్నానని హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివ్‌ప్రతాప్‌శుక్ల తెలిపారు. స్వామివారి దయతో మా రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్ధించినట్లు చెప్పారు. సోమవారం ఉదయం ఆ రాష్ట్ర గవర్నర్ శుక్ల కుటుంబంతో కలసి తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.



# కేంద్ర బడ్జెట్‌పై వేతన జీవుల ఆశలు

**- కొవిడ్‌లో స్తంభింపచేసిన కరవు భత్యం బకాయిలను చెల్లించలేదు.. - నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలి - 8వ వేతన సంఘం ఏర్పాటుపై ప్రకటన చేస్తారనే ఆశలతో ఎదురుచూపు**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ (ఫైల్‌ఫోటో)

**గుంతకల్లు రైల్వే, జులై 22 ప్రభాతవార్త** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేడు ప్రవేశ పెట్టనున్న 2024-25 ఆర్థిక సంవత్సరపు పూర్తి స్థాయి బడ్జెట్‌పై వేతన జీవులు, ప్రజలు గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి, పెన్‌షన్లకు కోవిడ్-19 మహమ్మారిలో 2020 జనవరి నుంచి 2021 జూన్ వరకు స్తంభింపచేసిన మూడు విడుతల కరువు భత్యం బకాయిలను కేంద్రం ఇంత వరకు చెల్లించలేదు. ప్రస్తుతం మిత్ర పక్షాల సహకారంతో అధికారంలో ఏర్పాటు చేసిన ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, పె న్షనర్లకు స్తంభింపచేసిన ఏడాదిన్నర కరువు భత్యం బకాయిలను చెల్లించే విషయమై ప్రకటన కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. నూతన పెన్‌సన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించే విషయంలో ఎనిమిదవ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయడంతోపాటు, ఆదాయపు పన్ను పరిమితిని సీలింగ్ సైతం ఐదు లక్షల రూపాయలకు పెంచుతారనే ఆశలతో ఎదురు చూస్తున్నారు. అలాగే కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో రద్దు చేసిన విజయవాడ-బెంగుళూరు కంటోన్‌మెంట్-విజయవాడ, రాయచూరు-కాకినాడ-రాయచూరు, కాచిగూడ-గుంతకల్లు-కాచిగూడ, గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు రైలు సర్వీసులను, పునరుద్దరించాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే ఇప్పిటికే రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపింది. విజయవాడ-హుబ్బీ-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపూర్ వరకు పొడిగించినందున, రాష్ట్ర రాజధాని అమరావతికి తమతమ అవసరాలకై రాకపోకలు సాగించేందుకు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గుంతకల్లు-నర్సాపూర్‌ల మధ్య అదనంగా జనరల్, స్లీపర్, 3-ఎసి బోగీలను జతచేసి నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. తద్వారా వినియోగదారులతోపాటు రైల్వే శాఖకు ఆధాయం సమకూరుతుందని జోనల్ అధికారులు తెలిపారు.

## 'జనసేన' ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కు అభినందనల వెల్లువ

**-'శాసన మండలి' వరకు భారీ ర్యాలీతో ఘనస్వాగతం పలికిన అభిమానులు**

**అమరావతి, జూలై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జనసేన అధ్యక్షుని రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ సోమవారం ఉదయం 'మండలి' సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం పూర్తయిన తర్వాత శాసన మండలి చైర్మన్ మోషెన్‌రాజు హరిప్రసాద్‌తో మండలి చైర్మన్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శాసన మండలి చైర్మన్‌తో పాటు కార్యక్రమంలో పాలొనగన్న జనసేన నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోతనసవంలో హరిప్రసాద్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, పార్టీ నాయకులు చిల్లపల్లి శ్రీనివాస్, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేస్, వై.శ్రీనివాస్, చోడిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా హరిప్రసాద్ ఇంటి వద్ద నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వరకు, అక్కడి నుంచి శాసన మండలి వరకు భారీ కార్ల ర్యాలీ నిర్వహించారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. దారిపొడవునా పార్టీ శ్రేణుల పూలవర్షం కురిపించారు. ఉదయం 8.30 గంటలకు ఇంటివద్ద నుంచి బయలుదేరిన హరిప్రసాద్ పార్టీ కార్యాలయం వద్ద ఆగి పార్టీ జెండాకు నమస్కరించారు. అనంతరం శాసన మండలికి బయలుదేరివెళ్లారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు హరిప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. పార్టీ నేతలు వేగుళ్ల లీలాకృష్ణ, బండి రామకృష్ణఫ, మేడిశెట్టి సూర్యకిరణ్, అతికారి క్రిష్ణ, దాసరి సత్య నారాయణ, తాడశెట్టి నరేష్, బర్మాఫణిబాబు, గరికిపాటి శివశంకర్, బొలియాశెట్టి శ్రీకాంత్, నల్లగోపుల చలపతి, చందు పవన్, రావడ నాగు తదితరులున్నారు.

## మాదకద్రవ్యాలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ 1933

**విజయవాడ, జులై 22, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలు సరఫరాను నియంత్రించడంలో భాగంగా దీనిపై ఫిర్యాదుల స్వీకరణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మానస్ పేరిట టోల్‌ఫ్రీ నంబరు, ఈ మెయిల్, వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. మాదకద్రవ్యాల తయారీ, సరఫరా, కొనుగోలు, విక్రయాలు, నిల్వ, స్మగ్లింగ్ తదితర అంశాలపై వీటి ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయొచ్చు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల సాగుపై వివరాలు అందించవచ్చు. బాధితులు కౌన్సెలింగ్, రీహాబిలిటేషన్ కేంద్రాల సమాచారం పొందొచ్చు. ఈ కేంద్రం 24 గంటలూ పనిచేస్తుంది. ఫిర్యాదుదారులు, డ్రగ్స్ బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సాగయ్యే ప్రాంతాలను గుర్తించేందుకు వీలుగా 'మ్యాప్‌డ్రగ్స్' పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్, యాప్‌ను కేంద్రం రూపొందించింది. ఫిర్యాదు చేసే మార్గాలు, టోల్‌ఫ్రీ నంబరు:1933 ఉమాంగ్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చు. తనిఖీల్లో మాదకద్రవ్యాలను గుర్తించేందుకు రాష్ట్ర పోలీసు విభాగాలకు నార్కొటిక్స్ ప్రైమరీ టెస్టింగ్ కిట్లను తక్కువ ధరకు అందించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. డ్రగ్స్ వాసన పసిగట్టేలా జాగిలాల బృందాలను రాష్ట్రాల ం ఏర్పాటు చేసుకునేందుకు తోడ్పాటు ఇవ్వనుంది. ఇటీవల జరిగిన ఎన్‌సీవోఆర్‌డీ 7వ శిఖరస్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయించింది.

## తెలుగు రాష్ట్రాల్లో షార్ట్ డిస్టెన్స్ రూట్లలో మెమో రైళ్ల నిర్వహణకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్

**గుంతకల్లు రైల్వే, జులై 22 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ అధికంగా ఉండే తక్కువ దూరపు మార్గాలలో ప్రత్యేక మోమో రైలు సర్వీసులను నిర్వహించేందుకు రైల్వే బో ర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో యాద్గీర్-గుంతకల్లు-యాద్గీర్‌ల మధ్య తిరుపతి-ధర్మవరం-తిరుపతి(పాకాల మీదుగా), తిరుపతి-గుంతకల్లు-తిరుపతి (కడప మీదుగా) మెమో రైలు సర్వీసులను నడపాలని ఈ మేరకు నిర్ణయించింది. అలాగే హైదరాబాద్ డివిజన్‌లో నాందేడ్-నిజామాబాద్-నాందేడ్‌ల మధ్య , సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో వరంగల్లు-సికింద్రాబాద్-వరంగల్లుల మధ్య, సికింద్రాబాద్-బీదర్-సికింద్రాబాద్‌ల మధ్య, గుంటూరు డివిజన్ పరిధిలో గుంటూరు- ద్రోణాచలం-గుంటూరు సికింద్రాబాద్-గుంటూరు- విశాఖ పట్నం- సికింద్రాబాద్‌ల మధ్య విజయవాడ డివిజన్ పరిధిలో కాకినాడ- విశాఖపట్నం-కాకినాడ, రాజమండ్రి-విశాఖపట్నం-ం ాజమండ్రిల మధ్య, వీటితోపాటుగా నాందేడ్ డివిజన్‌లో నాందేడ్-నాగర్ సోల్-నాందేడ్, ముద్ఖేడ్-రోటెగాన్- ముద్ఖేడ్‌ల మధ్య కొత్తగా మెమో రైలు సర్వీసులను నడపాలని రైల్వే శాఖ ఈ మేరకు నిర్ణయంచినట్లు అధికార వర్గాల సమాచారం.

## భువనేశ్వర్‌లో ప్రారంభమైన జాతీయ సైన్స్ దినోత్సవం

**శ్రీహరికోట (తడ), జూలై 22 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కేంద్రప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న జాతీయ సైన్సు దినోత్సవం కార్యక్రమాలు సోమవారం ఘనంగా మొదలయ్యాయి. మొదటి రోజు ఒడిస్సాలోని భువనేశ్వర్‌లో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మొదలయ్యాయి. రెండురోజుల పాటు అక్కడ ఈ కార్యక్రమాలు జరుపుతున్నారు. ఇస్రో విజయాలకు సంబంధించిన ఎగ్జిబిషన్లు, మొబైల్ వాహనాల్లో రాకెట్ నమూనాలు, శాస్త్రవేత్తల ప్రసంగాలు, సెమినార్లు నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు 23న చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌లు జాబిల్లిపై వాలిన రోజును గుర్తుంచుకొని ఈ జాతీయ సైన్స్ దినోత్సవం అదేరోజు ప్రతి ఏటా ఉంటుందని ప్రధాని ప్రకటించారు. ఆ మేరకు మొదటి సంవత్సరం విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించడానికి ఇస్రో ప్రణాళిక సిద్ధం చేసింది.

భువనేశ్వర్‌లో జరిగిన కార్యక్రమంలో షార్‌కు సంబంధించి ఎల్‌ఎస్ఎస్ఎఫ్ జిఎం జె.దామోదరన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గుంటూరు, చెన్నై, తిరునల్వేలి, పాండిచ్చేరి, తిరుపతి, శ్రీహరికోటలలో కూడా ఈ కార్యక్రమాలు నిర్ణయించిన తేదీలలో జరుపుతారు. చివరి రోజు న్యూఢిల్లీలో భారీ ఎత్తున సంబరాలు నిర్వహించనున్నారు.

## కౌన్సిల్ చైర్మన్ కార్యాలయంలో నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం



శాసన పరిషత్తు నియమ నిబంధనల పుస్తకాలను నూతన ఎమ్మెల్సీలకు అందచేస్తున్న చైర్మన్

**సచివాలయం,జూలై 22,ప్రభాతవార్త :** ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీలుగా ఇటీవల ఎన్నికైన ఇద్దరు అభ్యర్థులు సోమవారం ప్రమాణ సీ ్వకారం చేశారు. సి. రామచంద్రయ్య, పిడుగు హరిప్రసాద్ లతో శాసన పరిషత్తు చైర్మన్ కొయ్యే మోషేనురాజు తన కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారికి అభినందనలు తెలుపుతూ, శాసన పరిషత్తు నియమ నిబంధనల పుస్తకాలను నూతన ఎమ్మెల్సీలకు చైర్మన్అందజేశారు. సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర కార్యక్రమం నిర్వహించగా శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధా, జాయింట్ సెక్రటరీ ఎం.విజయరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఎం కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో వికృత రాతలు రాస్తున్న ఖాతాపై పోలీసులకు ఫిర్యాదు - కేసు నమోదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న తెలుగు మహిళ నేతలు దాసరి ఉదయశ్రీ యాదవ్, తదితరులు

**అమరావతి, జూలై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** 'ఎక్స్' వేదికగా కొన్ని రోజులుగా ఒక ఖాతా నడుపుతున్న వ్యక్తి, సిఎం చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులపై వికృతంగా రాస్తూ వారి ఫొటోలు ప్రచురించి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారంటూ మనస్థాపం చెంది విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ యాదవ్ తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఎఫ్ఐఆర్‌గా కేసు నమోదు చేశారు. నిందితుడి ఆచూకీ కోసం గాలిస్తున్నామని తెలిపారు. కాగా తన పార్టీ అధినేత చంనరదబాబు ఆజ్ఞతో ఓర్పు, సహనం పాటిస్తూ చట్టాన్ని గౌరవిస్తూ న్యాయపరంగా ఈ ఉన్మాదులపై పోరాడాలని నిర్ణయించుకుని పోలీసులకు ఫిర్యాదు చేయటం జరిగిందని ఉదయశ్రీ వివరించారు.

## బిఐఎస్ నేతృత్వంలో నేషనల్ ఫ్లాగ్‌డే సెలబ్రేషన్స్

**విజయవాడ, జూలై 22, ప్రభాత'వార్త' :** నేషనల్ ఫ్లాగ్‌డే ను సోమవారం బిఐఎస్ నేతృత్వంలో దేశవ్యాప్తంగ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ తివారి మాట్లాడుతూ చారిత్రాత్మక జాతీయ జెండా నిర్దేశిత ప్రమాణాలను పాటించాలనా ్నరు. 1951లో జాతీయ జెండా ఆవిష్కరణ తరువాత ఐఎస్ 1-1968 కోసం ఐకానిక్ ఇండియన్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ దృష్టి సారించిందన్నారు. మన దేశ గౌరవనీయమైన జాతీయ చిహ్నం యొక్క సమగ్రత మరియు శ్రేష్ఠతనుకాపాడేందుకు బిఐఎస్ కట్టుబడి వుందన్నారు. ఢిల్లీ క్లాత్‌మిల్స్ చైర్మన్ భరత్‌రామ్ చైర్మన్‌గా, ప్రస్తుతం బిఐఎస్ గా వున్న భారతీయ ప్రమాణాల సంస్థ నేషనల్ ఫ్లాగ్ సెక్షనల్ కమిటీ ఈ ప్రమాణాన్ని చాలా సూక్ష్మంగా రూపొందించిందన్నారు. 15:1-1968 ఖచ్చితత్వం మరియు దృష్ట్యాంతాలతో వివిధ ఫ్లాగ్ భాగాల సాధారణ డిజైన్, నిర్మాణ వివరాలు, కొలతలు, మోటారు కార్లకోసం ఒకటి సహా తొమ్మిది పరిమాణాలను ప్రమాణీకరించిందన్నారు.

## ఎఎన్‌యు నూతన రెక్టార్‌గా ప్రొఫెసర్ రత్న షీలా మణి

**- రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ సింహాచలం - దూరవిద్య డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు - వర్సిటీలో పలు పాలనా పదవులు భర్తీచేసిన విసి ప్రొఫెసర్ గంగాధరరావు**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 22,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పాలనపరమైన పదవులను ఇన్‌చార్జీ వైస్ చాన ్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు సోమవారం భర్తీచేశారు. ఈ పదవులకు ఇన్‌చార్జ్ హోదాలో తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఆయా పదవుల్లో వీరు కొనసాగుతారని పేర్కొన్నారు. వీటిల్లో రెక్టార్‌గా ప్రొఫెసర్ కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ జి.సింహాచలం, దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, ఐక్యూఎసి కో-ఆరి ్డనేటర్ గా డాక్టర్ కృష్ణసత్య, పీజీ పరీక్షల కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎం.సుబ్బారావు, దూరవిద్య కేంద్రం పరీక్షలకు కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్‌గా డి.రామ చంద్రన్, రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ సుధాకర్, సిడిసి డీన్‌గా ప్రొఫెసర్ వి.రవికుమార్, బాబు జగ్జీవన్‌రామ్ చైర్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ రత్నాకర్, యుజిసి కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు, దూరవిద్య కేంద్రం స్టడీ సెంటర్ల కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ లింగరాజు లు నియమితులయ్యారు. పదవులు పొందిన అధికారులు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రొఫెసర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైఎస్సార్సీ రాష్ట్ర నేత నాగార్జున యాదవ్‌ను విచారించిన కుప్పం పోలీసులు

**- ఇటీవల సిఎం చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు.. 41ఎ నోటీసులు అందజేత!**

**కుప్పం, జూలై 22ప్రభాతవార్త** వైఎస్సార్సీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎపిఇడబ్ల్యుఐడి కార్పొరేషన్ ఛైర్మన్ నాగార్జున యాదవ్‌ను కుప్పం పోలీసులు అదుపులో తీసుకుని విచారించారు. ఇటీవల సిఎం చంద్రబాబునాయుడు , తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డిలపై నాగార్జున యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు గతంలో అలిపిరి సంఘటనలో బతికిపోయారని ఈసారి చంపేస్తామని ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్న విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో సిఎం చంద్రబాబుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన నాగార్జున యాదవ్‌పై రాష్ట్ర తెలుగుయువత నేత వరుణ్‌కుమార్ ఈనెల 10న కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేయగా కుప్పం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇటీవలే హైకోర్టు ఈ కేసు అంశం ఏమైందని కుప్పం పోలీసులను విచారించి తగు నివేదిక ఇవ్వాలని కోరింది. దీంతో బెంగళూరు వైపు నుంచి వస్తున్న నాగార్జున యాదవ్‌ను కుప్పం పోలీసులు అదుపులో తీసుకున్నారు.


पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक! punjab national bank ...the name you can BANK upon!

ZO: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-04, టెలి: 040-24475118, ఇ-మెయిల్: zohydsec@pnb.co.in

దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ జోనల్ ఆఫీస్ వద్ద దాని శాఖలు/కార్యాలయాల వద్ద AMC ద్వారా CCTV సిస్టమ్ యొక్క నిర్వహణ మరియు సరఫరా, స్థాపన, టెస్టింగ్, కమిషనింగ్ (SITC) కొరకు SIs యొక్క జాబితా కొరకు టెండర్.

పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్ జోనల్ ఆఫీస్ క్రింద శాఖలు/కార్యాలయాలలో ప్రస్తుతం వున్న మరియు కొత్త CCTV సిస్టమ్‌లు నెలకొల్పడానికి CCTV సిస్టమ్ యొక్క నిర్వహణ మరియు SITC కు SIs యొక్క జాబితాకొరకు అర్హులైన SIs నుండి సీల్డు దరఖాస్తులు కోరబడుతున్నవి. OEMలు మరియు వాటి CCTV ఉపకరణాలు ఇప్పటికే బ్యాంక్‌చే జాబితా చేయు అయినది (అనుబంధం VIIగా జతపరచబడినది) పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంచే ఇప్పటికే అధీకృత విక్రేత (SI) ఒరిజినల్ ఉపకరణాల ఉత్పత్తిదారుని యొక్క ఛానల్ భాగస్వాములు (ఇకనుండి OEMలుగా పిలువబడతారు) M/s. సమృద్ధి ఆటోమేషన్ ప్రైవేటు లిమిటెడ్ (Sparsh) మరియు M/s. ఆదిత్య ఇన్‌ఫోటెక్ లిమిటెడ్ (CP ప్లస్) వంటి సిస్టమ్స్ ఇంటిగ్రేటర్‌లు (SIs) ఇప్పటికే జాబితాలో చేర్చబడినారు. అర్హతా ప్రమాణం (అనుబంధం-I) నియమాలు మరియు నిబంధనలు (అనుబంధం-III) జాబితాలో చేర్చబడిన CCTV ఉపకరణ ఏరియాలు, ఎంపానెల్‌మెంట్ డాక్యుమెంట్‌లో పేర్కొనబడినవి. ఆసక్తిగల SIs వారి దరఖాస్తు నిర్దేశిత ఫారంపై, నిర్దేశించబడిన డాక్యుమెంట్‌లతో సహా డిప్యూటీ జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్ హైదరాబాద్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ -500004 వారికి 05.08.2024న సా.16.00గం. లేదా ముందు అందేటట్లుగా దాఖలు చేయవచ్చును. మా వెబ్‌సైట్ https://www.pnbindia.in నుండి టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

తేదీ: 23.07.2024, ప్రదేశం : హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్

వార్త

నీది కాదని తెలిసిన దాన్ని కూడా
నీదనుకోవడం నిజంగా నేరం.

-ఠాగూర్

# బొగ్గుగనుల ప్రైవేటీకరణ దేశానికి ప్రమాదకరం

**కోలిండియా పరిధిలో 260 బొగ్గుబావులను అమ్మేటందుకు చూస్తున్న మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక,ప్రజావ్యతిరేక చర్యలపై దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులు ఉద్యమించాలి.గతంలో సింగరేణి కార్మికులు దేశవ్యాప్తంగా బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాలపైఅనేక ఉద్యమాలను నిర్వహించి దేశవ్యాప్త బొగ్గుగని కార్మికులకు ఆదర్శంగా నిలిచారు. ఇది సింగరేణికి ఒక్కదానికి సంబం ధించిన సమస్యగా కాకుండా దేశవ్యాప్త సమస్యగా చూసి అందరిని ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోల్ ఇండియాలో ఉన్న మొత్తం గని కార్మికులను ఉద్యమంలో భాగస్వాములను చేయడం వల్ల తగిన పరిష్కారం లభించే అవకాశం ఉంది.**

**జె.సీతారామయ్య**

చావుతప్పి కండ్లు లొట్టబోయినట్లు ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం బొగ్గు గనుల అమ్మకాలకు నవ్విపోదురుగాక నా కేమిటి సిగ్గు అన్నట్టుగా ఎలాంటి శషభిషలు లేకుండా కొనసాగిస్తున్నది. మంత్రివర్గ విస్తరణలో తెలంగాణ రాష్ట్రం నుండి బొగ్గు గనుల శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కిషన్‌రెడ్డి వెనువెంటనే బొగ్గుగనుల వేలానికి ముహూర్తం పెట్టి ప్రకటనలు చేశారు. మొట్టమొదటి ప్రకటనలోనే సింగరేణికి చెందిన గనులను వేలం వేస్తామని ప్రకటనను మంత్రి వెల్లడించారు. మోడీ ప్రభుత్వం గత రెండుసార్లు అధికారంలో ఉన్నప్పుడు దేశ సంపదను, వనరులు, పరిశ్రమలను, అడవులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టింది. ఈసారి ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ ఇవ్వకుండా ఓడించినా తగిన గుణపాఠం తీసుకోనకుండా పనిలోపనిగా మిగిలిన దేశ సంపదలను సంపూర్ణంగా కార్పొరేట్లకు అప్పగించడమే లక్ష్యం తీసుకున్నట్లు అర్థం అవుతున్నది. దేశవ్యాప్తంగా 260 బొగ్గు గనులను మోడీ ప్రభుత్వం అమ్మకానికి సిద్ధం చేసింది. ఇందుకోసం 1952 నాటి బొగ్గుగనుల చట్టానికి సవరణ చేశారు. కార్పొరేట్లకు అప్పగించే గనులలో సింగరేణికి సంబంధించిన జేవిఆర్ ఓసి కోయగూడెం ఓసి (టేకులపల్లి) శ్రావణపల్లి (శరీరాంపూర్) కళ్యాణఖని( మంచిర్యాల్)లు ఉన్నాయి. కోయగూడెం ఓసిలో అరబిందో కంపెనీ ఇప్పటికే టెండర్లు వేయడం జరిగింది. సింగరేణికి చెందిన నాలుగు బొగ్గు బావులను మోడీ ప్రభుత్వం బలిపీఠంపై పెట్టిన దానికి వ్యతిరేకంగా సింగరేణి కార్మిక సంఘాలు ఆందోళనకు పూనుకున్నాయి. బొగ్గుగనుల అమ్మకానికి వ్యతిరేకంగా సింగరేణిగని కార్మిక సంఘాలకు మద్దతుగా కేంద్ర కార్మిక సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్‌ఎంఎస్‌టియు,టిఎన్‌టియుసి తదితర సంఘాలు నడుం బిగించాయి.సింగరేణి బావుల రక్షణ కోసం కార్మిక సంఘాల ఆందోళనకు సంఘీభావంగా రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, భూపాలపల్లి,పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ మొత్తం ఆరు జిల్లాలకు సింగరేణి విస్తరించి బొగ్గు తవ్వకాలు జరుపుతున్నారు. సింగరేణిలో సర్వే చేసిన ప్రకారం 11,395 మిలియన్ టన్నుల బొగ్గు ఉంది. 2023మార్చి నాటికి 1686.74 మిలియన్ టన్నుల బొగ్గును తీశారు. అంటే 135యేళ్లలో తీసిన బొగ్గు అతి స్వల్పం మాత్రమే. బొగ్గు సమృద్ధిగా ఉన్నందున మరో 804 ఏళ్ల ఇప్పటికే సర్వేచేసి ఉన్న బొగ్గును తీసుకోవచ్చు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు సంపదను కనుగొనడం తీసుకొనడానికి ఎన్ని శతాబ్దాలు పడుతుందో ఊహకు అందనిది. 134 యేళ్లలో సింగరేణిలో తీసిన బొగ్గు కేవలం 1686.74మిలియన్ టన్నులు మాత్రమే అంటే రానున్న ఎన్నో తరాలకు సరిపోయే బొగ్గు నిక్షేపాలు ఇప్పటికే సింగరేణి సంస్థచే సర్వేచేసి రెడీగా ఉంచబడింది. సింగరేణి బొగ్గును ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళ, హర్యానా, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, గోవా, ఛత్తీస్‌గఢ్, తదితర రాష్ట్రాలకు పంపిస్తున్నది. తెలంగాణతోపాటు ఒడిశాలో బొగ్గు ఉత్పత్తిని సింగరేణి సంస్థ తీస్తున్నది. సింగరేణి కార్మికుల కష్టార్జితంతో వచ్చిన



లాభాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు చెల్లిస్తున్నది. 2014 నుండి 2023 వరకు 23,446.19 కోట్లు రాష్ట్రప్రభుత్వానికి 26,207.59 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించారు. ఒడిశా ప్రభుత్వానికి మరో 12.54 కోట్లు మొత్తంగా 49,663.32 కోట్లు పన్నులు చెల్లించారు. ఒక ప్రభుత్వరంగ సంస్థగా ఉన్న సింగరేణి సంస్థను ఆదుకొనకపోవడమే కాకుండా దాని నుండి ఇంత పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్‌సంస్థలకు అనేక రాయితీలు కల్పించి ఆదుకుంటున్నారు. తమ సంస్థలపై సవతితల్లి ప్రేమను చూపిస్తున్నారు. ఇదే విధంగా దేశవ్యాప్తంగా కోల్ ఇండియా ఆధీనంలో ఉన్న బొగ్గుఉత్పత్తి సంస్థలన్నింటిలో అనేక వందల బిలియన్ టన్నుల బొగ్గును కనుగొని ఉన్నారు. 2021 జనవరి నాటికి కోల్ ఇండియా పరిధిలో 666మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి నిలువ ఉంచారు. దేశ అవసరాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తి చేయడంలో కోల్ ఇండియా లక్ష్యం సాధించి విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తున్నారు. అంతేకాకుండా మిగులు బొగ్గును ఉత్పత్తి చేసి దేశానికి కోల్ ఇండియా సమర్థవంతమైన పాత్రను పోషిస్తున్నది. మోడీ ప్రభుత్వం దేశంలో అత్యంత విలువైన ఖనిజసంపదగా ఉన్న బొగ్గురంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్ముకునేందుకు సిద్ధపడింది. కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టడం ద్వారా దేశ ప్రయోజనాలు ప్రజల ప్రయోజనాలు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. దేశానికి, ప్రజలకు నష్టంచేసే ఏ నిర్ణయం అయినా దేశద్రోహం, ప్రజాద్రోహం అవుతుంది. సింగరేణి వందల కోట్లరూపాయలు ఖర్చు చేసి బొగ్గును కనుగొన్న ప్రాంతంలో ఈ రోజున ఒక్కపైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు సిద్ధపడింది. గత 30 ఏళ్లుగా వరుసగా లాభాలను సాధించి అందులో నుండి కార్మికులకు బోనసును ఇస్తున్న సింగరేణికి కొత్తబావులు తీసుకునే అవకాశం లేకుండా చేయడమేకాకుండా ఈ ప్రాంతంలోని నాలుగు బొగ్గు బావులను అమ్మకానికి పెట్టడం టెండర్లలో సింగరేణికూడా పాల్గొనాలని నిర్ణయించడం అత్యంత దుర్మార్గమైనది. సింగరేణి ప్రాంతంలో సింగరేణి డబ్బులతో సర్వే చేసి అభివృద్ధి చేసిన బొగ్గుగనులు తవ్వకానికి అనుమతి లేకుండా ప్రైవేట్ వాళ్లతో సమానంగా టెండర్లలో పాల్గొనడం అన్యాయమైనది. గతంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉండగా తాడిచర్ల, పునుకుడ చేలక, పెనుగడప తదితర ఏడు బొగ్గుబ్లాక్‌లను క్యాప్టివ్ మైన్స్ పేరుతో ప్రైవేటీకరణ చేయడానికి నిర్ణయం తీసుకున్నప్పుడు సింగరేణి గనికార్మికులు పెద్దఎత్తున ఆందోళన చేసి వెనక్కినెట్టారు. 2001లో కోయగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 17 రోజుల పాటు కార్మిక సంఘాలు రాజకీయపార్టీలు ఐక్యంగా సమ్మె పోరాటం చేశారు. నేడు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి మరింత దూకుడుగా ప్రైవేట్ శక్తులకు దాసోహం చేస్తున్నది.మోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా సింగరేణికి చెందిన నాలుగు బొగ్గుబ్లాక్‌లతోపాటు దేశంలో 260బొగ్గు బావులను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకున్నది.కోలిండియా పరిధిలో 260 బొగ్గుబావులను అమ్మేటందుకు చూస్తున్న మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక,ప్రజావ్యతిరేక చర్యలపై దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులు ఉద్యమించాలి.గతంలో సింగరేణి కార్మికులు దేశవ్యాప్తంగా బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాలపైఅనేక ఉద్యమాలను నిర్వహించి దేశవ్యాప్త బొగ్గుగని కార్మికులకు ఆదర్శంగా నిలిచారు. ఇది సింగరేణికి ఒక్కదానికి సంబంధించిన సమస్యగా కాకుండా దేశవ్యాప్త సమస్యగా చూసి అందరిని ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోల్ ఇండియాలో ఉన్న మొత్తం గని కార్మికులను ఉద్యమంలో భాగస్వాములను చేయడం వల్ల తగిన పరిష్కారం లభించే అవకాశం ఉంది. ●

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయెద్దు

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలక పెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చేసరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ గ్రామీణవ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానికసంస్థల ప్రతినిధులకుఅప్పగించేందుకు పాలక పెద్దలకు మనసురావడం లేదు. అంతేకాదు స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు నిబంధనలకు విరుద్ధంగా దారిమళ్లించేందుకు కూడా వెనుకాడడం లేదు. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు పదేపదే వల్లిస్తూనే ఉన్నారు.కానీక్షేత్రస్థాయిలో వాస్తవంగా చూస్తే గ్రామ సర్పంచులకు ఒకవ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూవస్తున్నారు. ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాముఖ్యత నేడు కానరావడం లేదనేది కాదనలేని వాస్తవం. అధికారం లేని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. అందుకు వీరూ వారూ అనేకంటే అధికారంలో ఎవరున్నా పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని చెప్పకతప్పదు. విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు,వనరక్షణ సమితులంటూ రకరకాల కమిటీలు పెట్టి సర్పంచులను పక్కకుపెట్టారు.వారి ప్రమేయం లేకుండానే, వారికి తెలియకుండానే ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక రకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు.ఆంధ్రప్రదేశ్‌లోఅయితే పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచుల పదవులను నామమాత్రం చేశారు. ఇలాంటి చర్యలతో గతంలోఉన్న ప్రాధాన్యత కూడా లేకుండాపోయింది. నేతల వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలని నూతనోత్సాహంతో విద్యావంతులైన యువతీయువకులెందరో ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో వ్యయప్రయాసలకులోనై సర్పంచులుగా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలు త్రికరణశుద్ధిగా పూర్తి చేసేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలలో తాము ఏమి చేయలేమనే విషయం అర్థం కావడానికి వారికి చాలా కాలమే పట్టింది. అయితే గ్రామ ప్రజలకు తాము చేసిన వాగ్దానాలను పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి ఇటు తెలంగాణలోనూ,అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ కొన్ని పనులు పూర్తిచేశారు. అయితే ఎంతకూ ఆ బిల్లులు రాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరిగితిరిగి, ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి, మరొకపక్క గ్రామ ప్రజలముందు తలవంచుకోలేక డజన్ మందికిపైగా తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెందరో పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంతైనా మెరుగుపడుతుందని ఆశించారు.ఇటీవల తెలంగాణలో వారిపదవీకాలం ముగిసిపోయింది. వారంతా మాజీలైపోయారు. ప్రత్యేక అధికారులను నియమించారు.ఆదేశాలు ఇచ్చి హుటాహుటిన వారి వద్ద నుండి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. చేసిన అప్పులు మాత్రం అలానే ఉన్నాయి. బిల్లులు వస్తాయో రావో తెలియదు.వస్తే ఎప్పుడు వస్తాయో చెప్పేవారులేరు. అంతా అగమ్యగోచరంగా ఉంది. ఒకనాడు పంచాయతీ రాజ్ వ్యవస్థలో సర్పంచులంటే ఎంతో గౌరవమర్యాదలు ఉండేవి. వారికి తెలియకుండా గ్రామాభివృద్ధికార్యక్రమాలు, లబ్ధిదారుల ఎంపిక జరగకపోయేవి. గ్రామాభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్లోనూ వారిభాగస్వామ్యం ఉండేది. భారతదేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు గ్రామాలు, గ్రామ వ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి.అప్పుడు కూడా గ్రామ సభలు ఉండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకుఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీనకాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒకప్రతిపత్తి కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అనేది ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన నిధులు, విధులు,అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు.1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు, చేర్పులు చేశారు. ఎన్ని మార్పులు, చేర్పులు చేసినా స్థానికసంస్థల ప్రతినిధులకు అధికారాలు ఇవ్వాలనిస్పష్టంగా పేర్కొన్నా పాలకపెద్దలకు మాత్రం మనసు ఒప్పడం లేదు. రానురాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు ఏర్పరిచారు.పంచాయతీరాజ్ వ్యవస్థలో గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్నోమార్పులు,చేర్పులు చోటుచేసుకున్నా ఎన్నిప్రభుత్వాలు మారినా వికేంద్రీకరణలో మాత్రం ఆదినుంచి అధికారంలో ఉన్న పెద్దలు జాగ్రత్తపడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం.రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని, కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వకపోవడం అత్యంత బాధాకరం.ఇప్పటికైనా ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు పంచాయితీలను నిర్వీర్యం చేయడం ఏ కోణంలో చూసినా సమంజసంకాదు.

ఎన్నో కష్ట నష్టాలు అనుభవించిన తరువాత కానీ మనిషికి వినయం, వివేకం రాదు.



ఫ్రాంక్లిన్

పొగడ్త చాలా అద్భుతమైనది. ఇతరులలో ఉన్న గొప్ప నాకు కూడా అన్వయిస్తుందన్న భావనను కలిగిస్తుంది.



రామకృష్ణ పరమహంస

# ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ పనుల భారం తగ్గించాలి

**వాసిలి సురేష్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బోధనేతర పనులకే అధిక సమయాన్ని కేటాయించవలసి వస్తోంది.అదికూడా అధికంగా ఆన్ లైన్ పనులూ,యాప్స్‌లో సమాచారం అందించడానికి, ఫేషియల్ అటెండెన్స్, మిడ్ డే మీల్ ఫొటోస్, టాయిలెట్స్ ఫొటోస్, స్టూడెంట్స్ ఆన్‌లైన్ అటెండెన్స్, స్టూడెంట్ కిట్స్, యుడైస్‌లో సమాచారం అందించడానికి, ఎగ్జామ్స్ రిజల్ట్స్ ఆన్‌లైన్‌లో ఉంచడం, ఆయాల అటెండెన్స్, వాచ్‌మెన్ అటెండెన్స్, చిక్కిల ఇండెంట్, ఎగ్స్ ఇండెంట్, రాగిపిండి, బెల్లం పౌడర్ ఇండెంట్,వాటి రిసిప్ట్స్ ఆన్‌లైన్‌లో పొందుపరచడం, ఇలా చాలా పనులు ఇంటర్నెట్‌తో ముడిపెట్టి ఆన్‌లైన్ పనులు స్కూలుకువెళ్లినప్పటి నుంచి స్కూలుపూర్తయ్యేవరకు ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. నిజానికి విద్యార్థులకు పాఠ్యాంశాలబోధనే ఉపాధ్యాయుల ప్రధానమైన పని. ఉపాధ్యాయులు విద్యార్థులను బాగా చదివేలా చేయడం, వారిచే క్లాస్ వర్క్, హోమ్‌వర్క్ పూర్తి చేశారా లేదా అనిగమనిస్తూ సరైన మార్గనిర్దేశనం చేస్తూ విద్యార్థుల ప్రగతి కొరకు కృషి చేయాలి. అదేవిధంగా పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలాచర్యలు తీసుకోవడం, విద్యార్థుల విద్యాపరమైన అంశాలను పరిశీలించడం ఉపాధ్యాయుల ప్రధాన మైన బాధ్యతలు. ఇటీవలి కాలంలో గతమూడు నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులపై నిరంతరం మానిటరింగ్ పేరుతో క్రమేపీ ఆన్‌లైన్ పనులూ ప్రభుత్వం పెంచేసింది. ఇలా ఒక దాని తర్వాత మరొకటి అంటూ గత ప్రభుత్వం ఉపాధ్యాయుల మీద అనేక బోధనేతర పనుల భారం పెట్టింది. విద్యాహక్కు చట్టం ప్రకారం బోధనేతర పనులకు ఉపాధ్యాయులను వినియోగించకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ దాన్ని కూడా పట్టించుకోలేదు. ఉదయం నుంచి విద్యార్థుల ఆన్‌లైన్ హాజరు, మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల వివరాలు, మరుగుదొడ్ల ఫొటోలు, భోజనం చిత్రాలు కోడి గుడ్లు, చిక్కీల నిల్వల నిర్వహణ,స్టూడెంట్ కిట్ లబ్ధిదారుల వివరాల నమోదు 'నాడు-నేడు' పనులు లాంటి అనేక పనులను ఉపాధ్యాయులకు కేటాయించింది. వీటిని తొలగించమని ఉపాధ్యాయులు బోధనపై దృష్టిపెట్టేలా అవకాశం కల్పించాలని గతంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వమైనా బోధనేతర పనులను తగ్గించాలని, ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే వినియోగించాలని కోరుతున్నారు. రోజూవారీ ఆన్‌లైన్ పనులు పెరుగుతున్నాయి. పాఠశాలల్లో చేపట్టిన నాడు- నేడు పర్యవేక్షణ పనులను ప్రధానోపాధ్యాయులకు అప్ప గించారు. మెటీరియల్ కొనుగోలు చేయడం, బిల్లులు అప్లోడ్‌తోపాటు నిర్మాణ పనులను దగ్గరుండి చేయిస్తున్నారు. వీటిని తొలగించాలని ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు. పాఠశాలల్లో నిర్వహించే పార్మెటివ్, సమ్మెటివ్ పరీక్షల మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, యూడైస్ ప్లస్లో విద్యార్థుల వివరాల నమోదు ఉపాధ్యాయులే చేస్తున్నారు. విద్యాకానుక కిట్, షూస్,యూనిఫాం, పాఠ్యపుస్తకాలు మండల కేంద్రం నుంచి స్కూల్ వరకూ తీసుకొచ్చే పనులు కూడా ఉపాధ్యాయుల మీద పడింది. విద్యాకానుక కిట్లు పంపిణీ చేసిన తర్వాతలబ్ధిదారుల వేలిముద్రలు తీసుకునే పనినీ ఉపాధ్యాయులే చేస్తున్నారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఈ పనులకే ఎక్కువ సమయంపోతుంది.పాఠాలు చెప్పడం తగ్గిపోతోంది. చాలా చోట్ల సిగ్నల్ సరిగా లేకపోవడం, ఇంటర్నెట్ పనిచేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందిపడుతున్నారు.దీంతోఅధిక సమయం వృధా అవుతుంది. ప్రభుత్వం డివైసెస్ సరఫరా చేయకుండానే ఉపాధ్యాయులచే ఆన్‌లైన్ పనులు చేయిస్తున్నారు. స్కూల్‌లో అధికసమయం ఆన్‌లైన్ పనుల కొరకే సరిపోతున్నది.ఉపాధ్యాయులు బోధనపై సమయాన్ని సద్వినియోగం చేయాలంటే ఈఆన్‌లైన్‌పనులూ తగ్గించాలి.స్కూళ్లలో ఆన్‌లైన్ పనులుచేయడానికి బోధనేతర సిబ్బందిని కేటాయించాలి.ప్రభుత్వం ఉపాధ్యాయులమీద పనిఒత్తిడి తగ్గించడానికి ప్రత్యామ్నాయ మార్గాలనుఅన్వేషించాలి.గ్రామ,వార్డు సచివాలయం ఉద్యోగులను ఉపయోగించుకోవాలి. ●



## ప్రజావాక్కు

### శుభ్రత పాటించాలి

అన్నా క్యాంటీన్లలో భోజనాలకు, టిఫిన్లకు స్టీల్ ప్లేట్స్ వాడులవలన అనేక ఇబ్బందులు ఉన్నాయి. అనేక అంటువ్యాధులు ప్రబలుతున్న సందర్భాలు ఉన్నాయి. అన్నా క్యాంటీన్లలో క్యాటరింగ్ ప్లేట్స్ అందుబాటులోనికి తీసుకురావాలి.ఒక ప్లేట్ ఇచ్చిన తరువాత చిల్లరసమస్య తీర్చేందుకు ప్లేట్స్ ఇచ్చేవారు అన్నా క్యాంటీన్ల ప్లాస్టిక్ టోకెన్ మరొక ప్లేట్‌కొరకు అందచేయాలి. ఈ టోకెన్‌లలో క్యాంటీన్ల వివరాలుముద్రించాలి. టోకెన్ ఏక్యాంటీన్‌లో అయినా ఇచ్చి ప్లేట్ వినియోగదారులు తీసుకోవచ్చు. ప్రతి క్యాంటీన్లలో డ్వాక్రామహిళలకుప్లేట్స్ విక్రయించే బాధ్యతలను అప్పగించి ప్రత్యేక ఉపాధి చూపించవచ్చు. దీనివల్ల స్టీల్‌ప్లేట్స్ క్లీనింగ్‌కు వాడే నీరు ఆదాఅవుతుంది.ఈ ప్రాజెక్టును పరిశీలించి అనుమతులు ఇవ్వాలి.

-అళహరి వెంకటేష్, నెల్లూరు

### అసత్య ఆరోపణలు తగదు!

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చిన ముప్పై అయిదు రోజుల్లో ముప్పైఆరు రాజకీయ హత్యలు జరిగాయన్న పులివెందుల శాసనసభ్యులు జగన్మోహన్ రెడ్డి ఆరోపణల్లో నిజం లేదు. శాంతి భద్రతలు లేవంటూ గవర్నర్‌కు ఫిర్యాదుచేయడం,ఢిల్లీలో ధర్నాచేస్తాననడం హాస్యాస్పదంగాఉంది. హోంమంత్రి ఇచ్చిన సమాచారం మేరకు నాలుగు హత్యలుజరిగితే అందులో మూడు వైకాపా మద్దతుదారులు చేసినవే. ఆయనవాదనలో నిజాయితీ, బలం ఉంటే శాసనసభకు వచ్చి వాస్తవాలతో ప్రభుత్వాన్ని నిలదీయాలి. శాసనసభే సరైన వేదిక. ప్రజలు ఎన్నుకున్నది శాసనసభలో తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికే.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆటోల్లో జేబుదొంగలు

ఉభయ రాష్ట్రాల్లోని కొన్ని ప్రముఖ నగరాల్లో ఆటోలో కనీసం ఎనిమిది మంది ప్రయాణికులను తీసుకెళ్తున్నారు. దీనివల్ల వాటిల్లే ప్రమాదాలు అందరికీ విదితమే. ఇదికాక మధ్యలో కొందరు జేబుదొంగలు, మహిళలు కూడా చేరి పక్కవారి బ్యాగుల్లోని ధనాన్ని దొంగలించి సులువుగా మధ్యలో ఎక్కడో దిగిపోతున్నారు. ఆటో ఓనర్ పేరు, డ్రైవర్ పేరు, ఆటోనంబర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### దిగజారుతున్న భద్రతా ప్రమాణాలు

ఈ మధ్యకాలంలో అనేక పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి. మృతదేహాలను పోస్టుమార్టంకి తరలించడం,క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు పంపిచండం, మృతుల కుటుంబాలకు నష్టపరిహార ప్రకటించడంతో తమ బాధ్యత తీరిపోయిందని ప్రభుత్వాలు భావించినంతకాలం ఇటువంటి దురదృష్టకర ఘటనలు జరుగుతూనే ఉంటాయి. కార్మికులకు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యాలు ప్రమాదంజరిగాక, మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకోవడానికి కూడా ముందుకు రావడంలేదు. పరిశ్రమల్లో విధులకు వెళ్లిన కార్మికులు క్షేమంగా ఇల్లు చేరడం కష్టంగా మారింది. ముఖ్యంగా పలురసాయన పరిశ్రమల్లో కనీస రక్షణ చర్యలు లేకపోవడం. నైపుణ్యం గల కార్మికులు లేకపోవడం అధికప్రమాదాలకుకారణంగా చెప్పొచ్చు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బ్లూస్క్రీన్ కలకల

మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య ప్రపంచాన్ని కొన్ని గంటలపాటు చిగురుటాకులా వణికేలా చేసింది. అంతర్జాతీయవిమానయాన,బ్యాంకింగ్‌సేవలు,రైల్వేలు, ఆస్పత్రులపై ఈ ప్రభావంపడింది. ఏమి జరుగుతుందో తెలియక కంప్యూటర్,లాప్‌టాప్ వినియోగించేవారు ఆందోళనచెందారు. కంప్యూటర్ ఉపయోగిస్తున్నవారు ఒక్కసారిగా స్క్రీన్‌పై బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ సందేశం కనిపించడం, కంప్యూటర్ దానికదే రీస్టార్ట్ కావడం, షట్‌డౌన్ కావడం జరగడంతో భయాందోళన చెందారు. ఇదిహ్యాకర్స్ పనేమో అన్నట్లు పలువురు సాంకేతిక నిపుణులను సంప్రదించడం జరిగింది. విండోస్‌లో సాంకేతిక సమస్య కారణంగా ఇలా జరిగిందని మైక్రోసాఫ్ట్ ప్రకటించడంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

### పార్కింగ్‌లతో సమస్యలు


హైదరాబాద్ సిటీలో పాదచారులు నడిచే రోడ్లు కనుమరుగైపోయాయి. ఎక్కడ చూసినా చిన్న చిన్న అంగుళ్ల పేవమెంట్స్‌ని కబ్జా చేస్తే పెద్దపెద్ద మాల్స్ షాపింగ్ కాంప్లెక్సులు చక్కగా రోడ్డుమీదే పార్కింగులు పెట్టేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ యూటర్న్ కల్చర్ ఎక్కువయ్యాక దూరం పోలేక వాహనదారులు రాంగ్‌వేలో వచ్చి పాదచారులకు మరింత సమస్య అవుతోంది. ఇక ట్రాఫిక్ పోలీసు వారు ఎప్పుడో కానీ కనపడరు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

# రుణమాఫీతో రైతన్న ఇంట సంబురాలు

**బోరెడ్డి అయోధ్యరెడ్డి**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయాన్ని ప్రకటించింది. ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని ప్రకటించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఇటీవల పార్లమెంట్ ఎన్నికలలో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ అంశాన్ని ప్రచారం చేశారు. ఆగస్టు 15వ తేదీలోపు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఘంటాపథంగా ప్రకటించారు. దీనిని ఓర్చుకోలేక కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ చేస్తే తన పదవికి రాజీనామాచేస్తానని హరీష్‌రావు సవాల్ విసిరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ చేస్తామని రాజీనామాతో రెడీగా ఉండాలని ముఖ్యమంత్రి ప్రతిసవాల్ విసరడంతో రాష్ట్రంలో ఈ అంశం రాజకీయ సవాళ్ల ప్రతిసవాళ్లకు వేదికైంది. కాంగ్రెస్‌పార్టీ అలవిగాని, అమలు చేయలేని మితిమీరిన వాగ్దానాలు చేశారని బిజెపి, బిఆర్‌ఎస్‌లు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశాయి. ఈ 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయడం అసాధ్యమని ప్రకటించాయి. రుణమాఫీకి డబ్బులెక్కడి నుంచి తెస్తారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో అన్నింటికన్నా పెద్దది రుణమాఫీ అంశమే. ఇదే ప్రజలను ప్రముఖంగా ఆకర్షించింది. ఎన్ని కష్టాలెదురైనా, ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఇచ్చిన మాటపై నిలబడి రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి ముందడుగు వేశారు. అన్నం పెట్టేరైతన్నను ఆదుకోకపోతే తాను పదవిలో ఉండటం అనవసరమని ముఖ్యమంత్రి తలపోశారు. ప్రభుత్వానికి ఉన్న వనరులను, మార్గాలను సమీకరించి అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే రైతులకు రూ.31వేల కోట్లు రుణమాఫీ చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశంగా ప్రజలంతా భావిస్తున్నారు. 2008 సంవత్సరంలో మన్మోహన్‌సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో మూడు కోట్ల మంది చిన్న రైతులకు రూ.65వేల కోట్లు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2019లో మహారాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిభా ఫూలే శేట్‌కార్ ఖర్జ్ యోజనపేరుతో రూ.2 లక్షలవరకు రైతు రుణమాఫీ చేసింది. ఇందుకోసమై రూ.20వేల కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. 2014లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు రూ.51వేల వరకు రుణమాఫీ చేసింది. మహారాష్ట్రతో పోలిస్తే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ చాలా తక్కువ. అయినప్పటికీ మహారాష్ట్ర కన్నా 11వేల కోట్లు ఎక్కువగా మన రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలిచింది. రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకున్నది. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఆగస్టు 15 కన్నా నెల ముందుగానే రైతు ఖాతాల్లో జులై 18వ తేదీన మొదటి విడతగా 11.5 లక్షల మంది రైతు బ్యాంకుఖాతాల్లో రూ. 6800 కోట్లు జమ చేస్తున్నది. ఇది లక్ష రూపాయల వరకు రుణం ఉన్న రైతులకు వర్తిస్తుంది. ఆతర్వాత రెండు విడతలుగా మిగతా వారికి సైతం



రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అధికారంలో ఉన్నవారు ప్రజాధనానికి కాపలాగా ఉండాలి. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడాలి. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైనవారు, నిజమైన రైతులు, అల్పాదాయ వర్గాల వారికి రుణమాఫీ చేయాలని భావించింది. అదే గత ప్రభుత్వం ధనవంతులు, రాజకీయ నాయకులు, వందల ఎకరాలు ఉన్నవారికి విచ్చలవిడిగా పప్పుబెల్లాలు మాదిరిగా విలువైన ప్రజాధనాన్ని పంచిపెట్టి దుర్వినియోగం చేసింది. దీనితో వేలకోట్ల డబ్బు అనర్హుల చేతుల్లోకి వెళ్లింది.అందుకే ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపైసాను అర్హులైన పేదలకే పంచి సద్వినియోగం చేయాలని నిర్ణయించింది.అందుకేమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, మేయర్లు, జిల్లాపరిషత్ ఛైర్మన్లు, సివిల్ సర్వీసెస్‌లో ఉన్న వారికి రుణమాఫీ వర్తింపచేయవద్దని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారు. భూమి పాసుబుక్‌పై రుణం ఉన్న ప్రతికుటుంబానికి రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ వర్తిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేస్తామని కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లుగా ఆయన స్పష్టంచేశారు. రేషన్ కార్డు నిబంధనపై ప్రతిపక్షాలు రైతులలో అనవసర భయాందోళన రేకెత్తించాలని చూశాయి. రేషన్‌కార్డు లేని రైతులకు రుణమాఫీ వర్తించదంటూ ప్రచారం చేశాయి. ముఖ్యమంత్రి ప్రకటనతో ఈ అనుమానానికి తెరపడింది. రేషన్‌కార్డులు లేని 6.30 లక్షల మందికి రుణాలున్నాయని, వారికి రుణమాఫీ వర్తిస్తుందని రేషన్‌కార్డు లేనంతమాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వమని ముఖ్యమంత్రి రైతులకు భరోసా ఇచ్చారు.కెసిఆర్ నాలుగున్నరేళ్ల రుణమాఫీ ఆలస్యం చేయడంతో రూ.లక్షకు 60వేలరూపాయలు రైతునెత్తిపై మిత్తి పడింది. రైతు రూ.60 వేలు రుణం తీసుకుంటే యేటా రెన్యువల్ చేసుకొని రైతులకు మిత్తితోకలిపి రూ.లక్షన్నర భారం పడింది. పంట రుణాలను యేడాదిలోపు చెల్లిస్తే నాలుగుశాతం వడ్డీ పడుతుంది. చెల్లించకపోతే ఈ వడ్డీ 14 శాతానికి పెరిగిపోతుంది. ప్రతి ఆరునెలలకు వడ్డీని లెక్కించడంతో, రైతులకు రుణం తలకు మించినభారంగా మారిపోయింది.ఒకవేళ కెసిఆర్ రూ. లక్ష మాఫీ చేశారంటే దానిలో రూ.60 వేలు బ్యాంకులకు వడ్డీ కింద పోతుండగా రైతు చేతికి వచ్చింది కేవలం రూ.40వేలు మాత్రమే. పేరుకు రూ.లక్ష రుణమాఫీ చెప్పినప్పటికీ రైతుకు దక్కింది రూ.40వేలు మాత్రమే. ఈ రుణమాఫీ కారణంగా బ్యాంకులకు అధికంగా లబ్ధి చేకూరింది తప్ప రైతులకు దక్కింది ఎంత? దీనిని కెసిఆర్ సమాధానం చెప్పాలి. 2023 జూన్ నాటికి తెలంగాణ రైతులఅప్పు రూ.1,12,492 కోట్లుగా ఉన్నదని కేంద్ర ఆర్థికశాఖసహాయ మంత్రి రాజ్యసభలో చెప్పారు. తెలంగాణ రైతులపై తలసరి అప్పు రూ.1,52,665గా ఉన్నట్లు ఆయన తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులపై వడ్డీభారం పడకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నది. గతంలో 2018లో అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ యేడాదికి రూ.25వేల చొప్పున నాలుగేళ్లపాటు రుణమాఫీ చేయడంతో రైతులు బ్యాంకులవద్ద డిఫాల్టర్లుగా మారారు.దీనితో రైతులకు కొత్తగా అప్పు పుట్టక నానాఅవస్థలు పడ్డారు.ఈ బాధలు తప్పించడానికి రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేయడానికి ఎంత కష్టమైన ఆర్థిక వనరులను సమకూర్చుకుని ప్రభుత్వం ఒకేవిడత రుణమాఫీచేసింది. తాము నమ్మిఓట్లువేసిన ప్రభుత్వం తమఆశలను నెరవేర్చిందని,ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదని రేవంతన్న రైతు బాంధవుడిగామారాడని రైతులుపండుగ చేసుకుంటున్నారు. ●

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అధ్యక్ష ఎన్నిక బరిలోకి కమలా హ్యారిస్!

## బైడెన్ విరమణతో డెమోక్రాట్ల మద్దతు ఆమెకే!



వాషింగ్టన్,జులై 22: అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసునుంచి డెమొక్రాట్ అభ్యర్థిగా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ వైదొలగడంతోపాటు ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అభ్యర్థిత్వానికి మద్దతు పలకడంతో ఇపుడు డెమోక్రాట్ల కళ్లీన్నీ కమలాపైనే పడ్డాయి. కొత్త అధ్యక్ష నామినీగా అమె పేరు అమెరికా రాజకీయాల్లో ఇపుడు జోరుగా వినిపిస్తోంది. ఎన్నికలకు ఇంకా 109 రోజులున్నప్పటికీ కమలా తన అభ్యర్థిత్వం కోసం చివరి నిమిషం వరకూ కృషి చేస్తానని డెమొక్రాట్ల జాతీయ సదస్సులో తనపేరు ఖరారుచేస్తారన్న ధీమాతో ఉన్నారు. బైడెన్ నిర్ణయం వెలువడిన వెంటనే డెమొక్రాట్‌పార్టీనేతలు అత్యవసరంగా భేటీ అయి ప్రస్తుత కఠిన ఎన్నికల్లో ఎవరైతే గెలుపుసాధిస్తారన్న అంశంపై విస్తృత చర్చలు జరిపారు. అయితే అందరినోటా కమలా హ్యారిస పేరే వచ్చింది. ప్రస్తుతం అమెరికన్లలో పునరుత్పాదక స్వేచ్ఛ, తుపాకీ హింస కట్టడి, వాతావరణ పరిరక్షణ, న్యాయవ్యవస్థ ప్రక్షాళన, ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం వంటివి కీలకం అని ప్రభుత్వ డెమొక్రటిక్ కమిటీస్ అధ్యక్షుడు కెన్ మార్టిన్ అన్నారు. ప్రస్తుతం వీటిని గాడిలో పెట్టే సామర్థ్యం ఒక్క కమలా హ్యారిస్‌కే ఉన్నందున ఆమెకే అభ్యర్థిత్వం దక్కే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే మాజీఅధ్యక్షుడు బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్‌లు ఆమెకు మద్దతుప్రకటించడంతో మరింతగా డెమొక్రాట్ ప్రతినిధులు ముందుకు వస్తున్నారు. అయితే రేసులో కమలా కాకుండా మరో ఇద్దరు గవర్నర్ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. కాగా నవంబరు ఎన్నికల కోసం ఇప్పటికే 107 రోజులున్నందున దేశం మొత్తం పర్యటించి ట్రంప్‌ను ఓడించేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని కమలా హ్యారిస్ ప్రకటించారు. అయితే కొందరు పార్టీలోని శక్తివంతమైన నాయకులు కూడా ఆమెను వ్యతిరేకిస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రతినిధుల సభలో స్పీకర్ నాన్సీ పెలోసీ ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా మౌనంగానే ఉన్నారు. కాగా వచ్చేనెల 19 నుంచి 22వ తేదీల మధ్య చికాగోలో జరిగే సమావేశంలోనే అభ్యర్థిని ఎన్నుకుంటారు. సుమారు 4700 మంది డెమొక్రాట్ ప్రతినిధులు అధ్యక్ష అభ్యర్థిని ఎంపిక చేస్తారు. ప్రతినిధులతోపాటు, నూర్ డెలిగేట్లు, మాజీ అధ్యక్షులు, మాజీ ఉపాధ్యక్షులు మద్దతును హ్యారిస్ కూడగట్టాల్సి ఉంటుంది. జో బైడెన్ ఎన్నికల రేసునుంచి నిష్క్రమించడమే మంచిదని మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా హితవు పలికిన సంగతి తెలిసిందే. ఈకోణంనుంచి చూస్తే కమలా హ్యారిస్‌కు మాజీ అధ్యక్షుల నుంచి కూడా మద్దతు పెరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది. తన వాగ్ధాటి, పాలనానుభవం, విదేశాంగ, రక్షణ విధానాలపై పూర్తి అవగాహన ఉన్న కమలా హ్యారిస్ అయితేనే అమెరికా మరోసారి గొప్పదేశంగా భాసిల్లుతుందన్న భావన డెమొక్రాట్లలో వ్యక్తం అవుతోంది. ఇందుకోసం వచ్చేనెలలో జరిగే మొత్తం డెలిగేట్ల సభకోసం దేశ పౌరులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. రిపబ్లికన్ ఉపాధ్యక్ష అభ్యర్థి భార్య ఉష చిలకూరి భారతీయ మూలాలున్న మహిళలాగే కమలా హ్యారిస్‌కు సైతం భారతీయ మూలాలున్నాయి. ఆమె కనుక అధ్యక్ష ఎన్నికల్లో గెలిచినట్లయితే అమెరికా మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలు కావడంతోపాటు మొదటిసారిగా ఆఫ్రో అమెరికన్ మహిళ అగ్రరాజ్యం అధ్యక్ష పీఠం అధిష్టించినట్లవుతుంది. ఇప్పటికే కమలా హ్యారిస్ డొనాల్డ్‌ట్రంప్‌ప్రాజెక్టు 2025ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ట్రంప్ గెలిస్తే అమెరికాలో మళ్లీ హింసప్రజ్వరిల్లుతుందన్న భావనను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ట్రంప్ వైఫల్యాలను ఎత్తిచూపిస్తూ బైడెన్ హయాంలో సాధించిన విజయాలు, అధిగమించినలక్ష్యాలను ఆమె చెపుతూ వస్తున్నారు. వచ్చేనెల 22వ తేదీతో కమలా హ్యారిస్ భవిష్యత్తు తేలిపోతుందని అంచనా. ఇప్పటివరకూ నాన్సీ పెలోసీకానీ, మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకానీ కమలా హ్యారిస్ పేరును ప్రస్తావించలేదు, మద్దతివ్వలేదు. కమలా హ్యారిస్‌తోపాటు ప్రస్తుతం పోటీలో మిచిగాన్ గవర్నర్ గ్రెట్చెన్ విట్‌మర్, కెంటకీ గవర్నర్ ఆండీ బెషీర్‌లు కూడా ఉపాధ్యక్ష రేసులో నిలిచారు. డెమొక్రాట్ నేషనల్ చైర్ చీఫ్ జైమీ హ్యారిసన్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో పార్టీ సత్వరమే తన నిర్ణయం ప్రకటిస్తుందన్నారు. కాలిఫోర్నియా అటార్నీ జనరల్‌గా పనిచేస్తూ 2020లో డెమొక్రట్ అధ్యక్ష రేసులోకి కూడా వచ్చారు. బైడెన్ నామినేషన్ సాధించి హ్యారిస్‌ను ఉపాధ్యక్షు రాలిగా ఆనాడు ప్రకటించారు. విదేశాంగ విధానాల్లో బైడెన్ విధానాలకే ఆమె మద్దతిచ్చారు. చైనా, ఇరాన్, ఉక్రెయిన్‌లపట్ల సానుకూలంగా ఉన్న హ్యారిస్ ఇజ్రాయిల్‌పట్ల మాత్రం గాజాయుద్ధంపై కఠినంగా వ్యవహరించారు. ఈనెల 15,16తేదీల్లో ఇప్సాస్ నిర్వహించిన పోల్ సర్వేలో హ్యారిస్, ట్రంప్ ఇద్దరుకూడా 44శాతం మద్దతును కూడగట్టుకున్నారు. అదే ట్రంప్ బైడన్ల మధ్య అయితే 43 శాతం, 41శాతంగా వచ్చాయి. రెండు పర్సంటేజి పాయింట్లు తేడా కనిపించింది. కమలా హ్యారిస్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంకోసం యాక్ట్‌బ్లూ అనే సంస్థ 46.7 మిలియన్ డాలర్లను సేకరించింది. ఇపుడుబైడెన్‌కు లభించిన 95మిలియన్ డాలర్లనుకూడా హ్యారిస్‌కేబదలాయిస్తారని ఒక అంచనా. కమలా పేరు ప్రకటించిన కొన్ని గంటల్లోనే చిన్నమొత్తాల్లో వచ్చినవిరాళాలే 27.5 మిలియన్ డాలర్లు ఉన్నట్లు యాక్ట్ బ్లూ ప్రకటించింది.



## అమెరికా నైట్ క్లబ్‌లో కాల్పులు ముగ్గురు మృతి

వాషింగ్టన్, జులై 22: అమెరికాలో మళ్లీ కాల్పుల మోత మోగింది. ఓ దుండగుడు నైట్ క్లబ్‌లోని 19 మందిపై విచక్షణ రహితంగా కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మిసిసిపీలో చోటు చేసుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. ఇండియాలోని చర్చి స్ట్రీట్‌లో ఉన్న నైట్ క్లబ్‌లో ఓ దుండగుడు తుపాకీ కాల్పులు జరిపాడు. మొత్తం 19 మందిపై కాల్పులు జరపగా ముగ్గురు యువకులు అక్కడికక్కడే మరణించారు. 16 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. అనంతరం నిందితుడు అక్కడినుంచి పరారయ్యాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితులను ఆస్పత్రికి తరలించారు. దుండగుడు కాల్పులు జరపడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇటీవల ఇం డియానాలో భారత సంతతి వ్యక్తిపై ఓ డ్రైవర్ కాల్పులు జరిపాడు.

కారును ఢీకొన్న విషయంపై ఇద్దరి మధ్య వాగ్వదం జరగడమే అదుకు కార ణం, దీంతో ఆగ్రహానికి గురైన డ్రైవర్ ఆవ్యక్తి మెడపై కాల్పులు జరిపాడు. చికిత్స పొందుతూ బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు.

## విశ్వాస పరీక్షలో నెగ్గిన ఓలీ

ఖాట్మండు, జులై 22: నేపాల్ ప్రధాని కెపిశర్మ ఓలి పార్లమెంటులో జరిగిన విశ్వాస పరీక్షలో నెగ్గారు. ఆయనకు మూడింట రెండొంతుల మెజారిటీ లభించింది. ఆయనకు అనుకూలంగా 188 ఓట్లురాగా వ్యతిరేకంగా 74ఓట్లే వచ్చాయి. 72 ఏళ్ల ఓలీకి విశ్వాస పరీక్షలో నెగ్గడానికి 138 ఓట్లు అవసరమయ్యాయి. అంతకంటే అధికంగా ఆయన మద్దతు సాధించారు. వారం కిందట ఆయన నేపాల్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు ఓలీ నియామకాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను రాజ్యాంగ ధర్మాసనానికి నేపాల్ సుప్రీంకోర్టు సిఫార్సు చేసింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి నేపాలీ



కాంగ్రెస్‌తో కుదుర్చుకున్న రహస్య ఒప్పందాన్ని ఓలీ బయటపెట్టారు. రెండేళ్ల తర్వాత అధికారాన్ని ఆ పార్టీ నేత షేర్ బహదూర్ దేవ్‌బాకు అప్పగించాలనేది ఆ ఒప్పంద సారాంశం.



## ఉత్పత్తి రంగానికి ప్రైవేటు పెట్టుబడులు మరింత అవసరం

### ఆర్థికసర్వే విశ్లేషణ

న్యూఢిల్లీ, జులై 22: ప్రైవేటురంగ పెట్టుబడులనప్రోత్సహించడంద్వారా దేశంలోప్రతిభను ప్రోత్సహించి ఉత్పత్తిరంగాన్ని మరింత పెంచాలని పెట్టుబడులు పెంచుకోవడంతోపాటు మరింతగా నిపుణులైన ప్రతిభకలిగిన ఉద్యోగులు అవసరం అవుతారన్నారు. వ్యవసాయ రంగం, ఎంఎస్‌ఎంఇలు, విద్య, ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలు ఎక్కువ కీలకం అవుతాయన్నారు. ద్రవ్యోల్బణ కట్టడికిసైతం మరింత చర్యలు చేపట్టాలన్న సర్వేపై నిపుణులు కూడా ఏకీభవిస్తున్నారు. ఆహార ద్రవ్యోల్బణం అరికట్టాల్సిన అవసరం ఎంతో ఉంది. మధ్యంతరకాలంలో అభివృద్ధికి, ద్రవ్యోల్బణం లింక్ అవుతుందని వీటిని సమన్వయంచేసుకుంటూనే వృద్ధిదిశగా భారత్‌ముందుకు పోతున్నట్లు సర్వేలో ప్రస్తావించారు. ప్రభుత్వరంగ పెట్టుబడులు, వ్యయంతోపాటు ప్రైవేటురంగ పెట్టుబడులు మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే నిపుణులైన ఉద్యోగులతో మరింతగా లక్ష్యసాధనకు దూసుకుపోవచ్చని, భౌతికంగాను, డిజిటల్ కనెక్టివిటీ పరంగా కూడా ప్రభుత్వ సామర్థ్యం మరింతపెరుగుతుందని ఆర్థికసర్వేలో ప్రస్తావించారు. భారత్‌లో పెట్టుబడులు కరోనాకు ముందున్న కాలం కంటే ఎక్కువగానే వస్తున్నట్లు ప్రస్తా వించింది. ఇందుకు సంబంధించి పెట్టుబడిదారులకు, విదేశీ పారిశ్రామికవేత్తలకు, సంస్థలకు ఇస్తున్న రాయితీలే కారణమని వెల్లడి అయింది.

## భారత్‌లో పెరుగుతున్న మానసిక రుగ్మతలు

### ఆర్థిక సర్వేల్లో ప్రస్తావన



న్యూఢిల్లీ,జులై 22: దేశ ప్రజల్లోమానసిక ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. దీనివల్ల వ్యక్తుల శారీరక ఆరోగ్యంపైనా ఎక్కువప్రభావం పడుతున్నట్లు ఆర్థికసర్వేలో ప్రస్తావించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో ఆర్థికసర్వేను ప్రవేశపెట్టారు. 2015-16 జాతీయ మానసిక ఆరోగ్యసర్వే ప్రకారం దేశవ్యాప్తంగా 10.6శాతం వృద్ధుల్లో ఈ మానసిక ఒత్తిళ్లు అధికంగా ఉన్నట్లు తేలింది. వీరంతా కూడా 70 నుంచి 92 శాతం విభిన్న మానసిక రుగ్మతలతో బాధపడుతున్నట్లు ఆర్థిక సర్వేలోప్రస్తావించారు. ఇందుకోసం ఒక ప్రత్యే విధివిధానానిన రూపొందించాలని కూడా సిఫారసు చేసారు. మానసిక రుగ్మతల కారణంగా దేశంలో ఉత్పాదకత దెబ్బతింటుందని ఇందుకు పర్యావరణ సమతుల్యత కూడా ఒక కారణం అవుతుందని చెపుతున్నారు. ఈపరిస్థితులు గ్రామీణ ప్రాంతాలకంటే పట్టణప్రాంతాల్లోనే ఎక్కువ కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 6.9శాతం మందికి ఈసమస్య ఉంటే పట్టణ ప్రాంతాల్లో 13.5శాతంగా ఉంది. అలాగే పట్టణ నాన్‌మెట్రో నగరాల్లో 4.3శాతంగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్న ప్రజానీకం ఉన్నారు. 25నుంచి 44 ఏళ్ల మధ్యవసువారిలో ఎక్కువగా ఈ మానసిక అనారోగ్యం ప్రాప్తిస్తోందని సర్వేలో వెల్లడించారు. కొవిడ్ మహమ్మారితో ఈపరిస్థితి మరింతపెరిగింది. 11శాతం మంది విద్యార్థుల్లో ఎక్కువ మానసిక అసహనం, ఒత్తిడితో బాధపడుతున్నారు. 14శాతం మంది ఒక్కసారిగా తీవ్రస్థాయి ఉద్వేగానికి లోనవుతున్నారు. 43శాతం మంది తీరుతెన్నులు తరచూ మారిపోతున్నాయని పరీక్షల ఫలితాలు కూడా ఇందుకు ఒక కారణం అవుతున్నట్లు సర్వేలో ఉటంకించారు. మానసిక దౌర్బల్యం పెరుగుతుంటే ఆ ప్రభావం ఉత్పాదకతపై పడుతుందని, గైర్హాజరు ఎక్కువ ఉంటుందని, దీనివల్ల ఉత్పత్తి తగ్గుతుందని ఆరోగ్య వ్యయాలు మరింతగా పెరుగుతుం టాయని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఈ మానసిక అనారోగ్యంపై అవగాహన లేకపోవడం కూడా కేసులు పెరగడానికి కారణం అవుతోంది. ప్రజల్లో చులకన భావం వస్తుందన్న భావన కూడా పెరుగుతుండటం కూడా కేసులు పెరుగుదలకు దోహదం చేస్తోంది. ఇందుకోసం క్షేత్రస్థాయినుంచి కార్యాచరణ అవసరం అవుతుందని, ముందు సామాజిక రుగ్మతలనుంచి బైటికి రావాలని, శారీరక రుగ్మతలను అందరూ సానుకూల స్వభావంతో అర్థంచేసుకునేవిధంగా అవగాహన పెంపిందించాలని, అదే సమయంలో సరైన చికిత్స కూడా అవసరం అవుతుందని ఆర్థికసర్వేలో ఉటంకించారు. చిన్నపిల్లలు, విద్యార్థులు, యుక్తవయసు వారిలో ఎకునకవగా కనిపిస్తోంది. ఇంటర్నెట్ అతిగా వినియోగించడం, సోషల్ మీడియాలో ఎక్కువసేపు గడపడం, చిన్నపిల్లలు కూడా ఎక్కువ నెట్ వినియోగించడం వంటివి సమస్యలుగా ఉన్నాయి. ముందు సైబర్ బుల్లీయింగ్ నిలిపివేయాలని కూడా సర్వేలో సూచించారు. 2021 అధ్యనంలో మొబైల్‌ఫోన్లు, ఇతర ఉపకరణాల వినియోగంవల్ల చిన్నారుల్లో మానసిక ఒత్తిడిప ఎరుగుతున్నట్లు గుర్తించారు. 23.8శాతం మంది చిన్నారులు స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నారు. 37.2శాతం మంది చిన్నారులు ఈ ఫోన్ల వినియోగంవల్ల చదువుపై శ్రద్ధ చూపించలేకపోతున్నట్లు కూడా అధ్యయనంలో స్పష్టం అయింది.

## 26న కార్గిల్‌కు ప్రధాని మోడీ..

### విజయ్‌దివస్ రజతోత్సవాలకు హాజరు




న్యూఢిల్లీ, జులై 22: పాకిస్తాన్‌తో 1999లో జరిగిన యుద్ధంలో భారత్ విజయం సాధించింది. అందుకు గుర్తుగా ఈ యేడాది కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. జులై 26న లద్దాక్‌లో జరిగే ఈ ఉత్సవాలలో ప్రధాని మోడీ పాల్గొంటున్నారు. తాజాగా లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్, రిటైర్డ్ బ్రిగేడియర్ బిడి మిశ్రా ప్రధాని పర్యటనకు సంబంధించి సాగుతున్న సన్నాహాలను పరిశీలించారు. కార్గిల్ జిల్లాలోని ద్రాస్‌లో జులై 24 నుంచి 26 వరకు ఘనంగా వేడుకలు నిర్వహించనున్నారు. ప్రధాని మోడీ జులై 26న కార్గిల్ వార్ మెమోరియల్‌ను సందర్శిస్తారని, కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే వేడుకల్లో పాల్గొంటారని లెఫ్టినెంట్ గవర్నర్ తెలిపారు. ద్రాస్ హెలిప్యాడ్ వద్ద భద్రత, స్వాగతం, మోడీ కాన్వాయ్‌కు అవసరమైన ఏర్పాట్లు, స్మారక చిహ్నం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించే విధానం తదితర కార్యక్రమాల సన్నాహాలపై అధికారులతో లెఫ్టినెంట్ గవర్నర్ చర్చించినట్లు అధికారి ప్రతినిధి తెలిపారు. జులై 26 ఉదయం ద్రాస్ బ్రిగేడ్ హెలిప్యాడ్‌లో ప్రధాని దిగుతారని, ఆయనకు ఆర్మీ అధికారులు స్వాగతం పలుకుతారని మేజర్ జనరల్ మాలిక్ తెలిపారు. కార్గిల్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమానికి ప్రధాని హాజరవుతారని, ఆ తర్వాత షహీద్ మార్గ్‌ను సందర్శిస్తారని ఆయన తెలిపారు

## 'నీట్'పై విచారణ..ఐఐటి ఢిల్లీ డైరెక్టర్‌కు కీలక ఆదేశం: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, జులై 22: నీట్‌యుజి 2024 పరీక్ష పత్రం లీకేజీ, అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా నీట్‌యుజి పరీక్షలో ఇచ్చిన ఓ ప్రశ్న విషయంలో తీవ్ర చర్చ జరిగింది. ఒకే ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఇచ్చారని, మార్కులు మాత్రం ఒక్కదానికే వేశారంటూ పిటిషనర్లు వాదించారు. దానికి మార్కులు ఇచ్చిన, ఇవ్వకపోయినా మెరిట్ లిస్టు మారే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల విజప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం సదరు ప్రశ్నకు సరైన సమాధానం కోసం సంబంధిత సబ్జెక్టుకు చెందిన ముగ్గురు నిపుణులను ఏర్పాటు చేసి జూన్ 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు దానిపై సమాధానం సమర్పించాలని ఐఐటి, ఢిల్లీ డైరెక్టర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణ మంగళవారానికి వాయిదా వేసింది. అంతకు ముందు ఇదే అంశంపై వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం మే 4కు ముందే పేపర్ లీక్ అయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేసింది. బీహార్ పోలీసుల దర్యాప్తు నివేదికను ప్రస్తావిస్తూ స్ట్రాంగ్ రూం నుంచే ప్రశ్నపత్రం బయటకు వచ్చిందా? అని ప్రశ్నించింది.

## బీహార్‌కు ప్రత్యేక హోదా లేదన్న కేంద్రం



న్యూఢిల్లీ, జులై 22: బీహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని తాజాగా కేంద్రం వెల్లడించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో భాగమైన జనతాదళ్, యునైటెడ్ బీహార్‌కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది. ఆర్థికవృద్ధి, పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు బీహార్‌తో పాటు వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించే ప్రణాళిక ఏదైనా ఉందా? అని జెడియు ఎంపి రామ్‌ప్రీత్ మండల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. ఇందుకు ఆ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. బీహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని పార్లమెంట్ వేదికగా వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీయే కూటమిలో జెడియూ కీలకంగా మారింది. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతిపెద్ద పార్టీగా ఉంది. దాంతో ఇటీవల ప్రత్యేక హోదా ప్రతిపాదనను తెర పైకి తెచ్చింది. అదే తమ పార్టీ ప్రథమ ప్రాధాన్యం అని జెడియు ఎంపి సంజయ్‌కుమార్ ఇటీవల వెల్లడించారు. దానిని ఇవ్వడంలో కేంద్రానికి ఏదైనా సమస్య ఉంటే తాము ప్రత్యేక ప్యాకేజిని కోరతామని తెలిపారు. ఇక కేంద్రం నుంచి వచ్చిన స్పందనపై విపక్ష పార్టీ ఆర్జేడి విమర్శలు గుప్పించింది. కేంద్రంలో అధికారంలో భాగస్వామి అయిన జెడియు ఆ ఫలితాలను అనుభవించాలి. ప్రత్యేక హోదాపై వారి నాటకాలను కొనసాగించాలి అని ఎద్దేవా చేసింది.



## పార్లమెంట్‌లో 'నీట్ 'రగడ..

## విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు

న్యూఢిల్లీ, జులై 22 : నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. కేంద్రంలో ఎన్డీయే సార్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత బడ్జెట్ సమర్పించేందుకు సోమవారం నుంచిబడ్జెట్‌సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా దుమారం సృష్టిస్తోన్న నీట్ పేపర్ లీక్ అంశం చర్చకు వచ్చింది. కేంద్రవిద్యాశాఖమంత్రి ధరేంద్ర ప్రధాన్ నీట్ అంశంపై మాట్లాడుతుంటే విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. ప్రతిపక్ష ఎంపీల నినాదాలతో సభలో గందగోళ వాతావరణం నెలకొంది. మరోవైపు ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు చేశారు. భారత పరీక్ష వ్యవస్థ ఒక మోసమంటూ తీవ్రవ్యాఖ్యలు చేశారు. ఈ పేపర్ లీక్‌లపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తను తప్పకుండా అందరినీ నిందిస్తున్నారన్నారు. ధరేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, 'గత ఏడేళ్ల కాలంలో పేపర్‌లీక్ జరిగిన దాఖలాలు లేవు. ఎన్టీఏ ఇప్పటివరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది' అని వెల్లడించారు. ఈ ప్రభుత్వం పేపర్ లీక్ విషయంలో రికార్డు సృష్టిస్తుందని ఎస్పీ అధినేత అకిలేష్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంత కాలం విద్యార్థు లకు న్యాయం దక్కదన్నారు. ఇదిలా ఉంటే. కావడి(కన్వర్)యాత్ర మార్గంలో హోటళ్ల యజమానుల పేర్లు రాయాలంటూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై చర్చ జరపాలంటూ రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి శతృఘ్న సిన్హా ఎంపీగా విజయం సాధించారు. ఆయన జూన్‌లో జరిగిన పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇప్పుడు సభ ప్రారంభం కాగానే ఆయన ప్రమాణం చేశారు.

## ఆహారం కావాలంటే సైనికుల లైంగిక వాంఛలు తీర్చాల్సిందే

### ఇదీ సూడాన్‌లో కొందరు మహిళల దుస్థితి!



ఖర్టౌమ్, జులై 22: అక్కడ పట్టెడన్నం తినాలన్నా మహిళలు భయానక అనుభవం చవిచూడాల్సిన పరిస్థితి. సైనికుల లైంగిక వాంఛలు తీరిస్తేనే వారికి ఆహారం లభిస్తుంది. ఆఫ్రికా దేశమైన సూడాన్‌లోని ఒమ్దుర్‌మన్ పట్టణంలోని కొందరు మహిళల దుస్థితిఇది. ది గార్డియన్ పత్రిక దీనిపై కథనం ప్రచురించింది. ఈ పట్టణంలో జరుగుతున్న అంతర్యుద్ధం వల్ల చాలామంది పారి పోగా దాదాపు 24 మంది మహిళలు వారి కుటుంబాలతో సహా చిక్కుకుపోయారు. ఇక్కడ ఆహారం కేవలం సైన్యం వద్ద మాత్రమే లభిస్తోంది. ఇక్కడ ఫ్యాక్టరీల్లోనే వారు అత్యధిక ఆహార నిల్వలు ఏర్పాటు చేశారు. ఇంట్లోని వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు ఆహారం తీసుకొనేందుకు తమను లైంగికంగా వేధిస్తున్నట్లు మహిళలు గగ్గోలు పెడుతున్నారు. అంతే కాదు ఖాళీ ఇళ్లలో మిగిలిపోయిన వస్తువులను తీసుకోవాలన్నా మహిళలు సైనికుల కోర్కెలు తీర్చాల్సిందే. 'ఇటువంటి పరిస్థితి పగవాళ్లకు కూడా వద్దు. కేవలం నా బిడ్డల ఆకలి తీర్చడానికే నేను వారు చెప్పినట్లు చేయాల్సి వచ్చింది' అని ఓ మహిళ ది గార్డియన్ పత్రిక వద్ద వాపోయింది. కొందరు సైనికులు పాడుబడిన ఇళ్ల వద్దకు వచ్చిన మహిళలతో సైనికులు లైంగిక వాంఛలు తీర్చుకొంటున్నారు. ఈ విషయాన్ని బాధిత మహిళలే స్వయంగా మీడియాకు వెల్లడించారు. గతేడాది ఏప్రిల్ నెలలో అంతర్యుద్ధం మొదలైన తొలినాళ్ల నుంచే ఈ పరిస్థితి నెలకొంది. అప్పట్లో సైన్యం, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య ఘర్షణ ఈ సివిల్ వార్‌కు దారితీసింది. రెండు వర్గాలు మహిళలను తీసుకొచ్చి వరుసగా నుంచోపెట్టి నచ్చిన వారిని ఎంచుకొంటున్న దృశ్యాలను చాలా చూశామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 21 యేళ్ల ఓ మహిళ సైనికులు చెప్పినట్లు చేయ డానికి అంగీకరించకపోవడంతో ఆమె కాళ్లకు నిప్పు పెట్టారని స్థానికులు వివరించారు.



## స్పెయిన్ ప్రధానికి సమన్లు

మ్యాడ్రిడ్, జులై 22: ఒక అవినీతికేసులో ఏకంగా దేశ ప్రధానికే సమన్లు జారీ అయ్యాయి. స్పెయిన్‌ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ సతీమణిపై ఆరోపణలు రావడంతో ఆయన సాక్ష్యం చెప్పాల్సిన పరిస్థితి ఎదురయింది. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ మీడియాలో విస్తృత కథనాలు వెలువడ్డాయి. ప్రధాని షాంచెజ్ సతీమణి బెగొనా గోమెజ్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. తాను నడుపుతున్న యూనివర్సిటీ మాస్టర్ డిగ్రీ కోర్సుకు స్పాన్సర్లకోసం ప్రధాని సతీమణి హోదాను ఉపయోగించుకున్నారంటూ గోమెజ్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారం కోర్టులో విచారణసాగుతోంది. ఈ క్రమంలో సాక్షిగా ప్రధానిని ప్రశ్నించేందుకు విచారణాధికారులు సమన్లు ఇచ్చారు. అధికారిక నివాసంలో జులై30న ఆయన్ను న్యాయమూర్తి ప్రశ్నించనున్నారు. ఆయన సాక్ష్యం ఈకేసుకు కీలకం కానుందని పేర్కొన్నారు. ఇటీవలే గోమెజ్ విచారణకు హాజరయినా జడ్జి ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. అలాగే తనపై వచ్చిన ఆరోపణలకు ఆమె ఇంతవరకూ బహిరంగంగా ఎలాంటిప్రకటనచేయలేదు. కానీ పెడ్రోమాత్రం విపక్షాల విమర్శల్ని తోసిపుచ్చుతున్నారు. ఇదిలా ఉంటే ఈ ఆరోపణల కారణంగా ఏప్రిల్‌లోనే ఆయన తన పదవికి రాజీనామాచేయాలని భావించి తన విధులనుంచి ఐదురోజుల పాటు బ్రేక్ తీసుకున్నారు. అయితే తర్వాత ఆ నిర్ణయం ఉపసంహరించుకున్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడంపై నిషేధం ఎత్తివేత



న్యూఢిల్లీ,జులై 22: రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ కార్యకలాపాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడంపై ఉన్న నిషేధాన్ని కేంద్రం ఎత్తివేసింది. ఈనిర్ణయాన్ని ఆర్‌ఎస్‌ఎస్ శ్లాఘించింది. దీనివల్ల దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత పటిష్టం అవుతుందని స్పష్టంచేసింది. అంతకు ముందున్న ప్రభుత్వాలు తమ సొంత రాజకీయ ప్రయోజనాలకోసం ఆర్‌ఎస్‌ఎస్‌లో ప్రభుత్వ ఉద్యోగులు చేరడంపై నిషేధం ప్రకటించాయని ఆరోపించింది. ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరడంకానీ, సంస్థ కార్యకలాపాల్లో పాల్గొనడంపైకానీ గతంలో అనేక కారణాలతో నిషేధం, ఆంక్షలు విదించారు. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడిన వెంటనే అనేక మంది ప్రతిపక్ష నాయకుడు ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి సునీల్ అంబేకార్ మాట్లాడుతూ ప్రస్తుత కేంద్రప్రభుత్వ నిర్ణయం సరైనదేనని ప్రజాస్వామ్య వ్యవస్థను భారత్‌లో మరింత బలోపేతం చేస్తుందని ప్రకటిం చారు. గడచిన 99 ఏళ్లుగా ఆర్‌ఎస్‌ఎస్ జాతినిర్మాణంలోను, దేశానికి సేవలందించడంలో విశేషంగా పాల్గొన్నదని అన్నారు. దేశభద్రత, సమైక్యత, సమగ్రతలకోసం ఆర్‌ఎస్‌ఎస్ సమాజంలో భాగస్వామి అవుతున్నదని, ప్రకృతి వైపరీత్యాలు, దేశంలో ఉన్న విభిన్న నాయకత్వాలతో కలిసి పనిచేసిందని ఆనాడు కూడా సంఘ్ పాత్రను ప్రశంసించిన సందర్భాలను ఆయన ప్రస్తావించారు. తన రాజకీయ ప్రయోజనాలకోసం ఆనాటి ప్రభుత్వం నిరాధారంగా ఆర్‌ఎస్‌ఎస్‌పై ఆంక్షలుప్రకటించిందని, ప్రభుత్వ ఉద్యోగులు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనకూడదని నిషేధం ప్రకటించిందని సునీల్ అంబేకార్ అన్నారు. అయితే నిర్మాణాత్మక సంస్థగా ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పటికీ కొనసాగుతుందని ఆయన చెప్పారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# జనానికి జలగండం

## చుట్టూ నీరే...




- ధవలేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక
- కుళ్లిపోయిన ఆకుమడులు
- పది రోజులుగా బ్రతుకుతెరువుకు కానరాని దారి
- కలెక్టర్లు ఎస్పీలు నిరంతర పర్యవేక్షణ





ఏలూరు, వేలేరుపాడు. ప్రభాతవార్త : వేలేరుపాడు మండలం గొమ్ముగూడెం కు చెందిన వరద బాధితులకు ఏర్పాటు చేసిన దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలోని పునరావాస కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, ఐటిడిఎ పివో యం. సూర్యతేజ లతో కలిసి సందర్శించారు. ఈ సమయంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పునరావాస కేంద్రంలో సదుపాయాలపై అక్కడవున్న వారిని ఆరా తీసిన సమయంలో గొమ్ముగూడెం కు చెందిన సీనియర్ సిటిజన్ డి. సత్యం పునరావాస కేంద్రంలో సదుపాయాలు బాగున్నాయని, మీరు నియమించిన అధికారులు తమను కంటికి రెప్పలా చూసుకుంటున్నారని కలెక్టర్ కు తెలిపారు. 1986లో గోదావరి వరదల సమయంలో మీరు ఉన్నారా అని కలెక్టర్ ప్రశ్నించగా అప్పటినుండి ఇక్కడే ఉన్నామని తెలపగా గోదావరి వరదలకు సంబంధించి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. కోటగిరి





నవీన్ మాట్లాడుతూ గోదావరి వరద హెచ్చరికల ముందునుంచే అధికారులనంతా అప్రమత్తం చేయడం ఎంతో ఉపయోగపడ్డదని చెప్పారు. త్రాగునీటి గానీ ఇతర సదుపాయాల విషయంలోగాని అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. రాత్రి 12 గంటల వరకు తమను అంటిపెట్టుకునే ఉంటున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ అధికారుల నుంచి ఇంకా సహకారమవసరమైతే అందిస్తామని అదే విధంగా మీగ్రామాల్లో ఇంకా ఎవరైనా పునరావాస కేంద్రానికి రానివారుంటే వారిని కూడా తీసుకురావాలనికోరారు.

## పారిజాతగిరిలో శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో సోమవారం అషాడ మాస శ్రావణ నక్షత్ర సందర్భంగా శ్రీదేవీ, భూదేవి సమేత శ్రీనివాసునికి ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఏలూరు నగరానికి చెందిన శ్రీజనార్ధన వికాస తరంగిణి భక్త బృందంచే నారాయణ దివ్య ప్రబంధ సేవాకాలం ఆలయ కళ్యాణ మండపంలో ప్రారంభించి ఈ నారాయణ దివ్యప్రబంధ సేవా కాలం నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

## గర్భవతులను పీహెచ్‌సీలో చేర్పించిన అధికారులు



ఏలూరు సిటీ, ప్రభాతవార్త : భారీ వర్షాలు వరదల కారణంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాల ప్రకారం కుక్కునూరు వేలేరుపాడు మండలాల్లో 28 మంది గర్భిణీలు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో, సమీప పీహెచ్‌సీలో చేర్పించారు. ఈ నేపద్యంలో ఈ నెల 21వ తేదీన కుక్కునూరు మండలం చీపురుగూడెంకు చెందిన సోదెం అనిత పుల్లపగూడెంకు చెందిన బి .అరుణ, ఈ నెల 22వ తేదీన చీపురుగూడెంకు చెందిన మడకం దేవమ్మ పండంటి బిడ్డలకు జన్మనిచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణీలను గుర్తించి వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించడంలో జిల్లా యంత్రాంగం తీసుకొన్న చర్యలపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న చొరవ మూలంగా జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో వరద ముంపు ప్రాంతాల్లో ఉన్న గర్భిణీలలో నెలలు నిండిన మహిళలను ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో సుఖప్రసవాలు పొందారు. కష్టకాలంలో కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి ఆయా కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి.

## శాఖామ్బరి గా లలితా దేవి



అత్తిలి – జులై 22( ప్రభాత వార్త ): అత్తిలి ఆంజనేయస్వామి వారి దేవాలయం లో గల లలిత దేవి మందిరం లో గల అమ్మవారిని ఆషాఢ మాసం సందర్భంగా శాఖంబరిగా అలంకరించారు. లలిత భక్త సమాజం వారిచే లలితా పారాయణం చేసారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు , ఆకు కూరలతో విశేషం గా అలంకరించారు. భక్తాన్జనేయ స్వామి ఆలయ అర్చకుడు చేబోలు భీమేష్ , భక్తులు ఏ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్న వరద భాధితులు

**- గంట గంటకు పెరుగుతున్న గోదావరి, పరుగులు పెడుతున్న ప్రజాణికం.**

**- పలు గ్రామాలకు రాకపోకలు బంద్.**





వేలేరుపాడు, జులై 22 ప్రభాత వార్త : ఎగువ కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది మహొగ్రరూపం దాల్చింది. గంటగంటకు వేగంగా భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక కూడా దాటి ప్రవహిస్తుంది. ఈ కారణంగా లోతట్టు ప్రాంతం ఐనటువంటి వేలేరుపాడు మండలం లోని కొన్ని పొలాలు పంటలు పూర్తిగా నీట మునిగాయి.రేపాకగోమ్ము, రుద్రంకోట, చాగరపల్లి, నార్లవరం,తాట్కూరు గోమ్ము గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.ముందస్తు జాగ్రత్తతో రేపాకగోమ్ము గ్రామం పెట్ట బేడా సర్దుకుని జోరు వాన సైతం లెక్కచేయకుండా వెళ్తున్నారు.నెమిలిపేట పునరావాసానికి అధికారులు కొంత తరలించగా మిగతా వారు స్వతహాగా తరలి వెళ్లారు.ప్రతి సంవత్సరం వరద పోరాటాన్ని తట్టుకోలేక పోతున్నాం.ఆర్ అండ్ ఆర్ ఇస్తే ఈ భాధలు తప్పుతాయి అని ఈ ప్రభుత్వం అయినా మాకు సకాలంలో న్యాయం చేయాలనీ ప్రజలు వాపోతున్నారు.

## పోలవరం ప్రాజెక్టు పూర్తికి నిధులు మంజూరు చేయాలి



ఏలూరు సిటీ, ప్రభాతవార్త : పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్.పాటిల్‌ను కలిసి ఏలూరు ఎం.పీ పుట్టా మహేష్ యాదవ్ కోరారు. సోయవారం సాయంత్రం న్యూఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ, ఏలూరు ఎం.పీ పుట్టా మహేష్‌కుమార్, ఇతర ఎం.పీలతో కలిసి జలశక్తి మంత్రి పాటిల్‌ను కలిశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరగా, వారు సానుకూలంగా స్పందించారని ఏలూరు ఎం.పీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు.

## గోస్తని నదకి గండిపడిన ప్రాంతంలో జిల్లా కలెక్టర్ పర్యటన..

**- గుత్తులవారి పాలెం ఎస్టీ కాలనీలో ముంపు ప్రాంతాల పరిశీలన..**

భీమవరం జులై 22 ప్రభతవార్త :గోస్తని నదికి గండిపడి ముంపుకుగురైన గుత్తులవారి పాలెం ఎస్టీ కాలనీలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి కాలనీ వాసులకు ధైర్యం చెప్పారు. ఆదివారం రాత్రి గోస్తని నదికి గండి పడిందని తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హుటాహుటిన పాలకోడేరు మండలం మోగల్లు గ్రామం గుత్తులవారి గ్రామానికి చేరుకుని గండి పడిన ప్రాంతాన్ని కట్టడి చేసేందుకు యుద్ధ ప్రాతిపదిక అధికారులను ఆదేశిస్తూ పర్యవేక్షించారు. సోమవారం గుత్తుల వారి పాలెం ఎస్టి కాలనీలో ఉన్న ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ నీకు ఆధార్ కార్డులు ఉన్నాయా, రేషన్ అందుతుందా, ఎవరికైనా అనారోగ్యం ఉందా, మీ మగ వారు ఏం చేస్తారు, మీరు ఏం చేస్తారు అని ఆరా తీశారు. కాలనీ వాసులు బదులిస్తూ ఆధార్, రేషన్ కార్డులు ఉన్నాయని బదులిచ్చారు. మగవారు చేపలు పడతారని, మేము చేపలు అమ్ముతామని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని, డ్రైనేజీ లేక ఇబ్బంది పడుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. నీటి ప్రవాహం తగ్గిన తర్వాత డ్రైనేజ్ ఏర్పాట్లపై పరిశీలన చేస్తామని బదులిచ్చారు. పిల్లలు బాగా చదువుకుంటున్నారా, స్కూలుకు వెళ్తున్నారా అని పిల్లలని ప్రశ్నించారు. బాగా చదువుకోవాలని తెలిపారు. నివాస ప్రాంతాల వరకు నీరు రావడం వలన పాములు, తేళ్లు వచ్చే అవకాశం ఉందని, పాముకాటుకు అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఇంటింటికి పర్యటించాలని, వారి ఆరోగ్య విషయాలు



తెలుసుకుని అవసరమైతే వైద్యం అందించడంతోపాటు, మందులను కూడా అందజేయాలని స్థానిక ఏఎన్ఎంను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శ్రీనివాసులు రాజు, పాలకోడేరు ఎంపీడీవో అనూహ్య , రెవెన్యూ, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎం, తదితరులు ఉన్నారు.

## రేలంగి లో రోడ్డువే నీటిని తోడించే కార్యక్రమం.





అత్తిలి – జులై 22( ప్రభాత వార్త ):ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో సంత మార్కెట్ పరిధిలో ఉన్న కాలనీ లోనికి నీరు ప్రవేశించటం వల్ల రోడ్లు, వీధులు జలమయం అయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు,యుద్ధ ప్రాతిపదికన పంచాయతీ సిబ్బంది , అధికారుల ను కలిసి నీటిని బయటకు పంపే కార్యక్రమం చేపట్టినట్లు గ్రామ టిడిపి నాయకులు తెలిపారు.

## లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య ...

నరసాపురం యలమంచిలి: ప్రభాతవార్త :సోమవారం పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం కనకాయలంకలో నీట మునిగిన కాజ్ వే వరద ఉధృతిని పరిశీలించి, ప్రజలతో మాట్లాడి, అధికారులకు దిశానిర్దేశం చేసి, పెదలంక,దొడ్డిపట్ల, అబ్బిరాజుపాలెం, గంగడి పాలెం లక్ష్మీపాలెం, తదితర గ్రామాలను ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, మండల అధికారులతో కలిసి జిల్లా జాయింటు కలెక్టరు ప్రవీణ్ ఆదిత్య

7వ పేజీలో





**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# గోదావరిలో పడి వ్యక్తి మృతి



వేలేరుపాడు, జులై 22 ప్రభాత వార్త : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం తూర్పు మెట్ట గ్రామానికి చెందిన కుంజా వెంకయ్య గోదావరిలో పడి మృతిచెందాడు. గోదావరిలో చేపల వేటకు వెళ్లి చేపల వల వేశాడు. మరుసటి రోజు ఆ వలను తీయడానికి వెళ్లిన వెంకయ్య కాలు జారీ ఆ వలలోనే చిక్కుకుని మృతిచేందాడు. కుంజా వెంకయ్య కు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా విప్లవ జోహార్లు అందించారు. ఈ కార్యక్రమం లో కట్టం ముత్యాలరావు, వీరాస్వామి, రతమ్మ, విజయ పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలకు తరలి రండి

## జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,



కుక్కునూరు-ప్రభాతవార్త : ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది పొంగి ప్రవహిస్తుంది. ముంపు మండల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలివెళ్ళలని జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి, జిల్లా ఎస్పీ కేపీఎస్ కిషోర్ కోరారు. సోమవారం ముంపు మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడలాల్లో ఇరువురు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి వరద 2వ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్నదని, వరద ఇంకా పెరిగే అవకాశం ఉందని ప్రజలు పునరావాస వెళ్ళాలని కోరారు. వారికి అన్ని రకాల వసతి సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరద పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. వరదల వల్ల ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని వారు తెలిపారు.

# భద్రాచలం వద్ద 2వ ప్రమాద హెచ్చరిక జారీ



కుక్కునూరు-ప్రభాతవార్త : కుక్కునూరు ఎగువ ప్రాంతం లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి పరవళ్ళు తొక్కుతు ప్రవహిస్తున్నది. సోమవారం భద్రాచలం వద్ద 2వ ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. గోదావరీ వరదలకు మండలంలోని సీతారామ నగరం, ముత్యాలంపాడు రోడ్డు నీట మునిగిపోయి. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద పరిస్టిని ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తున్నారు. దాచారం, గొమ్ముగూడెం తదితర గ్రామాలను అధికారుల పునరావాసం కేంద్రాలకు తరలించారు. వరదలకు పత్తి, వరి నారుమడులు నీటమునిగాయి. వరద ఉధృతి పెరగటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతీ సంవత్సరం మాకు ఈ అవస్థలు తప్పవా అంటూ రైతులు గగ్గోలు పెడుతున్నారు.

# మహిళా కళాశాలలో మెడికల్ క్యాంపు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో బిసి మహిళ కాలేజ్ హాస్టల్ విద్యార్థినులకు మెడికల్ క్యాంపు నిర్వహించడమైనది. బార్ అధ్యక్షులు ముళ్లపూడి శ్రీనివాస్ రావు గారు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ చదువుకునే ప్రతి విద్యార్థిని కూడా చదువు సక్రమంగా సాగేందుకు మొట్టమొదటిగా అందరూ ఆరోగ్యంగా ఉండాలని , ప్రతి ఒక్కరూ తమ యొక్క ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన విద్యార్థిని లను ఉద్దేశించి మాట్లాడారు. డాక్టర్ సల్మాన్ గారు మాట్లాడుతూ ఆడపిల్లలు యొక్క వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియు ఆరోగ్యం పట్ల ఏ విధమైనటు వంటి జాగ్రత్త వహించాలో ఆయన విద్యార్థి నులకు సూచించారు. అంతేకాకుండా విద్యార్థినిలకు ఉచితంగా మందులను పంపిణీ చేసినారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ బి శిరీష, ఏఎన్ఎం , ఆశా వర్కర్లు మరియు హాస్టల్ విద్యార్థులను తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థ పదార్థాల ఐ సర్ లారీని పట్టుకున్న ఎస్ఐ

నిడమర్రు ప్రభాతవార్త : నినుమర్రు మండలం తోకలపల్లి గ్రామం శివారున చికెన్ వ్యర్థ పదార్థాలను ( చికెన్) వ్యర్థాలను నిడమర్రు ఎస్ఐ శ్రీను ఐ సర్ లారీ పట్టుకొని తోకలపల్లి గ్రామానికి చెందిన సైదు చిట్టిబాబు అని అతన్ని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారువ్యర్థ పదార్థాలు భీమవరం చుట్టు ప్రక్కల నుండి కొని చెరువులకు తరలిస్తున్న తోకలపల్లి గ్రామానికి చెందిన సైదు చిట్టిబాబు అనే అతన్ని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగినది, ఎక్కువగా వ్యర్థ పదార్థాలను ఫంగస్ చేపలకు జరుగుతుందని చుట్టుపక్కల ఉన్న రైతులు తెలియజేయగా దానిపై నిఘా వేసి ఆదివారం అర్ధరాత్రి ఐసర్ లారీని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఆర్ శ్రీను తెలియజేశారు తాడేపల్లిగూడెం ఏలూరు నుండి కూడా వ్యర్థాలను తెచ్చి మేపుతున్నట్టు సమాచారం రావడంతో నిఘా వేసి పట్టుకున్నామన్నారు అయితే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం రావడంతో చేపల చెరువులకు వీటిని వేసి మేపడం జరుగుతుందని వ్యర్థ పదార్థాలు ఈ చేపలు తిన్నవారికి అనేక రోగాల సమస్యలు వస్తాయని వ్యర్థాలు మేపడం నివారణ చేయటం జరుగుతుందన్నారు

# విద్యుదాఘాతంతో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన ఎమ్మెల్యే అరిమిల్లి



తణుకు రూరల్ (ప్రభాతవార్త): విధుల నిర్వహణలో కరెంట్ షాక్ కు గురై మృతి చెందిన తణుకు మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు శ్రీను కుటుంబ సభ్యులను తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పరామర్శించి శ్రీను చిత్రపటానికి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసే సిబ్బందిలో ఒకరైన శ్రీను అకాల మరణం బాధాకరన్నారు. ప్రభుత్వం తరుపున తన కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు. విద్యుత్ శాఖనుంచి వచ్చే పది లక్షల ఎక్షగ్రేషియా తో పాటుగా తెలుగుదేశం పార్టీ తరుపున 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్టుగా తెలిపారు. అలాగే వారి కుటుంబానికి ఇళ్ల స్థలం మరియు కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చూస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

సుడిగాలి పర్యటనలు చేశారు. గ్రామాలలో అధికారులతో కలిసి నడుచుకుంటూ వెళ్ళి ప్రజలను కలుసుకుని ప్రస్తుత పరిస్థితులను వివరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అధికారులు, సిబ్బంది గ్రామాల్లోనే మాకాం వేశారని ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన సహాయ చర్యలు తీసుకునుటకు సంసిద్ధులుగా ఉన్నారని ప్రజలకు ఆయన తెలిపారు. మన జిల్లాకు వర్షం తగ్గినను,ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలు వలన మనకు వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. లంక గ్రామాల ప్రజలు అత్యవసరమైతే తప్ప, బయటకు రావద్దని, పడవ ప్రయాణం చేయొద్దని ఆయన కోరారు. లంక గ్రామాల ప్రజలు వరద ఉధృతి తక్కువగా ఉన్నప్పుడే సురక్షిత ప్రాంతాలకు రావాలని, వరద ప్రభావం ఎక్కువైతే సురక్షిత ప్రాంతాలకు తీసుకు వచ్చుటకు చాలా ఇబ్బంది కలుగుతుందని లంకవాసులు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ లంక ప్రాంతాలకు ఆర్డీవో, మండల అధికారులు పర్యటించి ఎప్పుటి కప్పుడు ఇక్కడ పరిస్థితులను అప్డేట్ చేస్తున్నారని ఆయన తెలిపారు. వరద పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మూడు నెలలు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు నిల్వ ఉంచడం జరిగిందన్నారు. లంక గ్రామవాసులు పునరావాస, సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని అన్నారు. రెవిన్యూ, పోలీసు, పశు సంవర్ధక,మత్స్య, అగ్నిమాపక దళ, విద్యుత్తు, పంచాయతీ రాజ్ తదితర శాఖలు సహాయ చర్యలకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంతో అవసరమైతే గాని బయటికి రావద్దని పరిస్థితి చేయిదాటితే అందరు తప్పనిసరిగా పునరావాస కేంద్రాలకు రావాలని ఆయన అన్నారు. పునరావాస కేంద్రాలు అన్ని సౌకర్యాలతో సిద్ధం చేస్తామన్నారు. చిన్న పిల్లలకు, వృద్ధులకు ఐసిడియస్ శాఖ ద్వారా పాలను అందిన్తున్నామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో, సేఫ్ జోన్ కు తరలించడం జరిగిందన్నారు. అలాగే దీర్ఘ వ్యాధిగ్రస్తులు, బెడ్ రెస్ట్ తీసుకుంటున్న వారిని సేఫ్ జోన్ కి తరలించడం జరిగిందని, ఎక్కడయినా ఒకటి, రెండు కేసులు మిగిలి ఉంటే వెనువెంటనే తరలించాలన్నారు. ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని, అవి ఇరవైనాలుగు గంటలు పని చేస్తాయని అయన తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబరు అందరికి తెలిసేలా చూడాలని, ఎవరికైనా ఏ సమయంలోనైనా సమస్య వచ్చినా టోల్ ఫ్రీ కి ఫోన్ చేయాలని వెను వెంటనే స్పందించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. చాల మంది లైఫ్ జాకెట్లు అడగడం జరిగిందని అయితే లైఫ్ జాకెట్లు ఎక్కువ మంది ఇచ్చినట్లయితే బయట తిరిగే అవకాశం ఉందని, అలాగే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అవసరాన్ని బట్టి సహాయక కార్యక్రమంలో పాల్గొన్న వారికి లైఫ్ జాకెట్లు తప్పనిసరిగా ఇస్తామని జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య అన్నారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, తహాశీల్దారు సి.హెచ్.విజయశ్రీ, యంపిడివో పి.శ్రీనివాస రావు, మండల వివిధ శాఖల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, మండల వివిధ పార్టీల నాయకులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మంత్రులకు వినతి



అత్తిలి – జులై 22( ప్రభాత వార్త ):ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల తణుకు నియోజకవర్గం లో నీట మునిగిన పంట నష్టం వివరాలు రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ని తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ కలిసి వివరించారు. అమరావతి సచివాలయంలో మంత్రి ని కలిసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గం లోని పలు రోడ్లు అభివృద్ధి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు. తణుకు నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పలు అంశాలపై చర్చించి వినతి పత్రం అందజేశారు. సంబంధిత సమస్యల గురించి మంత్రులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాధాకృష్ణ తెలిపారు. అంతకుముందు అసెంబ్లీ సమావేశాలలో భాగంగా వెంకటపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి సమావేశాలలో పాల్గొన్నారు.

## ఎల్. ఎన్ పురం లో నీట మునిగిన వరిచేలను పరిశీలించిన వ్యవసాయాధికారి.



అత్తిలి – జులై 22( ప్రభాత వార్త ):అత్తిలి మండలం ఉనికిలి , లక్ష్మీనారాయణపురం గ్రామాలలో వరిచేల ను వ్యవసాయాధికారులు పరిశీలించారు. అధిక వర్షాల వలన అత్తిలి మండలంలో 3000 ఎకరాలు ఊడ్చిన వారి పంట నీటిలో మునిగిపోయిందని , 120 ఏకరాలలో నారుమడులు నీరమునిగాయని వ్యవసాయాధికారి టి కే రాజేష్ తెలిపారు.

నీట మునిగిన 5 రోజుల లోపు వరి నారు మడి నుండి నీటిని పూర్తిగా బయటకు తీసి, 5 సెంట్ల నారుమడికి ఒక కిలో యూరియా,ఒక కిలో యమ్ వో పి వేసుకోవడం వలన కొత్త ఆకు వచ్చి నాట్లు వేయడానికి అంది వస్తుందని చెప్పారు. . మొక్క నిలదొక్కుకున్న తరువాత 1 గ్రా కర్బెండిజమ్ లేదా 2 గ్రా కర్బెండిజమ్ మాంకొజేబ్ మిశ్రమము పై పాటుగా పిచికారీ చేసినచో తెగుళ్ళ బెడద తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో లక్ష్మీనారాయణపురం సర్పంచ్ పొలమరశెట్టి నాగేశ్వరరావు , ఎంపిటిసి శ్రీనివాసరావు , విఆర్ ఓ సుబ్రహ్మణ్యం గోపికృష్ణ , విఆర్ ఏ శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

# నరసాపురం బార్ ఎన్నికలు..

## 31న. 28 మంది నామినేషన్లు దాఖలు

నరసాపురం, ప్రభాతవార్త :ఈ నెల 31వ తేదీన జరగనున్న నరసాపురం న్యాయవాదుల సంఘం కార్యవర్గ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మొత్తం 28 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేసారని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నల్లమిల్లి జోసెఫ్ తెలిపారు.. మొత్తం 15 మందితో కూడిన న్యాయవాదుల సంఘం కార్యవర్గానికి గాను మొత్తం 28 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాన్నారు..అధ్యక్ష పదవికి సి.హెచ్.ఎస్. ఆర్.ఆర్. మోహన బాలాజీ, జి.ఎం.వల్లభరావు, ఉపాధ్యక్ష పదవికి కొత్తపల్లి రమేష్, కె.సుందర మాణిక్యాలరావు, ప్రధాన కార్యదర్శి పదవికి వైదాని నాగేశ్వరరావు, రంపా పుల్లాజీ, ఆర్. గ్లాడ్ సన్ కుమార్, కోశాధికారి పదవికి పూరిళ్ళ శ్రీనివాస్, రంపా పుల్లాజీ, లైబ్రరీ కార్యదర్శి పదవికి కె.అమరేశ్వరరావు, రంపా పుల్లాజీ, నారిన శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ పదవికి కురెళ్ళ సోమశేఖర్, నారిన శ్రీనివాసరావు, క్రీడలు-సాంస్కృతిక కార్యదర్శి పదవికి మేడిది శ్రీమంత్, కె.సి.హెచ్.పద్మజ, మహిళా ప్రతినిధి పదవికి రొక్కాల జెస్సికళ, బొడ్డు ప్రగతి, కార్యవర్గ సభ్యుల పదవులకు తంగెళ్ళ వెంకటేశ్వరరావు, ఓసూరి జ్యోతి మాంగళ్య(30 సంవత్సరాల ప్రాక్టీసు), తోట రాజ్య సూర్యలక్ష్మి, కె.చంద్ర శేఖర్(20 సంవత్సరాల ప్రాక్టీసు), కుంచే దుర్గాభవాని(10సంవత్సరాల ప్రాక్టీసు) కె.అన్నపూర్ణ, కె.ఎల్.ఎస్.ఎస్.నాగశిరీష, గోపిరెడ్డి మణి, పులపర్తి హర్షవర్ధన్, ఎం.కాశీనాథ్ లు నామినేషన్ పత్రాలను దాఖలు చేసారని ఆయన వివరించారు...అభ్యర్థులు ఈ నెల24 మరియు 25 వ తేదీలో తమ నామినేషన్ లను ఉపసంహరించుకోవడానికి గడువు ఉందని ఎన్నికలను ఈ నెల 31వ తేదీన నిర్వహిస్తామని జోసెఫ్ తెలిపారు..

# జగన్‌కు రాబోయే కాలంలో 11 సీట్లు రావు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పరిపాలన దక్షుడు, విజన్ గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన చూసి పరిపాలన అంటే ఎలా ఉండాలో నేర్చుకోవాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి టీడీపీ సీనియర్ నాయకుడు మండవ లక్ష్మణరావు హితవు పలికారు. జంగారెడ్డిగూడెంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికైనా గారడీ మాటలు మానుకోవాలని హెచ్చరించారు. గత 45 రోజుల్లో చంద్రబాబు నాయుడు అధికార పీఠం అధిష్టించిన తర్వాత ప్రజాపరిపాలన మొదలు పెట్టి మన్ననలు పొందుతున్నారన్నారు. ప్రనజలందరూ సంతోషంగా ఉంటే జగన్‌కు నచ్చదని, వారి పార్టీ వారికి తెలుసునన్నారు. గత ఐదేళ్లుగా శాంతిభద్రతలు లేకుండా భూదోపిడీ, ఇసుక, మద్యం, మైనింగ్ దోపిడీకి అలవాటుపడిన వారికి దోపిడీకి వీలు లేక రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. జనం ఊళ్లు వదిలి వెళ్ళిపతున్నారు. హత్యలు జరుగుతున్నాయని మతిపోయి అధికారం లేకుండా ఉండలేక ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని, ఉత్తర కుమారుని వలే ప్రగల్బాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. మహాకూటమి పరిపాలన చూసి ప్రకృతి కూడా ఆనందపడుతుంటే మీ వికృత చేష్టలతో ప్రజలను ఇంకా మభ్యపెట్టాలని చూస్తే జగన్‌కు రాబోయే కాలంలో ఇప్పుడు వచ్చిన 11 సీట్లు కూడా రావని టీడీపీ నాయకుడు లక్ష్మణరావు హెచ్చరించారు.

# ముంపు గ్రామాల ప్రజలకు అత్యవసర సేవలు ఏర్పాటు


## - తణుకు తహసిల్దార్ ముక్తేశ్వరరావు



తణుకు రూరల్ (ప్రభాతవార్త): అకాల వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అన్ని విధాల ఆదుకుంటున్నామని తణుకు తహశీల్దార్ బి.వి ముక్తేశ్వరరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పర్యవేక్షణలో మండలంలోని అన్ని గ్రామాలను దర్శించి పరిస్థితులను సమీక్షిస్తున్నామని ఎమ్మార్వో తెలిపారు. మండలంలో అత్యంత ప్రమాదకరమైన నాలుగు గ్రామాలను గుర్తించామని ఈ గ్రామాల్లో ఇప్పటికే గండి పడి వరద నీరు గృహాల్లోకి ప్రవేశించిందన్నారు. దువ్వ, ముద్దాపురం, కోనాల గ్రామాల్లో వయ్యేరు వాగు నీరు ఇళ్లల్లోకి ప్రవేశించడంతో వారికీ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన వసతులు కల్పించామన్నారు. ప్రజలు ఏవిధమైన అంటు రోగాలకు గురికాకుండా మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కేంద్రాలను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కూడా పరిశీలించారన్నారు. మండలంలో ఈ అకాల వర్షాలకు సుమారు 486 కుటుంబాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని, ఎర్రయ్య చెరువు గ్రామంలో ఒక య పెంకుటిల్లు పూర్తిగా నేలమట్టం అయిందని తాహాసిల్దార్ ప్రభాతవార్తకు వివరించారు. వీరికి నిత్యవసర సరుకులు అందజేశామన్నారు. ఈ కుటుంబాలకు త్రాగునీరు ఆహారం తో పాటు ఆరోగ్య శాఖ అధికారుల సహకారంతో శానిటేషన్ లో భాగంగా బ్లీచింగ్ వంటి చర్యలు చేపట్టామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోనూ రెవెన్యూ అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సంరక్షణ చర్యలు చేపడతారని తాను సైతం మానిటరింగ్ చేస్తానని తెలిపారు.

# రైతులు ఆందోళన చెందనవసరం లేదు

## -తణుకు వ్యవసాయాధికారి కుసుమ



తణుకు రూరల్ (ప్రభాతవార్త) :అకాల వర్షాల కారణంగా ముంపుకు గురైన రైతులు ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి కుసుమ రైతులకు భరోసానిచ్చారు. మండల వ్యవసాయ అధికారి కుసుమ మాట్లాడుతూ ఇంతవరకూ మండలంలోని కోనాల, ముద్దాపురం, దువ్వ, మండపాక, తేతలి గ్రామాలలో సుమారు మూడు వేల ఎకరాల పొలాలు నీటమునిగాయనితెలిపారు. సార్వా సాగులో ఇప్పటివరకు 10370 ఎకరాలలలో 88 శాతం వరినాట్లు పూర్తయ్యాయన్నారు. ముంపుకు గురైన రైతులను ఉద్దేశించి ఆమె కొన్ని సూచనలు చేశారు. గత నాలుగు రోజులగా కురుస్తున్న వర్షాలకు విత్తిన 7 నుండి 30 రోజుల మధ్యలో నారుమడి 5 రోజుల కన్నా ఎక్కువగా నీట మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది, కాబట్టి నారు నీట మునిగిన 5 రోజుల లోపు, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి పంటకు గాలి తగిలేలాచేయాలి. నష్ట నివారణకు నీటిని తీసివేసిన తరువాత, 5 సెంట్ల నారు మడికి ఒక కిలో యూరియా మరియు ఒక కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవడం వలన కొత్త ఆకు వచ్చి ఊడ్పులకు అందుతుందన్నారు. అధిక వర్షాలకు నారు మడి దశలో పంట తెగుళ్ళ బారిన పడకుండా, నీరు పూర్తిగా తీసివేసి మొక్క నిలదొక్కు కున్న తరువాత లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం ం మాంకోజెబ్ కలిసిన మిశ్రమ మందును కలిపి పిచికారి చేయాలన్నారు.పంట ఊడ్చిన వెంటనే మరియు పిలక దశలో ముంపుకు గురైనట్లైతే, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి తరువాత పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా ం 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేసుకోవాలి. ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుంది. మొక్క కోలుకున్న తరువాత కుళ్ళు తెగుళ్ళు రాకుండా లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం కలిపి పిచికారీ చేయాలి.నీటిని పొలము నుండి కాలువల ద్వారా పూర్తిగా బయటికి పంపించే చర్యలు త్వరితగతిన చేపట్టాలనీ సూచించారు. మునిగిన పొలాల వివరాలను, తీసుకుంటున్న జాగ్రత్తలను స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ దృష్టికి తీసుకెళ్తున్నానని తెలిపారు. ఎమ్మెల్యే సూచనలను తీసుకుని రైతులకు నిత్యమూ అందుబాటులో ఉంటున్నామని ప్రభాతవార్తకు తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు అయ్యప్ప, సంపత్,అరుణ్ తేజ, మల్లికార్జున రావు, అయ్యప్ప, %ఖ%. పుష్పలత, దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు

# వరి పంట పొలాలను పరిశీలిసిన ఎమ్మెల్యే ధర్మరాజు



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం( నిడమర్రు రావులపర్రు, ఉంగుటూరు, నాచుగుంట మరియు కైకరం గ్రామలలో అధిక వర్షాల వల్ల ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించిన ఉంగుటూరు ఎం ఎల్ ఏ పత్సమట్ల ధర్మరాజు జనసేన నాయకులు వట్టి పవన్ పాల్గొన్నారు భారీ వర్షాల కారణంగా ఉంగుటూరు మండలం రావులపర్రు %ఉ% ఉంగుటూరు, నాచుగుంట, కైకరం గ్రామలలో ముంపునకు గురైన పంట పొలాలను ఆదివారంఉదయం ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు , వట్టి పవన్ స్థానికనాయకులు,అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు గ్రామాలలో కాలువల యొక్క గట్లు బలహీనంగా ఉండటంతో వాటిని పటిష్టం చేయాలని సూచించారు. ఏ ఏ గ్రామాలలో ఎంత మేరకు పొలాలు మునగకు గురయ్యాయని అధికారులను,రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో వర్షాల కారణంగా ఇటువంటి నష్టాలు కలుగకుండాపునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని వరద నీరు వేగవతంగా ప్రవహించేలా పలు కాలువ మార్గాలను సరి చేయిస్తామని అన్నారు. అనంతరం మాట్లాడుతూ అధికంగా వర్షాలు కురవటంతో ఎటువంటి నష్టం జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, అధికారులను కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు, నాయకులు, గ్రామ అధ్యక్షులు, అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యుడు కి ఐదు లక్షలు అందజేత



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం ఛానమిల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు దండు వెంకట సత్య నారాయణ కుమారుడు దండు వెంకట శివ రాజు ఇటీవల ప్రమాదవ శాత్తు చనిపోవటంతో ఈ రోజు వారి కుటుంబ సభ్యులకు ఉంగుటూరు నియోజవర్గం ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజు జనసేన పార్టీ తరుపున 5 లక్షల రూపాయల భీమా చెక్కును అందజేయటం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఒక్క జన సైనికుడు క్రియాశీలక సభ్యత్వం చేయించుకోవాలని సభ్యత్వాల వల్ల కుటుంబ రక్షణ ఉంటుందని ముందు జాగ్రత్తగా జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రతి ఒక్క జన సైనికుడు ముందు జాగ్రత్త వహించాలని ఈ సభ్యత్వాలు ప్రతి ఒక్కరూ సభ్యత్వసం 500 రూపాయలు కంటి చేరాలన్నారు మీ గ్రామ జన సేన నాయకులు సభ్యత్వాలు కట్టించుకుంటారని వారి దగ్గర మీరు కట్టాలని అన్నారు ఆయన వెంట వట్టి పవన్ బాసిరాజు మురళి జనసేన నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# వర్జీనియా పొగాకు రైతులకు న్యాయం చేస్తాం...!
## - ఎంపీ మహేష్‌కుమార్

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వర్జీనియా పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం, వాణిజ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి వారికి న్యాయం చేస్తానని ఏలూరు ఎం.పీ పుట్టా మహేష్‌కుమార్ హామీనిచ్చారని టీడీపీ పట్టణాధ్యక్షుడు రావూరి కృష్ణ సోమవారం తెలిపారు. ఏలూరు ఎం.పీ మహేష్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌లు పోలవరం ముంపు గ్రామాలను సందర్శించడానికి వెళ్ళిన సందర్భంలో జంగారెడ్డిగూడెం వారి ఇరువురిని మర్యాదపూర్వకంగా కలిసి పొగాకు రైతాంగం సమస్యలను వివరించానని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో అదనంగా పండించిన పొగాకుపై అపరాధ రుసుము విధించకుండా తగు చర్యలు తీసుకోవాలని విన్నవించినట్లు తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో వర్షాల వల్ల ప్రజాసమస్యలు, ఇబ్బందులు గురించి తెలిపామన్నారు. వీటి పరిష్కారానికి ఎం.పీ, ఎమ్మెల్యేలు ఇరువురు సంబంధిత అధికారులను ఆదేశించారన్నారు. నాయకులు పెనుమర్తిరామ్‌కుమార్, తూటికుంట రాము, అల్లూరి రామకృష్ణ, గుమ్మడి ప్రసాద్, కుక్కల మాధవరావు, సురేష్, షేక్ యాకూబ్, గొల్లపూడి రమేష్, పాకనాటి



కాశి, శీలం గోపీ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## తమ్మిలేరు రిజర్వాయర్‌ను సందర్శించిన తహసీల్దార్ గోపాలకృష్ణ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తమ్మిలేరు చూడటానికి వచ్చే పర్యాటకుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని చింతలపూడి తహసీల్దార్ పీవీవీ.గోపాలకృష్ణ తమ్మిలేరు రిజర్వాయర్ సిబ్బందికి సూచించారు. చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం వద్ద గల తమ్మిలేరు రిజర్వాయర్‌ను సోమవారం తహసిల్దార్ గోపాలకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ్మిలేరు రిజర్వాయర్ నిండుకుండలా తలపిస్తోందన్నారు. తమ్మిలేరు రిజర్వాయర్‌లో ఏఈఈ పరమానందాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ్మిలేరులోకి సోమవారం నాటికి కాచ్‌మెంట్ ఏరియాలో వర్షం, ఎగువ నుంచి వస్తున్న వరద 1800 క్యూసెక్కులుగా ఉన్నట్లు తెలిపారు. పూర్తి స్థాయి



నీటి నిల్వ సామర్థ్యం మూడు టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 1.720 టీఎంసీలుగా ఉందని ఏఈ పరమానందం తెలిపారు.

# ముంపు ప్రమాద బాధితులను ఆదుకుంటాం



భీమవరం జులై 22 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలోని మెంటేవారితోట, దుర్గాపురంలోని ముంపుకు గురైన ప్రాంతాలలోని బాధితులను ఆదుకుంటామని టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి అన్నారు. కృష్ణ బలిజ సేవా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, టీడీపి బిసి సాధికారిత కమిటీ డైరెక్టర్ గంటా త్రిమూర్తులు సౌజన్యంతో 300 మంది బాధితులకు ఆహార బోజనాలను అందించారు. పార్థసారధి మాట్లాడుతూ వర్షాలతో యనమదుర్రు డ్రైన్ కీ ఇరువైపులా ఉన్న లోతట్టు ప్రాంతా నివాసాలలో నీరు చేరడంవల్ల వారికి పునరావస కేంద్రంలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముంపు లేకుండా శాశ్వత పరిష్కారానికి ఎన్డీఏ ప్రభుత్వం దృష్టికి ముంపు ప్రాంతాల సమస్యలను వివరించి ముంపు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. త్రిమూర్తులు, మాజీ కౌన్సిలర్లు ఎద్దు ఏసుపాదం, మెంటే గోపి, మైలబత్తుల ఐజాక్ బాబు, మద్దుల రాము మాట్లాడుతూ మరో రెండు రోజులపాటు బాధితులకు అవసరమైన భోజనాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమా బేగం, ఎండి షబీనా, తోట సురేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# తొమ్మిది మందికి పదోన్నతి

ఏలూరు సిటీ, ప్రభాతవార్త : ఏలూరు నగరపాలక సంస్థలో పని చేస్తున్న పబ్లిక్ హెల్త్ లోని 8 మందికి, ఇంజన్ సెక్షన్ మజ్దూర్ ఒకరికి మొత్తం 9 మందికి 2022 మార్చి 30 హెవీ వెహికల్స్ డ్రైవర్స్ గా పదోన్నతి నగరపాలక సంస్థ మేయర్ ఉత్తర్వులిచ్చారు. గత రెండు సంవత్సరాల నాలుగు మాసాలుగా పదోన్నతి పొందిన డ్రైవర్ 9 మందికి పదోన్నతి వేతనం కానీ ఇంక్రిమెంట్లు హడాక్ ఇంక్రిమెంట్లు ఇవ్వటం లేదని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు ఆరోపించారు. తక్షణమే 9 మంది డ్రైవర్లకు పెరిగిన వేతనాలు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరుతూ నగరపాలక సంస్థ కార్యాలయ వేదిక ఏఐటీయూసీ అనుబంధ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేసి అడిషనల్ కమిషనర్ గారికి వినతి పత్రం జరిగింది. ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 9 మంది డ్రైవర్లకు పదోన్నతి వేతనాలు మరియు ఇంక్రిమెంట్లు ఇవ్వడంలో హెల్త్ సెక్షన్ సూపరెంటెంట్ మరియు ఇంజనీరింగ్ సెక్షన్ డి ఈ తాతబ్బాయి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తక్షణమే కమిషనర్ జోక్యం చేసుకొని 9 మంది డ్రైవర్లకు పదోన్నతి వేతనాలు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని లేని పక్షంలో స్థానిక శాసనసభ్యులు ఉన్నత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఆందోళన ఉదృతం చేస్తామని వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు మాట్లాడుతూ పదోన్నతి పొందిన డ్రైవర్లు విషయంలో అధికారుల యొక్క నిర్లక్ష్యాన్ని విడనాడి సమస్యను త్వరితిగతిన పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందికి సంక్రాంతి పండుగ సందర్భంగా బోనస్ ప్రకటించిందని ఏలూరు కార్పొరేషన్ లో పబ్లిక్ హెల్త్ అవుట్సోర్సింగ్ సిబ్బందికి బోనస్ చెల్లించారని ఇంజనీరింగ్ విభాగం పనిచేస్తున్న సిబ్బందికి చెల్లించలేదని వారికి కూడా తక్షణమే చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి నాగేశ్వరరావు ఎస్ శ్రీనివాస్ ఎస్ ఎం వి సుబ్బారావు డ్రైవర్లు మెరుగు గోవిందు గోరాకుల దుర్గారావు గాడి అప్పారావు అంతర్వేది శేఖర్, కునుగుపాటి ప్రసాదు, తాడేపల్లి శేఖర్, ఏబి ఆంథోని పాల్ , దనికొండ అప్పారావు, పంతం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులు పై దృష్టి సారించండి



చాట్రాయి, జులై22, ప్రభాతవార్త : వరి నాట్లు మొదలవుతున్నందున రైతులు సేంద్రియ ఎరువులు పై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి శివ శంకర్ చెప్పారు. మండలంలో పలు గ్రామాల్లో వరి నాట్లు వేసే విధానాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి నాట్లు వేసేటప్పుడు మెలకువలు పాటించాలని చెప్పారు. చాట్రాయి మండలంలో ఖరీఫ్ సీజన్ లో గాను 11,500 ఎకరాలు వరి సాగు అవుతుందని చెప్పారు. వరి నాట్లు వేసే సమయంలో రైతులు ఖచ్చితంగా ఐదు సెంట్లు కు 2 కేజీలు నత్రజని, ఒక కేజీ బాస్వరం, ఒక కేజీ పొటాష్ ను ఇచ్చే ఎరువులు దుక్కిలో వేసుకోవాలని చెప్పారు. జింక్ లోపాన్ని గమనిస్తే రెండు గ్రాములు జింక్ సల్ఫేట్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా ఐరన్ లోపం గమనిస్తే లీటర్ నీటికి 20 గ్రాములు అన్న బేరి, రెండు గ్రాములు నిమ్మ ఉప్పు కలిపి పిచికారి చేయాలని చెప్పారు. పచ్చిరొట్ట ఎరువులు పూత రాకముందే దిక్కులో కలియ దున్నాలని అప్పుడే భూమిలో సారం పెరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా పశువులు ఎరువు, వర్మీ కంపోస్ట్ సురేంద్రియ ఎరువుల వల్ల భూమి యొక్క భౌతిక రసాయనిక జీవన పరిస్థితి మెరుగుపడుతుందని చెప్పారు భూసారాన్ని పెంపొందించేందుకు సేంద్రియ ఎరువులు హెక్టార్ కు 20 నుండి 40 కేజీలు నత్రజని, 10 నుండి 15 కేజీలు భాస్వరం, 30 నుండి 40 కేజీలు పొటాష్ వినియోగించుకోవాలని చెప్పారు. పంటలో ఏమైనా తెగుళ్లు కనపడితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# మీసేవ వెబ్‌సైట్‌ను వెంటనే పునరుద్ధరించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మీ సేవ వెబ్‌సైట్‌ను వెంటనే పునరుద్ధరించాలని, వివిధ సర్టిఫికెట్లు కోసం విద్యార్థులు అనేక ఇక్కట్లు పడుతున్నారని డీవైఎఫ్ఐ ఏలూరు జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జంగారెడ్డిగూడెంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆన్‌లైన్ సేవలను తక్షణమే కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## యనమదుర్రు డ్రైన్ ఉధృతి తో వరిచేలు మునక



అత్తిలి – జులై 22( ప్రభాత వార్త ): యనమదుర్రు డ్రైన్ పొంగి ప్రవహించటం తో దువ్వ దిగువ గ్రామాలైన వరిగెడు , గుమ్మంపాడు , బల్లిపాడు , తిరుపతిపురం గ్రామాలలోని పంట పొలాలు నీట మునిగాయి. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ఊడ్చిన వరి చేలు నీట ముని గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. తిరుపతిపురం నుండి వరి చేలు సముద్రాన్ని తలపించేలా నీటితో నిండి ఉన్నాయి . కనుచూపు మేరలో నీరులేని ప్రాంతం లేదు. తిరుపతిపురం నుండి బి. కొండెపాడు వెళ్లే రహదారి నీటమునిగి పోయింది. రోడ్ పరిసరాల్లో నివసించేవారు వరదకు పాములు కొట్టుకు వస్తున్నట్లు తెలిపారు. గ్రామం వెంబడి వెళ్లే ఆరుదలకోడు ,వరదనీరుతో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వరద ఉధృతి పెరిగితే గ్రామం లోకి నీరు వస్తుందని ఆందోళనచెందుతున్నారు.

## నేటి నుండి ఆధార్ ప్రత్యేక క్యాంపులు

చాట్రాయి, జులై 22,ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో వివిధ గ్రామాలలో ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి మంగా కుమారి చెప్పారు. ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు నూతన ఆధార్ నమోదు కార్యక్రమానికి క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈనెల 23 న చాట్రాయి, చనుబండ సచివాలయాలలో 24న పోలవరం చిన్నంపేట సచివాలయంలో, 25న మర్లపాలెం బూరుగుగూడెం సచివాలయంలో, 26న చిత్తపూరు చీపురుగూడెం సచివాలయంలో, 27న జనార్ధనవరం కోటపాడు సచివాలయాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు క్యాంపు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# విద్యుత్ మీటర్ రీడర్ల సమావేశం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్ల పశ్చిమగోదావరి జిల్లా సమావేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక పూర్తి భవనంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో మీటర్ రీడర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీటర్ రీడర్లకు చాలా అన్యాయానికి గురి చేసిందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం మీటర్ రీడర్లకు న్యాయం చేయాలనీ కోరారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివారెడ్డి మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా లో మీటర్ రీడర్స్ కు పిస్ రేట్ సక్రమంగా కాంట్రాక్టర్లు చెలించటలేదని యాజమాన్యానికి ఎన్ని సారులు చెప్పిన పట్టించుకోలేదని తెలిపారు. మీటర్ రీడర్ల జీతాలు స్కానింగ్ అవ్వలేదని, ఫోటో ఇమేజ్ సరిగా రాలేదని ఇంకా ఎన్నో సాకులు చెప్పి యాజమాన్యం కూడా జీతాలలో కోతలు విధుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మీటర్ రీడర్లందరు ఐక్యమత్యంతో పోరాడాలని ఆయన కోరారు. శ్రీనివాస్ డాంగే మాట్లాడుతూ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పిస్ రేట్ రద్దు చేయాలని మీటర్ రీడర్లలో ఐటీఐ చదివిన వారికి ఆపరేటర్ గా నాన్ ఐటీఐ



చదివిన వారికి విద్య అర్హతను బట్టి వారికి విద్యుత్ సంస్థలోనే ఉద్యోగం కల్పించాలని అలాగే మార్చి నెలలో ఇచ్చిన ఎస్క్రో అకౌంట్ మరియు మినిట్స్ ని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఏలూరు జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మేటర్ రిడర్స్ సంఘానికి నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్ , డివిజన్ నాయుకులు మరియు మీటర్ రీడర్లు పాల్గొన్నారు

## సేవా చేయడం.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం భగవత్ సేవ
### ముంపు బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ

భీమవరం జులై 22 ప్రభాతవార్త : సేవా చేయడం ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం భగవత్ సేవతో సమానమని ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం మెంటే వారి తోటలోని ముంపు బాధితులకు 250 మందికి దాతలు రవీంద్రా కమర్షియల్స్ కార్పొరేషన్ వేగేశ్న రంగరాజు దాతృత్వంతో ఆహార పొట్లాలను అందించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గత రెండు రోజులుగా దాతల సహకారంతో బాధితులకు ఆహార భోజనాలను అందిస్తున్నామని, మరో రెండు రోజులపాటు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎద్దు ఏసుపాదం,



లయన్స్ క్లబ్ పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, తోట సురేష్, రాంబాబు, వీఆర్వో అడవి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై మోకాళ్ళ లోతు నీళ్లు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

నిడమర్రు ప్రభాతవార్త : నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిడమర్రు వెంకటాపురం ఆర్ అండ్ బి ప్రధాన రహదారి రోడ్డు పల్లవి అవడంతో సాకు రేపు బట్టలు ఉతికి చెరువు నుండి రోడ్డుకు అటు వైపున ఉన్న వెంకటాపురం వెంగమాంబ చెరువులోకి నీరు ప్రవహించున్నాయి రోడ్డు అవతల నుండి ఇవతలకి వెళ్లడంతో రోడ్డు మునిగి ఆ రోడ్డుపై రాకపోకలు చేస్తున్న వాహనదారులు గ్రామస్తులు మోకాళ్ళ లోతు నీళ్లలో ప్రయాణాలు సాగిస్తున్నారు వాహనాల పై వెళ్లే మహిళలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళుతున్నారు దీనిపై ఆర్ అండ్ బి అధికారులు కానీ పంచాయతీ అధికారులు కానీ స్పందన లేదు గత మూడు రోజుల నుండి ఇదే పరిస్థితి ఇప్పటికైనా ఆర్ అండ్ బిఅధికారులు స్పందించి రోడ్లపై నీళ్లు నిలువ ఉండకుండా ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు అంటున్నారు

## నిడమర్రు లో కచ్చా డ్రైన్లను తీయిస్తున్న గ్రామపంచాయతీ

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం నిడమర్రు గ్రామంలో మురుగునీరు వెళ్లే మార్గాలు పూడిక పోవడంతో నిడమర్రు గ్రామ సర్పంచి పొట్నూరి ఉమామహేశ్వరరావు కార్యదర్శి. నరసింహ స్వామి ఎక్కడికక్కడ రోడ్లపై నీళ్లు నిల్వ ఉండటంతో కచ్చా డ్రెన్ లను తవ్వించడం జరుగుతున్నది నిడమర్రు నడి వీధి కన్నాజి వారి వీధి నుండి గ్రామ సంఘ రోడ్డు వరకు కచ్చా డ్రెన్లను మురుగు వెళ్లే రోడ్ల పక్కన ఉన్న మట్టి దెబ్బలను చెత్త చెదారం తొలగించడం జరిగినది గ్రామపంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీకి తగినంత నిధులు లేకపోవడంతో డ్రైలను తొలగించలేకపోతున్నామని అయితే ఇటీవల నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడ నీరు నిలవ ఉండడంతో ప్రజలకు అంటూ రోగాలు డయేరియా లాంటి వి విష జ్వరాలు ప్రభలతాయని తొలగిస్తున్నట్లు తెలియజేశారు


# గురు బోధనలతోనే మంచి నడవడిక - ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

కైకలూరు జులై 22 (ప్రభాతవార్త) : గురు బోధనలతోనే మంచి నడవడిక సాధ్యపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. ప్రథమంగా మండవల్లి మండలం లోకుమూడి దత్తాశ్రమం నందు గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని క్షిప్ర గణపతి పూజ, దత్తాత్రేయు పూజ, చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ తమ్మిలి విట్టల్ రావు లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పూజలనంతరం దత్తాశ్రమం నుండి ఓమౌజయాః భక్తులు సుమారు 500 మంది ర్యాలీగా కైకలూరు పట్టణంలోని సిఎన్ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్న



శ్రీశ్రీశ్రీ పరమ పూజ్య మహా ప్రేమావతార స్వయంభూః ఆది పరబ్రహ్మ జైమహావిభోశ్రీః వద్దకు తరలి వెళ్లారు. ప్రథమంగా ఓమౌజయాః కు హోమాలు, అర్చనలు, భజనలు కీర్తనలు చేసారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యం, ధర్మం, ధ్యానం ద్వారా జీవన గమ్యం ఏర్పరచుకోవాలని చెప్పారు. వేదవ్యాసుడి ఉపదేశాన్ని పాటించాలని, గురువుల పట్ల గౌరవంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో దత్త ఆశ్రమం ఎగ్జిక్యూటివ్ ట్రష్టి గురజాడ ఉదయ్ శంకర్,ఓమౌజయాః నిర్వహకులు వి శ్రీదేవి, ఎంవి సత్యనారాయణ, డాక్టర్ ప్రశాంతి, యల్ సత్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది ఓమౌజయాః స్వామివారు సాంకేతిక కారణాలు వలన రాలేకపోయినట్లు వారు భక్తులు తెలిపారు.

# భద్రాచలం నీటిమట్టం పెరుగుదల హెచ్చరికలు జారీ.
## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం జూలై 22 ప్రభాతవార్త :గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై గోదావరి వరద పరిస్థితి పై సమీక్షించారు. భద్రాచలం నుండి దిగువకు వదులుతున్న వరద నీటితో వశిష్ట గోదావరి నీటిమట్టం గంట గంటకు పెరుగుచున్నదన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్యం, ఫైర్ తదితర శాఖల అధికారులు పూర్తి అప్రమత్తతతో ముందస్తు చర్యలను యుద్ధ ప్రాతిపతిపదికన పూర్తి చేయాలన్నారు. ప్రాణ, ఆస్తి, జంతు నష్టాలు ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని ఆదేశించారు. జల వనరుల శాఖ అధికారులు గోదావరి వరద పోటు సాధారణ స్థాయికి వచ్చేవరకు నిరంతర పర్యవేక్షణ, ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. గోదావరి గట్లు బలహీనంగా ఉన్నచోట ముందే చర్యలు చేపట్టాలని, గట్లు పరిస్థితిని ఒకటికి, రెండుసార్లు తనిఖీ చేసి అవసరమైన ఇసుక బస్తాలు, తడికలు, వెదురు బొంగులు, జెసిబిలు, తదితర వాటిని ముందుగానే అన్ని పాయింట్లులో సిద్ధంగా ఉంచాలన్నారు. మరిముఖ్యంగా గట్లు పటిష్టతకు అవసరమైన మనుషులను సిద్ధం చేసుకుని వారి కాంటాక్ట్ నెంబర్లను సంబంధిత స్పెషల్ ఆఫీసర్స్ కు,తాహసిల్దార్లకు కూడా అందజేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో గట్లకు గండి పడే పరిస్థితులు రాకూడదని గట్టిగా స్పష్టం చేశారు. విద్యుత్ వైర్లు వేలాడడం కారణంగా ఒక్క ప్రాణికి హాని కలిగినా ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, సంబంధిత అధికారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా అవసరమైన సామాగ్రిని ముందుగానే సమకూర్చుకుని సిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారిని ఆదేశించారు. అవసరమైన బోట్లు, గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు ను ముఖ్యమైన పాయింట్లు లో సిద్ధంగా ఉంచాలని జిల్లా అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. కనగాయలంకలో నాలుగు బోట్లను, గజ ఈతగాళ్లను ఇప్పటికే సిద్ధంగా సిద్ధంగా ఉంచడం జరిగిందని అగ్నిమాపక అధికారి తెలిపారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న నారుమళ్ళు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అలాగే ఉద్యానవన పంటలు ఏమైనా దెబ్బతిన్నాయా అని ఆ శాఖ అధికారిని ప్రశ్నించగా ప్రస్తుతానికి నీటి ముంపులో మాత్రమే ఉన్నాయని బదులిచ్చారు. ఇప్పటివరకు ఎన్ని మెడికల్ క్యాంపులు నిర్వహించారు, పాము, కుక్క, తేలు మందులు అందుబాటులో ఉన్నాయా అని డిఎంహెచ్వో ను ప్రశ్నించారు. ఇప్పటివరకు 24 మెడికల్ క్యాంపులను నిర్వహించడం జరిగిందని, అవసరమైన అన్ని ముందులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. తాగునీటికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది తలెత్తకూడదని, అవసరమైన వాటర్ ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. గోదావరి వరద కారణంగా ఊహించని పరిణామాలు ఏర్పడితే అధికారులందరు సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ ఈఈ దక్షిణామూర్తి, విద్యుత్ శాఖ ఈఈ పి.అహ్మద్ ఖాన్, డిఎం అండ్ హెచ్ ఓ డా. డి మహేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి ప్రసాద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మురళీకృష్ణ, డిపిఓ విక్టర్, సివిల్ సప్లైస్ డి.ఎం టి.శివరామ్ ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, ఉద్యానవన శాఖ అధికారి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ చందన దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూరు శివారు ప్రాంత సమస్యలు పరిష్కరించండి

అత్తిలి – జులై 22( ప్రభాత వార్త ): రాష్ట్రంలో తుఫాను కారణంగా గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోస్త నీ కాలువ పొంగి పల్లపు ప్రాంతాలు నీట మునిగాయని సిపిఎం పార్టీ వేల్పూరు గ్రామ కమిటీ తెలిపింది. స్థానిక సాలిపేట ,గణపతి నగరం శివారు నీట మునిగిన ప్రాంతాన్ని సిపిఎం బృందం పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు మాట్లాడుతూ గ్రామంలో లాకులు వద్దనుండి రేలంగి వంతెన సమీపంలో ఉన్న గంగమ్మ గుడి వరకు గత 30 సంవత్సరాలకు పైగా ఆధునీకరణ పనులు చేపట్టకపోవడం వలన గోస్తనీ కాలువలో తూడు, గుర్రపు డెక్క, వంటి చెత్త చేదారం పెరిగి పోయి ప్రతిసారి వర్షాలకు ఈ ప్రాంతం నీట మునిగి పోతోందన్నారు. నీరు వెళ్లే డ్రైనేజీ మార్గం లేక మురుగు నీరు నిల్వ ఉండడం వలన దుర్వాసన తో పాటు దోమలు విపరీతంగా పుట్టుకొస్తున్నాయని తెలిపారు. డెంగ్యూ.మలేరియా. టైఫాయిడ్ వంటి జ్వరాలు ఎక్కడ వ్యాపిస్తాయోనని ఆ ప్రాంత ప్రజలు భయపడుతున్నారని వీరభద్ర రావు చెప్పారు. . ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో సిసి రోడ్డు, డ్రైనేజీ ,మంచినీటి కుళాయిలు వంటి మౌలిక వసతులు కల్పించి ఆ ప్రాంతంలో



ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగా తక్షణం బ్లీచింగ్ చల్లించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి వాసా వెంకటేశ్వరరావు. విశ్వనాథం సుబ్బారావు. కుడక వీరభద్ర రావు. పితాని మదన్ మోహన్ రావు. అందే సుబ్బారావు. గూడూరి నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు .

# మనం తినేది విషమా.. ఆహారమా?



చాలామంది వండుకునే తీరిక లేక తరచూ బయట తింటారు. జ్వర వచ్చిందని ఆసుపత్రికి వెళ్తే కలుషితాహారం, నీటి వల్ల వ్యాధు బారిన పడతారు. ఇది తీవ్ర స్థాయిలో కిడ్నీలపైనా ప్రభావం చూపిస్తాయి. మనలో చాలామంది సాయంత్రమైతే చాలు వేడివేడిగా తినాలని బయటకు వెళ్తుంటాం, నచ్చిన వంటకాలను ఇంటికే ఆర్డర్లు పెట్టు కుంటాం. కానీ వాటి రుచి గురించే తప్ప నాణ్యత, శుభ్రతల్ని పెద్దగా పట్టించుకోం. ఫలితంగా తీవ్ర అనారోగ్యాలు కొనితెచ్చుకుంటున్నాం.

**కలుషిత ఆహారంతో...** బ్యాక్టీరియా, వైరస్, రసాయనాలు వంటి హానికరమైనవి ఆహార ఉత్పత్తుల్లోకి చేరితే అవి కలుషితం అవుతాయి. ప్రాసెసింగ్, రవాణా, స్టోరేజ్, వండేటప్పుడు, నిల్వ చేసేటప్పుడు.. ఇలా ఎప్పుడైనా సరే ఈ పరిస్థితి ఎదురుకావొచ్చు. సరైన పరిశుభ్రతా పద్ధతులు పాటించకపోవడం, పరుగు మందుల వినియోగ, రుచి కోసం వాడే రసాయనాలు ఇందుకు దారి తీయొచ్చు. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అధికారుల నివేదిక ప్రకారం– మన దేశంలో సుమారు 527 రకాల ఉత్పత్తుల్లో క్యాన్సర్ కారకమైన ఇథలీన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటోందట. వీటిల్లో నిత్యం మనం వాడే పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, గుడ్డు వంటివెన్నో ఉన్నాయి. ఇక, సరిగా ఉండకని మాంసం, సీఫుడ్‌లో ఉండే సాల్మోనెల్లా, కాంపీలోబ్యాక్టర్, ఈ–కోలీ వంటి బ్యాక్టీరియాలు జీర్ణాశయ ఆరోగ్యాన్ని పాడుచేస్తామయి. అలానే, ఆహార పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ చేయడం వల్ల లేదా తేమతో వచ్చే బూజు (అఫ్లాటాక్సిన్) కొన్ని సార్లు ప్రాణానికి ప్రమాదకరంగా మారుతుంది. కాడ్మియం, సీసం.. వంటివి ఒంట్లో చేరితే, కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాలతో పాటు రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది. అవన్నీ మహిళల పునరుత్పత్తి సామర్థ్యంపైనా తీవ్ర ప్రభావం చూపుస్తాయి.

**వంటగది పాఠాలు...** ఫ్రిజ్‌లో పెడితే పదార్థాలు పాడైపోవు అనుకుంటారు చాలామంది. అందుకే కనిపించిందల్లా అందులోకి తోసేస్తారు . అవి చూడానడనికి రుచికీ బాగున్నా మన ఆరోగ్యాన్ని పాడు చేసే బ్యాక్టీరియా వాటిలో అభివృద్ధి చెదుతుంది. పాలు, పాల పదార్థాలు, మాంసం చేపలు.. వంటివాటిని బయట నుంచి తెచ్చిన రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టేయాలి. ముఖ్యంగా గడ్డకట్టి పదార్థాలను చల్లటి నీటిలో/ మైక్రోవేవ్ అవెన్‌లో పెట్టి కరిగించడం సురక్షితం. అలాకాకుండా వాటంతటవే కరిగిపోతయానుకుంటే అది గది ఉష్ణోగ్రత వద్దకు చేరే సరికి ఆయా పదార్థాల్లోని బ్యాక్టీరియా రెండింతలవుతుంది. ఇది ఆరోగ్యానికి ప్రమాదకరం.

- వండిన ఆహార పదార్థాలను గది ఉష్ణోగ్రతలో ఆరు గంటల కంటే ఎక్కువ సమయం ఉంచకూడదు. ఫ్రిజ్‌లో నాలుగు రోజుల కంటే ఎక్కువ పెట్టినవి తినొద్దు. వేడివి అరవై డిగ్రీల సెల్సియస్ అంతకంటే ఎక్కువగా, చల్లటివి నాలుగు డిగ్రీల కంటే తక్కవగా ఉండేలా చూసుకోవాలి.
- అసలే వర్షాకాలం ఆకుకూరలపై చిన్న చిన్న



పురుగులూ, జీవలు గుడ్డుపెడతాయి. వండుకోవడానికి ముందు వాటిని ఉప్పు, పసుపు వేసి బాగా శుభ్రం చేసి ఆరబెట్టాకే ఫ్రిజ్‌లో పెట్టాలి. తరవాత మరోసారి కడిగి వండుకోవాలి. వంటకు శుభ్రమైన నీటినే వాడాలి. సురక్షిత మంచినీటి వ్యవస్థ లేనప్పుడు ఆ నీటిని మరిగించి వాడొచ్చు లేదంటే అతిసారం ముప్పు ముంచుకొస్తుంది.
- పచ్చి మాంసం, కోడిగుడ్లు, చికెన్, చేపలు, వంటివాటి నుంచి క్రిములు త్వరగా వ్యాపించే ప్రమాదం ఉంది. బాగా ఉడికించాకే తినాలి. వీటిని కోసేందుకు, వాడే కటింగ్ బోర్డులు, కత్తులు, పాత్రలు కడికి ఉంచాలి.
- వండకుండా నేరు తినే పండ్లు, ఇతర పదార్థాల పైకి బ్యాక్టీరియా, ఫంగస్ చేరితే ఆరోగ్యానికి చేటు కాబట్టి వంటకాలు, పండ్లూ విడివిడిగా పెట్టాలి. ప్యాకేజ్ ఫుడ్‌ని కొనుగోలు చేసినప్పుడు లేబుల్స్ పరిశీలించి తీసుకోవాలి.
- కోడిగుడ్లు కడిగి పెట్టకూడదు. కడిగితే పెంకులోని సన్నని రంధ్రాలనుంచి బ్యాక్టీరియా లోపలికి చేరి అపాయానిన తెచ్చిపెడుతుంది. కాబట్టి, వండే ముందే కడగాలి.

# కేన్సర్ బాధితులకు అవగాహన కల్పిస్తూ..




**'పునర్జన్మ' దేవుడికి ధన్యవాదాలు చెబుతుంటారు కూడా. కానీ క్యాన్సర్ బాధితుల పరిస్థితే వేరు. మహమ్మారిని ఎదుర్కొనే క్రమంలో మారిన రూపం.. ఆ సంతోషాన్ని ఆవిరయ్యేలా చేస్తుంది. దీంతో ఆత్మవిశ్వాసమూ కోల్పోతారు. వారిని తిరిగి ధైర్యంగా నిలబడేలా చేస్తోంది ఆకృతి గుప్తా. అదెలాగో తెలియాలంటే ఆమె కథ తెలుసుకుందాం..**

ఆకృతిది ఢిల్లీ. అప్పుడామెకు 17 ఏళ్లు. ఇంటర్ పరీక్షలకు సిద్ధమవుతోంది. కానీ వాటికంటే పెద్ద సవాలు ఆమె ముందు నిలిచింది. వాళ్ల నాన్నకి క్యాన్సర్. ఆ వార్తను నమ్మేలోపే బతికే అవకాశాలు చాలా తక్కువ. ఆశలు వదులుకోవడం మేలన్నారు డాక్టర్లు. అది వినగానే భయంతో బిగుసుకుపోయింది ఆకృతి. కానీ ఆమె, వాళ్లమ్మ ధైర్యం కోల్పోవద్దు అనుకున్నారు. అయినా చికిత్సలో భాగంగా తండ్రి అనుభవిస్తోన్న నరకాన్ని చూసి భయపడేవారు. అది గమనించారేమో తండ్రి వేరే వ్యాపకాలపై దృష్టి పెట్టాలనుకున్నారు. ఇంకెవరికైనా సాయపడుతుందని తన క్యాన్సర్ ప్రయాణాన్ని బుక్‌లో రాయడం మొదలుపెట్టారు. కానీ తెలియకుండానే ఆ పని ఆయనలో ఉత్సాహాన్ని నింపేది. అదిచూసి బాధిపతుల కోసం ఏదైనా చేయాలనుకుంది ఆకృతి. అప్పుడే ఈ మహమ్మారి బారినపడి ఉద్యోగం కోల్పోయిన ఓ వ్యక్తిని చూసింది. అసలే శారీరకంగా, మానసికంగా కుంగిపోతున్న వారిని ఆర్థిక ఇబ్బందులు మరింత దెబ్బతీస్తాయి. అది గమనించిన ఆమె ఓ ఎన్‌జివోతో కలిసి అలాంటివారికి సాయపడే పథకాలు, ఉపాధి మార్గాలను చూపించింది.

**అవగాహన కల్పిస్తూ...** తన సాయానికి ప్రతిఫలమా అన్నట్టు ఆశ్చర్యంగా సర్జరీతో వాళ్ల నాన్న గండం తప్పింది. అప్పటిదాకా భయంలో గడిపేసిందేమో.. ఒక్కసారిగా ఆకృతికి ఏడుపు తన్నుకొచ్చేసింది. క్యాన్సర్ బాధితులే కాదు, వాళ్ల కుటుంబీకులూ తెలియకుండానేఎంత మనోవేదనను అనుభవిస్తారో అర్థమైందామెకు. 'విన్ ఓవర్ క్యాన్సర్' అనే సంస్థతో కలిసి క్యాన్సర్, అది కుటుంబాలపై చూపే ప్రభావం, ఆ సమయంలో ధైర్యంగా ఉండాల్సిన అవసరం వంటివాటిపై అవగాహన కల్పించేది. అవసరమైనవారికి ఆర్థికసాయం అందేలానూ చూసేది. ఓ వైపు నాన్నని చూసుకోవడం, మరోవైపు చదువు, సేవ ఒకరకంగా తీరికలేని రోజుల్నే గడిపింది ఆకృతి అయినా బాధితుల కుటుంబాలతో తప్పక మాట్లాడేది. ఆ క్రమంలోనే ఆమెకు 'మా స్టెక్టమీ' చేయించుకున్న ఒకామెతో పరిచయమైంది. బ్రెస్ట్ క్యాన్సర్ కారణంగా ఆమెకు ఒక రొమ్ము తొలగించారు. దీంతో ఆ స్థానంలో వస్త్రాలు, కాగితాలు, బొమ్మలను పెట్టుకోవడం, దారాలతో గట్టిగా కట్టుకోవడం లాంటివి చేసేదామె. కానీ ఒరిపిడి వల్ల చర్మం గాయపడేది. అమ్మాయిలకు శరీరం పూర్తి మారిపోవడం ఎంత పెద్ద దెబ్బో అప్పుడే ఆమెకు తెలిసింది. దీనికి ఏదైనా పరిష్కారం కనిపెట్టాలనుకుంది ఆకృతి. చాలామంది క్యాన్సర్ నుంచి బయటపడితే 'హరియర్' అనేసానతరు కానీ..వాళ్లకు కావాల్సిన ధైర్యానినన ఎవరూ అందించరు. రొమ్ముకు సర్జరీ చేయించుకున్నవాళ్లే అందుకు ఉదాహరణ. మారిన రూపాన్ని కప్పిపుచ్చడానికి ఏవేవో చేస్తుంటారు. ఈ క్రమంలో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతారు. నిజానికి వీళ్లకి ప్రొస్థెసిస్ రొమ్ములు, ప్యాడెడ్ బ్రాలు దొరుకుతాయి. కానీ అవి ఖరీదు ఎక్కువ. కుటుంబానికి మరింత భారం కావొద్దని వాళ్లేమో నోరు తెరవరు. అమ్మ ఫ్యాషన్ డిజైనర్. తనతో కలిసి పరిశోధనలు చేసి, వివిధ వస్త్రాలతో వాళ్లకు సాయపడేలా బ్రెస్ట్ ప్రొస్థెసిస్‌లు తీసుకొచ్చా. వైద్యుల సలహాతో తగిన మార్పులు చేసి, వాటిని అందరికీ పంచామంటోంది ఆకృతి. వాటినఇ ఎయిమ్స్ స్వయంగా పరిశీలించడమే కాదు. తమ రోగులకోసం ఆరనడర్లనీ ఇచ్చింది. ఇవన్నీ చేసూనతనే టీస్, ముంబయి నుంచి సోషల్‌సైన్సెస్‌లో పిజి పూర్తిచేసింది ఆకృతి. ఆపై 2020లో 'కాన్‌ఫెమ్' ప్రారంభించి.. తక్కువ ధరకే సిలికాన్, ఫ్యాబ్రిక్ బ్రెస్ట్ ప్రొస్థెసిస్‌లు, విగ్‌లు, క్యాన్సర్ బ్రా, స్కార్ఫ్లు వంటివెన్నో తీసుకొచ్చింది. క్యాన్సర్ బాధతులతోపాటు దాన్నుంచి బయటపడినవారికి ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్, మెంటల్ వెల్‌బీయింగ్ థెరపీ, న్యూట్రిషన్ వంటి వివిధ అంశాలపై అవగాహన, తక్కువ ఖర్చుతో సెషన్లు ఇప్పిస్తోంది. ఒకప్పుడు. చిన్న పిల్లవి. ఇవన్నీ ఎందుకు? చదువుపై దృష్టిపెట్టు అనేవారంతా ఇప్పుడు నావల్ల ఎంతోమంది ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంటే ఆనందంగా ఉందనే 25 ఏళ్ల ఆకృతి వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుంచి గ్లోబల్ స్టూడెంట్ ఆంత్రప్రెన్యూర్, గత ఏడాది డయానా అవార్డు, తాజాగా యంగ్ ఆంత్రప్రెన్యూర్ వంటివెన్నో పురస్కారాలను అందుకుంది ఈమె 'టెడెక్స్ స్పీకర్ కూడా.

# కాఫీ, టీ ఎంత తాగాలంటే!


కాఫీ, టీ మంచిది కాదనే మాట అనేకసార్లు వింటుంటాం కదూ! అయితే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెనర్చ్ (ఐసిఎంఆర్) తాజాగా విడుదల చేసిన ఆరోగ్యసూత్రాలు ఇలా ఉన్నాయి.



- చాయ్ కానీ కాఫీ కానీ అదే మానేయ మనడం లేదు. కాకపోతే భోజన సమయంలో మంచిది కాదు. గంట ముందు లేదా తర్వాత తాగండి. కొందరు ఆహారం తీసుకునేటప్పుడు కాఫీ, టీలు తాగితే త్వరగా అరుగుతుందని, శరీరంలో పేరుకున్న నూనెను కరిగించేస్తుందని అనుకుంటారు అన్ని నిజం కాదు.
- అయితే కాఫీలో ఉండే టన్నిన్స్ ఐరన్స్ గ్రహించడగంలో తోడ్పడుతుంది. కనుక ఐరన్ లోపం ఏర్పడకుండా ఉంటుంది. ఎనీమియా రాదు. అయితే కాఫీ, టీల్లో కెఫిన్ ఉంటుంది కనుకన అది మోతాదు మించిన కొద్దీ మానసిక రుగ్మతలతో సహా అనేక అనారోగ్యాలువచ్చే అవకాశం ఉంది.
- పరగడుపున కాఫీ తాగడం చాలామందికి అలవాటు ఇది మంచిది కాదు, ఏమైనా తిన్న తర్వాతే తాగాలి.

# ఈ ఫ్యాన్ గాలిలో ప్రశాంతత..

బయట ఎండలో కాసేపు ఉంటే చాలు. సూర్యుడు మనలోని శక్తినంతా స్ట్రా వేసుకుని పీల్చుకున్నట్లే ఉంటుంది. అలాంటప్పుడు ఇంట్లోకి వచ్చీ రాగానే చల్లగాలి కావాలనుకుంటాం కదా! ఇప్పుడంటే ఎసిల వాడకం ఎక్కువయింది కానీ, నిజానికి టేబుల్ ఫ్యాన్ ఇచ్చే గాలి ప్రశాంతతే వేరు. బాగా చెమటలు పట్టి, ఉక్కపోతగా ఉన్నప్పుడు అలా ఫ్యాన్ ముందు ముఖం ఉంచితే చాలు. మనసంతా ఊహాలోకంలో రెక్కలు కట్టుకుని విహరి స్తున్న ట్లు అని పిస్తుంది. గిర గిరా తిరిగే రెక్కల గాలి, మనల్ని స్వేచ్ఛా లోకం లోకి తీసు కెళ్తుంది. అంతెం దుకు, హాయిగా సోఫాలో కూర్చుని కళ్లు మూసుకుంటే.. ఏదో సముద్ర తీరాన వీచే చల్లగాలే మనల్ని తాకుతున్నట్లు ఉంటుంది. ప్రస్తుతం హెయిర్ డ్రయ్యర్‌లు వచ్చాక మన దీన్ని పట్టించుకోవడం లేదు కానీ అంతకుముందు తలస్నానం చేశాక మన జుట్టుని ఫ్యాన్ దగ్గర ఆరబెట్టుకోవడం, ఆ ఎగురుతున్న జుట్టును చూసి చిన్నపాటి దేవకన్యగా ఫీలవడం అదో థ్రిల్. ఇక, చిన్నప్పుడు ఈ టేబుల్‌ఫ్యాన్ ముందు నిలబడి మాట్లాడితే.. జుయ్‌జుయ్‌మని శబ్దం రావడం..భలే సరదా ఆట ఏంటి? ఈ అనుభూతి మీకూ కావాలనిపిస్తోందా? అయితే, ఓసారి పంకా స్విచ్ ఆన్ చేయాల్సిందే!



# పొట్ట తగ్గాలా..



చాలామంది అమ్మాయిలు ఇబ్బంది పడే అంశాల్లో పొట్ట దగ్గర కొవ్వొకటి. అది తగ్గడం కోసం కడుపు మాడ్చుకోవడం, కెలొరీలు లెక్కేసుకొని తినడం, కిలోమీటర్ల కొద్దీ నడవడం వంటివెన్నో చేస్తారు. అవసరమైన పోషకాలు అందక కొత్త సమస్యలు తెచ్చుకుంటారు. అలా కాకూడదంటే కొన్ని అలవాట్లు చేసుకుని, క్రమంగా పాటించాలి అంటున్నారు నిపుణులు. అవేంటంటే...

- అల్పాహారం మానొద్దు. ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బొహైడ్రేట్లు, పీచు ఎక్కువగా ఉండే గుడ్లు, ఓట్స్, రాగి, తాజాపండ్లు, నట్స్ వంటివాటికి దానిలో చోటివ్వాలి. ఇవి మెటబాలిజాన్ని మెరుగుపరుస్తాయి. శరీరానికి కావల్సిన శక్తినివ్వడంతోపాటు జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తాయి. రోగనిరోధకతనూ పెంచుతాయి.
- రోజూ కొద్దిసేపైనా వ్యాయామానికి చోటివ్వాలి. మధ్యస్థ స్థాయి వాటికి వారంలో రెండున్నర. గంటలైనా కేటాయించాలి. కండలతో మాకేం పని అనుకోకుండా రోజూ కొంచెం సేపు బరువులు ఎత్తి దించండి. డంబుల్స్ వగైరా కొనాల్సిన పనిలేదు కానీ. రెండు వాటర్ బాటిళ్లతో చేసినా సరే! ఇంకా గుంజీళ్లనూ జోడించుకుంటే మేలు. ఇవి కొవ్వును కరిగిస్తూనే మెటబాలిజాన్నీ మెరుగుపరుస్తాయి.
- బోర్ కొట్టినా, ఒత్తిడి పెరిగినా చిరుతిళ్లవైపు మనసు మళ్లుతుంది. అందుబాటులో బాదం, తాజా పండ్లు, క్యారెట్, కీర వంటి కాయగూరల ముక్కలను దగ్గర ఉంచుకొని తింటే సరి. ఇవి ఆకలిని అదుపు చేయడమే కాదు, జీర్ణక్రియనీ మెరుగుపరుస్తాయి.
- నీళ్లు బాగానే తాగుతున్నారా? ఇదీ 'పొట్ట'కు కారణమే! కనీసం 2 లీటర్లు తాగుతున్నారో లేదో చూసుకోండి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేస్తూనే ఆరోగ్యాన్నీ మెరుగుపరుస్తాయి. మజ్జిగ, హెర్బల్ టీ, పండ్ల రసాల రూపంలో తీసుకున్నా మంచిదే. ఇంకా ఏం తింటున్నాం, తాగుతున్నాం అన్నది గమనించుకుంటే ఉండాలి. కాబట్టి, తినేటప్పుడు ఫోన్, టీ, పుస్తకాలను దూరంగా ఉండాలి.
- . చివరగా ఒత్తిడి కూడా ఈ సమస్యకు మూలమే. పైగా త్వరగా కొవ్వు కరగకుండా చేస్తుంది. కాబట్టి, ధ్యానం, బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు వగైరా చేస్తూ దాన్నీ అదుపులో పెట్టుకోండి. శారీరకరంగా, మానసికంగా ఆరోగ్యంగా అవ్వడమే కాదు.. పొట్టదగ్గర సహా అనవసరం కొవ్వు కరగడం ఖాయం.

# ఎవరు ధర్మాత్ముడు ?



ఒకసారి 'గురవర్యా! ధర్మాత్ముడైన రాజు ఎవరో కాస్త తెలియజేయండి అంటే సూతమహర్షిని అడిగాడో ముని. అప్పుడు లోకంలో ఎందరు రాజులున్నా ధర్మాతుడైన రాజు మాత్రం జన మేజయుడు. రాజు అన్ని పనులూ చేయనవసరం లేదు. కర్తవ్యాలను నిర్వర్తిసే చాలు. దేశరక్షణ మొదటిది. తాను కానీ, తన పరివారం కానీ ప్రజల కష్టాలు తీర్చడం రెండోది. వీటిని సమర్థంగా పోషించా డాయన. సంవత్సరం పొడవునా యజ్ఞయాగాదులు నిర్వహించి లోక శ్రేయస్సు కలిగించేవాడు. ఆయనోసారి సత్రయాగం తలపెట్టినప్పుడు ఆవరణను పరిచారకులు శుభ్రం చేయసాగారు. అప్పుడు సరమ దేవత కొడుకు సారమేయుడు శునక రూపం ధరించి అక్కడి ఏర్పాట్లు చూస్తున్నాడు. కుక్క యజ్ఞ భూమిలో ఉండటం అపశకునం కనుక దాన్ని రాజు సోదరులు శ్రుత, భీమ, ఉగ్రసేనులు గాయపరిచి తరిమేశారు. సరమకు విషమం తెలిసి రాజు వద్దకు వచ్చి 'ఏ తప్పు చేయాని నా బిడ్డ నీ తమ్ముళ్లు గాయపరిచారు కనుక నీకూ, నీ ప్రజలకూ, నీ సోదరులకూ పాపం కలుగుతుంది. దీనివల్ల ప్రకృతి వైపరీతానయలు కలుగుతాయి' అని శపించి వెళ్లింది. రాజు ఆలోచించాడు. అంటే వ్యాధులూ, వరదలూ, భూకంపాలూ రావచ్చు. అలాంటి ప్రమాదాలు సంభవించకుండా ప్రకృతిని ప్రసన్నం చేసుకోవాలనుకున్నాడు. సోమశ్రవుడు అనే పురోహితుడి సాయంతో వైపరీత్యాల నుంచి కాపాడుకున్నాడు. అందుకే మహాభారత కథ జనమేజయుడు, అతణ్ణి ధర్మమార్గన నడిపించిన శునకంతో ఆరంభమైంది. అదే కుక్క యమ ధర్మరాజు రూపంలో పాండవులను ధర్మమార్గన నడిపి భారతానికి సమాప్తం పలికింది. ఈ కారణంగానే భారతం ధర్మంతో, శునకంతో మొదలై అవే అంశాలతో పరిసమాప్తమ య్యింది. అందువల్ల శక్తి ఉంది కదాని బలహీనులను అవమానించకూడదు. అదే ఈ కథలో సందేశం అంటూ వివరించాడు సేతమహర్షి.

ఆధ్యాత్మికం

# పనిలో ఉన్నా ప్రేమగా !

**'బిజీ' ఎంత చిన్న పదం! కానీ ఇద్దరి మధ్యా దూరానికి కారణమయ్యే ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటంటే నమ్ముతరా? భార్యాభర్తలిద్దరూ సంపాదించక తప్పని రోజులివి. అలాగని పనిలోనే మునిగి తేలితే ప్రేమించిన వారు దూరమవుతారు. అలా కావొద్దంటే..**



ఇద్దరికీ రోజంతా పనితోనే సరిపోతుంది. క్షణం తీరిక దొరకదు అనే అనుకుందాం. సాయంత్రం కాసేపైనా మాట్లాడుకునే వీలు ఉంటుందిగా! ఆ సమయం భాగస్వామితో గడపండి. పనులు, ఆఫీసు, బంధువులు, స్నేహితుల సంగతులు అన్నీ పక్కన పెట్టేయండి. మీకు సంబంధించినవే మాట్లాడుకోండి. ఫోన్, టివిల జోలికీ వెళ్లొద్దు. ఒకరు మాట్లాడుతోంటే మరొకరు శ్రద్ధగా వినాలి. ఇది ఇద్దరి మధ్యా అన్యోన్నతను పెంచుతుంది. మనిషి ఎంత దూరంగా ఉన్నా.. టెక్నాలజీ మనసుల్ని దగ్గర చేస్తోంది కదాః దాని సాయం తీసుకోండి ఒక సమయం పెట్టుకోండి. వాయిస్ ఏదా వీడియో కాల్‌లో తప్పక మాట్లాడు కోండి. కాస్త ఖాళీ దొరికినప్పుడు తిన్నావా? ఈ రోజు చాలా పనుంది, నువ్వెలా ఉన్నావ్ ఇలా చిన్నదైనా మెసేజ్ లేదా వాయిస్ మెసేజ్ పంపండి. ఓ పువ్వు, మొక్క, పెయింటింగ్, భవనం.. ఆ రోజు చూసినవాటిల్లో ఏది నచ్చినా ఫొటో,న వీడియోల రూపంలో పంచుకోండి. ప్రతిక్షణం తన గురించి ఆలోచిస్తున్నారన్న భావన ఎందుటివారికి ఎంత భరోసానిస్తుందో!

ఒక్కోసారి శరీరంలోని కొన్ని వ్యవస్థలు గాడి తిప్పితే ఆ ప్రభావం చర్మంపై కూడా ఉంటుంది. ప్రత్యేకించి రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోతే పలు రకాల చర్మ సమస్యలు ఉత్పన్నమవుతాయి. రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉంటే శరీరంలో ఆక్సిజన్ సరఫరా శాతం క్రమంగా పెరుగుతుంది. శరీరంలోని హానికారక పదార్థాలు, విషతుల్యాలు తొలిగిపోతాయి. ఫలితంగా చర్మం లోలోపలి నుంచే నిగారింపును సంతరించుకుంఉంది అని సూచిస్తున్నారు సౌందర్య నిపుణులు. మరి వారు సూచిస్తున్నట్లు రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుచుకుని, అందంగా మెరిసిపోవాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

# అందానికి అయిదు చిట్కాలు..

**1. వ్యాయామం చేయండి..** వ్యాయామాలు, వర్కవుట్లను జీవనశైలిలో భాగం చేసుకుంటే శరీర ఆరోగ్యంతో పాటు చర్మంసౌందర్యాన్ని సంరక్షించుకోవచ్చు. వ్యాయామాలు చేయడం వల్ల హృదయ స్పందనల రేటు పెరుగుతుంది. ఫలితంగా శరీరంలో రక్త ప్రసరణ భాగుంటుంది. రన్నింగ్, యోగా, హై ఇంటెన్సిటీ ఇంటర్వల్ ట్రైనింగ్.. లాంటి వ్యాయామాలను వారంలో 5 రోజులు చొప్పున కనీసం 30 నిమిషాల పాటు చేస్తే రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరు మెరుగవుతుంది.



**2. హెల్దీ ఫుడ్....** చక్కెర ఉప్పు ఎక్కువగా ఉన్న పదార్థాలను ఆహారంగా తీసుకోకపోవడం ఎంతో ఉత్తమం. వీటి స్థానంలో ఆకుపచ్చని కూరగాయలు, సిట్రస్ పండ్లను డైట్‌లో భాగం చేసుకుంటే బాగుంటుంది. ఇందులో సమృద్ధిగా ఉండే ఫైబర్ రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంతోపాటు శరీరంలో రోగ నిరోధక శక్తి పెంచుతుంది.



**3. ఫ్లూయిడ్స్ ఎక్కువగా...** ఎలాంటి రసాయన ఉత్పత్తులు వాడకుండా సహజమైన పద్ధతుల్లో అందంగా మెరిసిపోవాలంటే మంచినీటికి మించిన సాధనం మరొకటి లేదు. చర్మ సౌందర్య నిపుణులు కూడా ఎక్కువగా ఇదే మాట చెబుతుంటారు. శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల విషతుల్యాలు, హానికారక పదార్థాలు పెరిగిపోతాయి. ఈ ప్రభావం ఉండేలా జాగ్రత్త పడాలి. ఈ క్రమంలో మంచి నీటితో పాటు కొన్ని రకాల ఫ్రూట్‌జ్యూస్‌లను తీసుకున్నా మంచి ఫలితముంటుంది.

**4. ఫేషియల్ మసాజ్..** కొన్ని రకాల ఫేషియల్ మసాజ్‌ల వల్ల కూడా చర్మం సహజంగా మెరుపును సంతరించుకుంటుంది. ఈ మసాజ్‌ల వల్ల ముఖం, చర్మంపై ఉండే లింఫ్ గ్రంథులపై మరనదన జరిగి ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు, విషతుల్యాలు తొలగిపోతాయి. అంతేకాదు. శరీరంలోని అన్ని భాగాలకు సక్రమంగా ఆక్సిజన్ అందుతుంది. ఫలితంగా చర్మం మృదువుగా, తాజాగా మారుతుంది. రోజూ కనీసం 10–15 నిమిషాల పాటు ఇలా ఫేషియల్ మసాజ్ చేసుకుంటే కొద్ది రోజుల్లోనే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మసాజ్ కోసం జేడ్ రోలర్ వంటి పరికరాలను కూడా వాడచ్చు.



**5. ఆ అలవాట్లను దూరం చేసుకోండి!...** స్మోకింగ్, మద్యపానం లాంటి అలవాట్లు ఉన్నవారు వీలైనంతవరకు వాటికి దూరంగా ఉండడం ఉత్తమం. ఇవి రక్త ప్రసరణ వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. ప్రత్యేకించి పొగాకు సంబంధిత పదార్థాలు రక్త ప్రవాహానికి అడ్డుపడతాయి. ఫలితంగా రక్తపోటు గుండెపోటు లాంటి సమస్యలకు లోను కావడంతో పాటు చర్మం నిగారింపును కోల్పోతుంది.

# ఇంగ్లండ్‌దే టెస్ట్ సిరీస్




## 2-0 తేడాతో విండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో భారీ స్కోరు నమోదు చేసింది. ట్రెండ్‌బ్రిడ్జ్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 241 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో 400కు పైగా స్కోరు చేసింది. 147 ఏళ్ల ఇంగ్లీష్ క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. ఇదే మ్యాచ్‌లో వెస్టిండీస్ సైతం తొలి ఇన్నింగ్స్‌లో 400కు పైగా స్కోర్ చేయడం విశేషం. ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఒకటి, రెండు, మూడు ఇన్నింగ్స్‌ల్లో 400కు పైగా స్కోర్లు నమోదు కావడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 425 పరుగులు చేయగా, వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 457 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 143 పరుగులు చేసింది. కాగా 385 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ యువ స్పిన్నర్ క్షయబ్ బషీర్ బాదేయడంతో (5/41) 143 పరుగులకే కుప్పకూలింది.

తొలి ఇన్నింగ్స్‌లో 400కు పైగా స్కోర్ చేయడంతో పాటు, 41 పరుగుల కీలకమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించిన విండీస్ సెకండ్ ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసింది. బషీర్‌తో పాటు, క్రిస్ వోక్స్ (2/28), అట్కిన్సన్ (2/49), మార్క్ వుడ్ (1/17) విండీస్ పతనాన్ని శాశించాయి. విండీస్ ఇన్నింగ్స్‌లో క్రెయిగ్ బ్రాత్‌వైట్ 47 పరుగులు, జేసన్ హోల్డర్ 37 పరుగులు, మికైల్ లూయిస్ 17 పరుగులు, జాషువ డసిల్వ 14 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు.

కాగా ఈ మ్యాచ్‌లో గెలుపుతో ఇంగ్లండ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో కైవసంచేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ 121 పరుగులు, సెకెండ్ ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ 51 పరుగులు చేసిన ఓలీ పోప్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో కవెమ్ హాడ్జ్ 120 పరుగులతో సెంచరీ చేసి ఆకట్టుకోగా, ఇంగ్లండ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ 109 పరుగులు, జో రూట్ 122 సెంచరీలతో సత్తా చాటారు.



## పంచ్‌కు పతకం పడేనా?

### ఒలింపిక్స్ ఆశల పల్లకిలో భారత్ బాక్సర్లు

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్ల పంచ్‌లకు పతకాలు పడతాయనే ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ సారి పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ నుండి 6గురు బాక్సర్లు అర్హత పొందారు. మహిళల 50 కేజీల విభాగంలో నిఖత్ జరీన్, 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్, 57 కేజీల విభాగంలో జైస్మిన్ లంబోరియా, 75 కేజీల విభాగంలో లవ్లీనాలు భారత్ తరపున ఒలింపిక్స్‌లో పోటీ పడుతున్నారు. ఇక పురుషుల 51 కేజీల విభాగంలో అమిత్ పంఘాల్, 71 కేజీల విభాగంలో నిశాంత్ దేవ్ గోదాలోకి దిగుతునారు. ఈ ఆరుగురిలో అమిత్, లవ్లీనాలకు ఇవి రెండో ఒలింపిక్స్ కాగా, నిశాంత్, నిఖత్, ప్రీతి, జైస్మిన్ తొలిసారి ఒలిపిక్స్‌లో ఆడనున్నారు. వరుసగా రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్‌పైనే అందరి దృష్టి ఉంది.

ఆసియా క్రీడల్లో, కామన్వెల్త్ గేమ్స్‌లో, ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పతకాలు నెగ్గిన నిఖత్ తొలి ప్రయత్నంలోనే ఒలింపిక్ పతకం సాధించే అవకాశాలు ఉష్కలంగా ఉన్నాయి. కాగా వందేళ్ల కంటే ఎక్కువ చరిత్ర ఉన్న ఒలింపిక్స్ బాక్సింగ్ క్రీడాంశంలో భారత్ నుండి తొలిసారి 1948 లండన్ ఒలిపింక్స్‌లో ఏకంగా ఏడుగురు బాక్సర్లు పోటీపడ్డారు. ఆతర్వాత 1952 హెల్సింకి ఒలింపిక్స్‌లో నలుగురు భారత బాక్సర్లు బరిలోకి దిగారు. అయితే ఈ రెండు ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు ఆకట్టుకోలేకపోయారు. హెల్సింకీ ఒలింపిక్స్ తర్వాత మరో నాలుగు ఒలిపింక్స్ క్రీడల్లో భారత్ నుండి ప్రాతినిధ్యం కరువైంది. మళ్లీ 1972 మ్యూనిక్ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు పోటీ పడ్డారు. అప్పటి నుండి ప్రతీ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో 75 కేజీల విభాగంలో విజేందర్ సింగ్ కాంస్య పతకాన్ని భారత్‌కు బాక్సింగ్‌లో తొలిసారి అందించాడు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో 51కేజీల విభాగంలో మేరీ కోమ్, 2020 టోక్యోఒలిపిక్స్‌లో 75కేజీల విభాగంలో లవ్లీనా బొర్గొహైన్ కాంస్యపతకాలు గెలిచారు.



## మహిళల టోర్నీలో రన్నరప్‌గా సహజ

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ 75వ మహిళల టోర్నీలో తెలంగాణకు చెందిన క్రీడాకారిణి యామలపల్లి సహజ డబుల్స్‌లో రన్నరప్‌గా నిలిచింది. అమెరికాలోని ఇండియనా రాష్ట్రంలోని ఇవాన్స్‌విల్లె పట్టణంలో ఈ టోర్నీ జరిగింది. డబుల్స్ ఫైనల్లో భారత్ నుండి సహజ-జపాన్‌కు చెందిన హిరోకో కువాటా జోడీ 2-6, 0-6తో స్పెయిన్‌కు చెందిన అలీసియా లినానా-అర్జెంటీనాకు చెందిన మెలానీ క్రివోజ్ ద్వయం చేతిలో ఓడిపోయింది. సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో సహజ 7-5, 2-6, 6-7 (6౹8)తో రష్యాకు చెందిన ఇరీనా షమనోవిచ్ చేతిలో పోరాడి ఓటమిపాలైంది.

## నైట్ రైడర్స్‌పై ముంబై ఇండియన్స్ విక్టరీ



### 4 వికెట్ల తేడాతో గెలుపు

### ప్లే ఆఫ్స్‌లోకి అర్హత

**న్యూఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024లో ముంబై ఇండియన్స్ న్యూయార్క్ వరుసగా రెండో ఏడాది ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. లాస్ ఏంజెలెస్ నైట్ రైడర్స్‌తో సోమవారం జరిగిన కీలక మ్యాచ్‌లో ఆ జట్టు 4 వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ముంబై ఇండియన్స్ ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పట్టుదలతో ఆడిన ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ఎట్టకేలకు విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. తొలుత బ్యాటింగ్‌న చేపట్టిన నైట్ రైడర్స్ రషీద్ ఖాన్ (4-0-22-3), నోష్తుష్ కెంజిగే (4-0-22-2), ట్రెంట్ బౌల్ట్ (4-0-38-2), రొమారియో షెపర్డ్ (4-0-30-1), కీరన్ పోలార్డ్ (1-0-0-1) ధాటికి 19.1 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌట్ అయింది. నైట్ రైడర్స్ ఇన్నింగ్స్‌లో ఆండ్రీ రసెల్ 21 బంతుల్లో 35 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలువగా, జేసన్ రాయ్ 23 బంతుల్లో 27 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, నితీష్ కుమార్ 15 పరుగులు, స్పెన్సర్ జాన్సన్ 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు, సునీల్ నరైన్ 6 పరుగులు, ఉన్ముక్త్ చంద్ 9 పరుగులు, డేవిడ్ మిల్లర్ 6 పరుగులు, సైఫ్ బదార్ 9 పరుగులు, కోర్నే డ్రై 1 పరుగులు, ఆలీ ఖాన్ ఒక్క పరుగు చేయకుండా నిరాశపరిచారు.

ఇక 131 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 17 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి విజయ తీరాలకు చేరింది. డెవాల్డ్ బ్రెవిస్ 19 బంతుల్లో 27 పరుగులు, 5 ఫోర్లు, నికోలస్ పూరన్ 28 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లతో ఓ మోస్తరు స్కోర్లతో రాణించగా, ఆఖర్లో పోలార్డ్ 12 బంతుల్లో 33 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో నాటౌట్‌గా వీర బాదుడు బాదాడు. నైట్ రైడర్స్ బౌలర్లలో నరైన్ 2 వికెట్లు, స్పెన్సర్ జాన్సన్, డ్రై, రసెల్, ఆలీ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ ఓటమితో లాస్ ఏంజెలెస్ నైట్ రైడర్స్ టోర్నీ నుండి నిష్క్రమించింది. వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్, టెక్సాస్ సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి.

## పసికూన నేపాల్‌పై పాక్ ప్రతాపం

**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా కప్‌లో పాకిస్థాన్ పసికూన నేపాల్‌పై తన ప్రతాపాన్ని చూపించింది. నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో భారత్ చేతిలో చిత్తుగా ఓడిన పాక్ నేపాల్‌పై విరుచుకు పడింది. నేపాల్ నిర్దేశించిన 109 పరుగుల లక్ష్యాన్ని పాక్ 11.5 ఓవర్లలోనే ఛేదించింది. తద్వారా గ్రూప్-ఏలో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ గ్రూప్‌లో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 108 పరుగులు మాత్రమే చేయగలిగింది. పాక్ బౌలర్లు పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, మైదానంలో పాదరసంలా కదిలారు. పాక్ ఆటగాళ్లు ముగ్గురు నేపాల్ బ్యాటర్లను రనౌట్ చేశారు. సైదా ఇక్బాల్ 2 వికెట్లు, ఫాతిమా సనా ఓ వికెట్ పడగొట్టారు. నేపాల్ ఇన్నింగ్స్‌లో కబిత జోషి 31 పరుగులతో నాటౌట్‌గా టాప్ స్కోరర్‌గా నిలువగా, సీతా రనా మగర్ 26 పరుగులు, పూజా మహతో 25 పరుగులు, కబిత కన్వర్ 12 పరుగులు చేశారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ ఆడుతూ పాడుతూ విజయతీరాలకు చేరింది. ఓపెనర్ల గుల్ ఫెరోజా 35 బంతుల్లో 57 పరుగులు, 10 ఫోర్లు, మునీబా అలీ 34 బంతుల్లో 46 పరుగులు, 8 ఫోర్లు చేసి నాటౌట్‌తో నేపాల్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్నారు. కాగా టీమిండియా తమ తదుపరి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన నేపాల్‌తో తలపడనుంది.

## ఆర్థిక సవాళ్లపై అంచనాలు

**న్యూఢిల్లీ, జులై 22:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మంగళవారం బడ్జెట్ సమర్పిచనున్న వేళ సోమవారం ఆర్థిక సర్వేను సభ ముందుంచారు. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని కూడా సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును, రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎనకమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఆర్థిక సర్వేలో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ దేశ వాస్తవ జిడిపి 6.5-7శాతం వృద్ధి చెందుతుం దని అంచనా. బడ్జెట్ 2024-25లో ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై చాలా నిర్ణయాలు తీసుకున్నాం. దాదాపు 11 దశల్లో దీనిపై చర్చలు జరిగాయి. ముఖ్యంగా 63 నేరాలను డీక్రిమినైజేషన్ చేయడం వల్ల ప్రస్తుతం కంపెనీలు సమర్థంగా కొనసాగుతున్నాయి అన్నారు.



## వడ్డీరేట్లను తగ్గించిన చైనా

**బీజింగ్, జులై 22:** చైనా కేంద్ర బ్యాంకు 'పీపుల్స్ బ్యాంకు ఆఫ్ చైనా' కీలక నిర్ణయం తీసుకుంది. వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఐదేళ్ల లోన్ ప్రైమ్ రేటుతో పాటు యేడాది రుణరేట్లను కూడా తగ్గిస్తున్నట్లు తెలిపింది. తనఖా రుణాలకు ప్రామాణికంగా తీసుకొనే ఐదేళ్ల వడ్డీరేట్లను చైనా కేంద్ర బ్యాంకు పది బేసిస్ పాయింట్లు తగ్గించి 3.85 శాతానికి చేర్చింది. యేడాది కాలపరిమితితో కూడిన రుణరేట్లను 3.35 శాతంగా నిర్ణయించింది. రుణాలు తీసుకునేటప్పుడు బ్యాంకుల్లో ఉంచాల్సిన తనఖా నిబంధనలను కూడా సులభతరం చేసింది. బాండ్ మార్కెట్‌పై ఒత్తిడిని తగ్గించడమే తమ లక్ష్యమని పేర్కొంది. కొవిడ్ సంక్షోభం నుంచి చైనా ఆర్థిక వ్యవస్థ ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ముఖ్యంగా స్థిరాస్తి రంగం కుదేలైంది. గత త్రైమాసికంలో దేశ వృద్ధిరేటు 4.7 శాతానికి కుంగింది. ప్రభుత్వం నిర్దేశించుకున్న ఐదు శాతం లక్ష్యానికి ఇది దూరంగా ఉంది. తాజా వడ్డీరేట్ల కోత నిర్ణయంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతుందని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. స్థిరాస్తి రంగం తిరిగి కోలుకుంటుందని ఆశిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు వడ్డీరేట్లను భారీగా పెంచిన విషయం విదితమే. కొవిడ్ సమయంలో ఇచ్చిన ఉపశమన ప్యాకేజీల వల్ల వ్యవస్థలో ద్రవ్య లభ్యత పెరిగి ద్రవ్యోల్బణం గరిష్ఠ స్థాయిలకు చేరింది. ధరల భారాన్ని తగ్గించడం కోసం వడ్డీరేట్లను భారీగా పెంచాయి. ఫలితంగా ద్రవ్యోల్బణం పూర్తిగా దిగి రాకపోయినప్పటికీ, కొంతమేర శాంతించింది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ సహా ప్రపంచ వ్యాప్తంగా వడ్డీరేట్లను తగ్గించే యోచనలో ఉన్నాయి. ఈ తరుణంలో చైనా నుంచి తాజా ప్రకటన రావడం విశేషం.



## వాణిజ్యం

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. మంగళవారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో సూచీలు రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా మార్కెట్ అంచనాలు అందుకోని కారణంగా రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. లాంగ్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ విషయంలో ఏమైనా మార్పులు చేస్తారా అనే దానిపై దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సెన్సెక్స్



ఉదయం 80,408.90 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. చివరికి సెన్సెక్స్ 102 పాయింట్లు నష్టపోయి 80,502 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21.65 పాయింట్లు క్షీణించి 24,509.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.67గా ఉంది. సెన్సెక్స్‌లో ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 82.56 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2406 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

## స్విగ్గీలో వాటాలపై అమెజాన్ చర్చలు!




**ముంబై, జులై 22:** వేగంగా పెరుగుతున్న భారత క్విక్ కామర్స్ మార్కెట్లోకి ఇప్పటికే పెద్ద ఆటగాళ్లు అడుగు పెట్టిన విషయం విదితమే. జెప్టో, టాటా బిగ్‌బాస్కెట్, స్విగ్గీ, జొమాటో సహా మరికొందరు తమ వ్యాపారాలను నిమిషాల్లో డెలివరీ పేరుతో కొనసాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో అమెరికాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియాలో తన క్విక్ కామర్స్ వ్యాపారానికి సంబంధించిన సంభావ్య ఒప్పందం కోసం స్విగ్గీని సంప్రదించిందని ఇన్‌స్టామార్ట్ వర్గాలు చెప్పినట్లు నివేదికల ప్రకారం తెలుస్తోంది. ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్‌గా కొనసాగుతున్న స్విగ్గీ ఇప్పటికే రూ.10,400కోట్ల ఐపిఒను ఫ్లోట్ చేసేందుకు సెబి వద్ద ముసాయిదా పత్రాలను దాఖలు చేసిన క్రమంలో తాజా పరిమాణాలుచోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం అమెజాన్ కొనసాగుతున్న ప్రీ-ఐపిఒ ప్లేస్‌మెంట్ సమయంలో వాటాను కొనుగోలు చేయడం లేక ఇన్‌స్టామార్ట్ కోసం కొనుగోలును ప్రతిపాదించడంపై ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. అయితే అధికారికంగా ఇలాంటి ప్రయత్నాలపై ఎటు వంటి ప్రకటన చేయలేదు. చర్చలుముందుకు సాగడా నికి సీటెల్‌లోని అమెజాన్ ప్రధాన కార్యాలయం నుంచి వేగవంతమైన చర్య అవసరమని మూలాలు సూచించాయి. ఒప్పందం సంక్లిష్టమైన నిర్మాణం కారణంగా ముందస్తు చర్చలు లావాదేవీకి దారి తీయకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో స్విగ్గీ తన క్విక్ కామర్స్ వ్యాపారాన్ని మాత్రమే అమెజాన్‌కు విక్రయించబోదని తెలుస్తోంది. ఇదే క్రమంలో వృద్ధి మందగిస్తున్న ఫుడ్ డెలివరీ మార్కెట్‌పై అమెజాన్ ఆసక్తి చూపడం లేదని తెలిసింది. అయితే ప్రస్తుతం స్టార్టప్ సంస్థ స్విగ్గీ విలువ మొత్తం 10-12 బిలియన్ డాలర్లు ఉన్నందున కంపెనీని పూర్తిగా కొనే అవకాశాలు కనిపించడం లేదని తెలుస్తోంది. ఇది ఖరీదైన డీల్‌గా ఉన్నందున, అమెజాన్ సాధారణంగా మైనారిటీ వాటాలను తీసుకోదు.

## యేటా 78.5 లక్షల కొలువులు అవసరం

**న్యూఢిల్లీ, జులై 22:** దేశంలో శ్రామిక జనాభా క్రమంగా పెరుగుతోందని ఆర్థిక సర్వే వెల్లడించింది. వారి అవసరాలకు అనుగుణంగా వ్యవ సాయేతర రంగంలో ఉపాధి కల్పన జరగాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. 2030 నాటికి యేటా దేశ ఆర్థిక వ్యవస్థలో 78.5 లక్షల ఉద్యోగాల సృష్టి అవసర మని స్పష్టం చేసింది. పనిచేసే సామర్థ్యం ఉన్నవారందరికీ ఉద్యోగాలు అవసరం లేదని, వీరిలో కొంతమంది ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉంటారని వ్యాఖ్యానించింది. మరికొందరు స్వయం ఉపాధి పొందే అవకాశం ఉందని తెలిపింది. 2023 నాటికి వ్యవసాయ రంగంలో శ్రామిక జనాభా 45.8 శాతంగా ఉన్నట్లు సర్వే వెల్లడించింది. 2047 నాటికి ఇది 25శాతానికి తగ్గుతుందని పేర్కొంది. ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహకాలు, ముద్ర, మిత్ర టెక్స్‌లైట్ వంటి పథకాలను మరింత పటిష్ఠం చేయడం ద్వారా వచ్చే ఐదేళ్లలో వ్యవసాయేతర రంగాల్లో పెద్దఎత్తున ఉద్యోగాలు సృష్టించే అవ కాశం ఉందని తెలిపింది. ఫలితంగా కార్మిక శక్తిని సంఘటిత రంగంలోకి తీసుకు రావా లన్న దీర్ఘకాల లక్ష్యం కూడా నెరవేరుతుందని పేర్కొంది. ఫలితంగా వారికి సామాజిక భద్రత పథకాలను విస్తరించే వెసులుబాటు ఉంటుందని వివరించింది. భూ చట్టాలు సహా ఇతర నిబంధనల ను సడలించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చని సర్వే సూచించింది. వివిధ నైపుణ్యాలకు చెందిన ఉద్యోగాలపై కృత్రిమ మేధ ప్రభావం ఎలా ఉంటుందనే విషయంలో తీవ్ర అనిశ్చితి నెలకొందని ఆర్థిక సర్వే పేర్కొంది. అయితే ఈ అధునాతన సాంకేతికత వల్ల ఆవిష్కరణలు ఊపందుకుంటున్నా యని, రాబోయే రోజుల్లో పని విధానాల్లో సమూల మార్పులు ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని రంగాల్లో పెద్దఎత్తున ఆటోమేషన్ రాబోతోందని తెలిపింది. సృజనాత్మక రంగంలో ఏఐ సాధనాల వినియోగం పెరుగుతుందని పేర్కొంది.



## యూట్యూబ్‌లో అంతరాయం..




**న్యూఢిల్లీ, జులై 22:** గూగుల్‌కు చెందిన ప్రముఖ విడియో ప్లాట్‌ఫాం యూట్యూబ్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. యూట్యూబ్ యాప్, వెబ్‌సైట్‌లో ఈ అంతరాయం ఏర్పడింది. విడియోలు అప్‌లోడ్ కావడం లేదంటూ పలువురు యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 1.30 గంటల నుంచి ఈ సమస్య ప్రారంభమైంది. ఈ అంతరాయానికి గత కారణమేంటన్నది తెలియరాలేదు. యూట్యూబ్ దీనిపై ఇంకా అధికారికంగా స్పందించలేదు. కేవలం విడియోల అప్ లోడింగ్ విషయంలోనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో చిన్నపాటి సాంకేతిక సమస్య అయి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.